ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కార్డ్ వ్యాలిడ్ ఫీజా అవసరం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

మంగళవారం 28 జూలై 2026 | Tuesday 28 July 2026 | హైదరాబాద్ Hyderabad | ⇨ పేజీలు: 12+12 | ⇨ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 28 సంచిక: 112 | Vol.No 28 Issue No .112 | www.visionandhra.in

శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది

- ఇది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ఇచ్చిన భరోసా,
- చీఫ్ జస్టిస్ సూర్యకాంత అభిప్రాయం

న్యూఢిల్లీ,జులై 27 : నీట్ పేపర్ లీక్ కేసుకు సంబంధించి విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పిస్తుందని, కేవలం నిరసన వ్యక్తం చేస్తున్నారనే కారణంతో పోలీసు బలప్రయోగానికి పాల్పడకూడదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జూలై 20న 'సంసద్ చలో' కార్యక్రమంలో భాగంగా నీట్ పేపర్ లీక్ కేసుపై న్యాయం కోరుతూ విద్యార్థులు నిర్వహించిన నిరసన సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్ మిగతా2లో..

ఆదర్శంగా మహేశ్వరం తెలంగాణ మోడల్ స్కూల్

స్కూల్‌ను సందర్శించిన సీ.ఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్,జూలై27 : మహేశ్వరంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిదునాక్ష్మికంగా సందర్శించారు. సోమవారం మోడల్ స్కూల్‌ను సందర్శించి పాఠశాలలో విద్యా బోధన, మౌలిక వసతులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను మిగతా2లో..

ఖమ్మంలో 44 వేల మంది పిల్లలకు వేడి బ్రేక్‌ఫాస్ట్

- మధిరలో అత్యాధునిక కిచెన్‌కు

భట్టి శ్రీకారం

- 16 మండలాల 879 పాఠశాలలకు రోజూ పోషకాహారం..
- గంటకు 5400 ఇడ్లీలు, 2000 దోశలు తయారీ...

హైద్రాబాద్,జూలై 27, (విజన్ ఆంధ్ర)

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆకలి తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఖమ్మం జిల్లా మధిరలో అత్యాధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సోమవారం ప్రారంభించారు. మిగతా2లో..

స్వాతంత్ర్య దినాన పేదలకు తోఫా

- ఒంటరి మహిళలు, వితంతువులకు తొలి ప్రాధాన్యం
- ఆగష్టు 15న బంపర్ ఆఫర్
- రేవంత్ సర్కార్ నుంచి 2.5 లక్షల కొత్త పెన్షన్ల గిఫ్ట్

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 27, (విజన్ ఆంధ్ర) : తెలంగాణలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న లక్షలాది మంది నిరీక్షణకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరదించనుంది. రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటూ ఆగష్టు 15, స్వాతంత్ర్య దినోత్సవం రోజు నుంచి 2.5 లక్షల కొత్త పెన్షన్ల పంపిణీని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది.

పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

సామాజిక భద్రతా పథకాలను మరింత విస్తరించే దిశగా అడుగు వేసింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి మిగతా2లో..

పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన

మోడీ, అమిత్ షాల క్షమాపణలకు పట్టు

- గందరగోళం మధ్యే సభ ముందుకు పేపర్ లీకేజ్ సవరణ బిల్లు
- బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్
- బిల్లు ప్రాధాన్యం దృష్ట్యా చర్చకు అనుమతించిన స్పీకర్
- విపక్ష సభ్యుల ఆందోళనతో సభను వాయిదా వేసిన స్పీకర్ ఓంబిర్లా

న్యూఢిల్లీ,జూలై27 : పార్లమెంట్ ఉభయసభల్లో గందరగోళం కొనసాగింది. విద్యార్థులపై కేసులు ఎత్తివేత మొదలు, లాఠీఛార్జికి నిరసనగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఉభయ సభల్లో సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. గందరగోళం మధ్యే ప్రభుత్వం పేపర్ లీకేజీల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. దీనిపై మాట్లాడేందుకు స్పీకర్ ఆహ్వానించినా విపక్షాలు ముందుకు రాలేదు. నీట్-యూజీ సహా పలు పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమైన వేళ పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగేసింది. ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ యాంటీ పేపర్ లీక్(సవరణ) బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. దీనిని ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సభ ముందుంచారు. ఈ సవరణల ద్వారా నిందితులకు కఠిన శిక్ష విధించడం సహా వేగవంతమైన మిగతా2లో..

జూరాలకు భారీగా వరద

- జలకళ సంతరించుకున్న ప్రాజెక్టు

- మహారాష్ట్ర వర్షాలతో ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి నీటి విడుదల..
- కృష్ణా, తుంగభద్రలో ఉధృతి...

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,జూలై 27, (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలోని ప్రాజెక్టులకు ఎట్టకేలకు వరద నీరు వచ్చి చేరుతోంది. గత సంవత్సరం జూన్ రెండో వారంలోనే జూరాలకు వరద వచ్చినా, ఈసారి కొంత ఆలస్యంగా జూలై చివరి వారంలో ప్రాజెక్టుకు భారీగా ఫ్లడ్ ఇన్‌ఫ్లో వచ్చి చేరింది. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో ఎగువన కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు దాదాపు నిండిపోయాయి. కృష్ణా నదితో పాటు మిగతా2లో..

అవినీతి అధికారుల గుండెళ్లో రైళ్లు

- వరుసపెట్టి దాడులు చేస్తున్న ఎసిబి
- వందల కోట్లలో అక్రమాస్తుల గుర్తింపు

హైదరాబాద్,జూలై27 : రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ మరోమారు కొరడా ఝుళిపిస్తోంది. ఇటీవలి కాలంలో వరుసపెట్టి పెద్దపెపద్ద చేపలను పట్టేస్తోంది. చిన్నాచితక కేసులు నమోదు అవుతున్నా, పెద్ద చేపల విషయంలో ఎసిబి పక్కాగా సమాచారం సేకరించి దాడులు చేస్తోంది. దాడుల్లో వందల కోట్ల ఆస్తులను గుర్తించి సీజ్ చేస్తోంది. అవినీతి పట్ల ప్రభుత్వం కూడా కఠినవైఖరి అవలంబిస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రజలతో నిత్యం సంబంధం ఉండే శాఖల్లో అవినీతి ఎక్కువగా ఉందనే ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ ఆయా శాఖల అధికారులపై దృష్టి కేంద్రీకరించింది. ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్‌కు వచ్చిన ఫిర్యాదులు, ఇంటెలిజెన్స్, విజిలెన్స్ విభాగాల నుంచి అందిన సమాచారం ఆధారంగా ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన 100 మంది అధికారులపై నిఘా కొనసాగుతోంది. ఇప్పటికే 65 మంది అధికారులపై ప్రాథమిక స్థాయిలో సమాచారం సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఏసీబీ దృష్టిలో అత్యధికంగా రెవెన్యూ, పోలీస్, జీహెచ్ఎంసీ, ఆర్టీఏ, విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ శాఖలు ప్రజలకు నేరుగా సేవలు అందించే విభాగాలు కావడంతో మిగతా2లో..

హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

- పదేపదే కోర్టు ఉల్లంఘనలకు పాల్పడడంపై ఆగ్రహం
- ఇలాంటి వ్యక్తి అదే పోస్టులో కొనసాగడం సరికాదు
- లోతుకుంట భూముల వ్యవహారంపై హైకోర్టు విచారణ
- కోర్టులంటే గౌరవం ఉందంటూ క్షమాపణలు కోరిన రంగనాథ్

హైదరాబాద్,జూలై27 : హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన్ను మిగతా2లో..

జోగులాంబపై భక్తుల నమ్మకం

- హుండీలో రికార్డు స్థాయి ఆదాయం

- రూ. 90 లక్షలకు పైగా నగదు, 27 గ్రా బంగారం, 152 గ్రా వెండి సమర్పణ..

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 27, (విజన్ ఆంధ్ర) : సాక్షాత్ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం లో భక్తుల విశ్వాసం మరోసారి చాటింది. సోమవారం జరిగిన హుండీ లెక్కింపులో ఆలయానికి ఏకంగా రూ. 90,86,931 భారీ ఆదాయం సమకూరింది. దేవస్థాన ఈ.ఓ. మదనేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపులో అత్యధికంగా అమ్మవారి హుండీ నుంచే రూ. 76,55,496 వచ్చింది. స్వామివారి హుండీ ద్వారా రూ.13,54,585, అన్నదాన సత్రం హుండీ ద్వారా రూ. 76,850 లభించింది. భక్తులు నగదుతో పాటు యూఎస్ డాలర్స్ 247, యూఏఈ 10 దిర్హమ్స్ , మలేషియా 1 రింగ్గిట్, నేపాల్ 1 రూపీ వంటి విదేశీ కరెన్సీని కూడా సమర్పించారు. అంతేకాకుండా 27 గ్రాముల మిశ్రమ బంగారం,152 గ్రాముల మిశ్రమ వెండి కూడా హుండీలో కనిపించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. దీప్తి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, అర్చకులు, సిబ్బంది, సేవా సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి, అన్నదానం మరియు భక్తుల సౌకర్యాల కోసం ఖర్చు చేస్తామని ఈ.ఓ. తెలిపారు.

సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

- కాంగ్రెస్ వచ్చినా మారని పరిస్థితి,
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

న్యూఢిల్లీ,జూలై27 : గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. మిగతా2లో..

ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో విఫలం

- విద్యారంగ సమస్యల పరిష్కారంలో అలసత్వం
- యువ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విద్యాశాఖ అప్పగించాలి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు డిమాండ్

హైదరాబాద్,జులై 27 : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థి, యువత జీవితాలతో సీఎం రేవంత్ రెడ్డి చెలగాటమాడుతున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మండిపడ్డారు. మరోవైపు యువత ఎన్నికల్లో పోటీ చేసేలా వయసును 21 ఏళ్లకు తగ్గించాలని కొత్త డ్రామా షురూ చేశారని విమర్శించారు. ఈ క్రమంలో విద్యాశాఖ వైఫల్యాన్ని అంగీకరిస్తూ యువ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విద్యాశాఖను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యాశాఖ, మిగతా2లో..

ఉత్తరాంధ్ర గ్రోత్ ఇంజన్‌గా భోగాపురం ఎయిర్‌పోర్టు

- విమానాశ్రయ ప్రారంభోత్సవంపై సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి,జూలై27 : భోగాపురం ఎయిర్ పోర్టుతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చినట్లు మిగతా2లో..

కేంద్రం హామీలు బుట్టదాఖలు

- కేసుల ఎత్తివేతపై కదలిక లేని ఉత్తర్వులు
- ఇలాగే వ్యవహరిస్తే మళ్లీ ఆందోళనలు
- న్యాయసాయం కోసం సాక్షి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభం
- కాక్రోచ్ జనతాపార్టీ నేతల వెల్లడి

న్యూఢిల్లీ,జూలై27 : నిరసనకారులపై పోలీసు చర్యలు కొనసాగుతున్నాయని, కేసుల ఉపసంహరణనపై కేంద్రం తమకు ఇచ్చిన మాటను ఉల్లంఘిస్తోందని 'కాక్రోచ్ జనతా పార్టీ' ఆరోపించింది. మళ్లీ దేశవ్యాప్త నిరసనలు ప్రారంభిస్తామని హెచ్చరించింది. కేంద్ర విద్యశాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత సీజేపీ తన నిరసనను విరమించింది. కేంద్రంతో చర్చల సమయంలో విద్యార్థులపై కేసులు ఎత్తివేతపై కేంద్రం అంగీకరించిందని సీజేపీ చెబుతోంది. కేసులు విత్ డ్రా చేయకుపోతే నేటి నుంచి మళ్లీ ఉద్యమిస్తామని హెచ్చరించారు. నిరసనకారులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని, అదుపులోకి తీసుకున్న విద్యార్థులను విడుదల చేయాలని మరియు వాలంటీర్లపై నిఘా, వేధింపులను ఆపాలని సీజేపీ డిమాండ్ చేసింది. నిరసనకారులపై ఎలాంటి చర్యలు మిగతా2లో..

జూరాలకు భారీగా వరద

తుంగభద్రలోనూ వరద ప్రవాహాలు క్రమంగా పెరుగుతున్నాయి. కృష్ణా నది బేసిన్‌లో అత్యంత కీలకమైన భారీ ప్రాజెక్టులైన ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాములు పూర్తి జలకళను సంతరించుకున్నాయి. రెండు ప్రాజెక్టుల నుంచి దిగువకు భారీగా నీటిని విడుదల చేస్తుండటంతో ఆ నీరంతా జూరాలకు వచ్చి చేరుతోంది. దీంతో జూరాల ప్రాజెక్టు కూడా జలకళ సంతరించుకుంది. ఇన్‌ఫ్లో పెరగడంతో ప్రాజెక్టు అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వరద నీరు రావడంతో జూరాల ఆయకట్టు రైతుల్లో సంతోషం నెలకొంది. ఇప్పటికే ఎగువ ప్రాజెక్టుల నుంచి కొనసాగుతున్న నీటి విడుదలతో రానున్న రోజుల్లో జూరాలకు మరింత వరద వచ్చే అవకాశం ఉంది.

ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో విఫలం

హోంశాఖ, న్యాయశాఖ తదతర శాఖలను సిఎం సమర్థంగా నిర్వహించలేకపోతున్నారని ఆయన మీడియా సమావేశంలో మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఖర్గేను తీసేసి యువనేతను ఎన్నుకోవచ్చు కదా..? అని ప్రశ్నించారు. భాజపా జాతీయ అధ్యక్షుడిగా యువ నాయకుడు నితిన్ నబీన్‌ను చేశామని గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని డైవర్ట్ చేయడానికే.. 21 ఏళ్లకు పోటీ అంశాన్ని తెరపైకి తెచ్చారని విమర్శించారు. యువతకు నిరుద్యోగ భృతి, స్కూటీ, రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడికి వెళ్లాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి... విద్యా శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి నిజాయితీ చాటుకున్నారని, తెలంగాణలో రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి చెల్లించకుండా తాత్సారం చేస్తున్న రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. విద్యార్థులు, యువత జీవితాలతో చెలగాటమాడు తున్న రేవంత్ రెడ్డి సర్కార్ క్యాండిల్ ర్యాలీలు చేయడం సిగ్గుచేటని, భవిష్యత్తులో అదే క్యాండిల్‌తో విద్యార్థులు, యువత వారిని తగలబెడతారన్నారు. ఢిల్లీలో జరిగిన విద్యార్థుల నిరసనల్లో విదేశీ హస్తం ఉందని ఆరోపించారు. యువత, కాంగ్రెస్ నిరసనలతో కేంద్రం దిగి వచ్చిందనే మాటలు అవాస్తమన్నారు. యువతకు 21 ఏళ్లకే ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలన్న రేవంత్ వ్యాఖ్యలను రాంచందర్‌రావు ఖండించారు. ఎన్నికల వయోపరిమితిపై నిర్ణయం తీసుకునే అధికారం సీఎంకు లేదని, ఈ అంశం కేంద్ర ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందన్నారు. యువతను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు.

ఉత్తరాంధ్ర గ్రోత్ ఇంజన్‌గా భోగాపురం ఎయిర్‌పోర్టు

అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఉత్తరాంధ్ర ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక రంగాలకు గ్రోత్ ఇంజిన్‌గా భోగాపురం మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం రాజధాని అమరావతిలో భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంపై ఏపీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 1వ తేదీన ప్రధాని మోదీ చేతుల మీదుగా ఈ విమానాశ్రయం ప్రారంభం అవుతుందని తెలిపారు. 2,703 ఎకరాల విస్తీర్ణంలో రూ.4,727 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు వివరించారు. ఈ విమానాశ్రయంలో 3,800 మీటర్ల రన్‌వే ఉందని గుర్తు చేశారు. తొలి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికుల సామర్థ్యం ఈ విమానాశ్రయం కలిగి ఉందన్నారు. 500 ఎకరాల్లో ఏవియేషన్ హబ్, 136 ఎకరాల్లో ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆగస్టు 1వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే భద్రత, ట్రాఫిక్, అతిథుల స్వాగత ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. ప్రతి శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్‌తో పాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు

లంచాలు, అక్రమ లావాదేవీలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని గతంలో వచ్చిన ఆరోపణలు సూచించాయి. కేవలం ఫిర్యాదుల ఆధారంగా కాకుండా గత ఆరు నెలలుగా అనుమానిత అధికారుల ఆర్థిక లావాదేవీలు, స్థిరాస్తులు, బ్యాంకు ఖాతాలు, కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న ఆస్తులు, బినామీ లావాదేవీలు వంటి అంశాలపై ఏసీబీ నిఘా పెట్టినట్లు సమాచారం. దీని కోసం వీడియో రికార్డింగ్‌లు, డాక్యుమెంటరీ ఆధారాలు, రిజిస్ట్రేషన్ వివరాలు, బ్యాంకింగ్ లావాదేవీలు వంటి సాక్ష్యాలను సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. పక్కా ఆధారాలు లభించిన తర్వాతే దాడులు, కేసులు నమోదు చేసే విధానాన్ని ఏసీబీ అనుసరిస్తోంది.ఇటీవలి కాలంలో ఆదాయానికి మించిన ఆస్తులు కేసుల్లో పలువురు ప్రభుత్వ అధికారులపై కేసులు నమోదు చేసిన ఏసీబీ ఇప్పటికే 10 మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సమాచారం. ఈ చర్యలు మిగతా అధికారుల్లోనూ ఆందోళన కలిగిస్తున్నాయి. అవినీతిని ఏ మాత్రం ఉపేక్షించబోమని ఇప్పటికే పలుమార్లు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీకి స్వేచ్ఛ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. శిక్షలు కఠినంగా ఉంటేనే మిగతా అధికారులకు హెచ్చరికగా నిలుస్తాయని ప్రభుత్వ పెద్దలు కూడా అభిప్రాయపడినట్లు సమాచారం. అవినీతిని అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత ముఖ్యమైనది. లంచం డిమాండ్ చేసిన అధికారులు లేదా అక్రమాస్తులపై విశ్వసనీయ సమాచారం ఉంటే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ లేదా ఇతర అధికారిక మార్గాల ద్వారా ఫిర్యాదు చేయాలని అధికారులు తరచూ సూచిస్తున్నారు. అవినీతి కేసుల్లో దాడులు నిర్వహించడం ఒక దశ మాత్రమే. అనంతరం ఆస్తుల మూలాలను నిరూపించడం, కోర్టులో బలమైన సాక్ష్యాలను సమర్పించడం, చివరకు శిక్షలు పడేలా చేయడం మరింత కీలకమైన ప్రక్రియ. గతంలో కొన్ని కేసులు సాక్ష్యాల లేమితో బలహీనపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. అందువల్ల ఈసారి పక్కా ఆధారాలతోనే ముందుకు వెళ్లాలని ఏసీబీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది

చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరపాలని కోరుతూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాజ్యాంగబద్ధ హక్కులపై కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పౌరులకు కల్పించిందని పేర్కొంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే స్వేచ్ఛ ప్రతి పౌరుడికి ఉందని స్పష్టం చేసింది. అలాగే, కేవలం నిరసన జరుగుతోందనే కారణంతోనే లాఠీచార్జ్ లేదా బలప్రయోగాన్ని సమర్థించలేమని కోర్టు వ్యాఖ్యానించింది. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరపాలని పిటిషనర్లు కోరారు. ఈ ఘటనలో పోలీసులు అనుసరించిన విధానంపై ప్రశ్నలు లేవనెత్తుతూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసనలు ప్రజల ప్రాథమిక హక్కుల్లో భాగమని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు ఒక ప్రజాస్వామ్య మార్గమని, అలాంటి సందర్భాల్లో చట్టాన్ని అమలు చేసే సంస్థలు కూడా రాజ్యాంగబద్ధ హక్కులను గౌరవిస్తూ వ్యవహరించాలని అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు నిరసన హక్కు, పోలీసుల చర్యల పరిమితులపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి.

పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన

దర్యాప్తు, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తయ్యేలా నిబంధనలను రూపొందించారు. ఇకపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణల తో కేసులను 90 రోజుల్లో పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం ప్రకారం మూడు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. కొత్త బిల్లులో దానిని గరిష్ఠంగా పదేళ్లకు పెంచారు. దీంతో పాటు ఇప్పటివరకు గరిష్ఠంగా రూ.10 లక్షలుగా ఉన్న జరిమానా.. నూతన చట్టంలో రూ.10 కోట్లకు పెరగనుంది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై ఇప్పటివరకు కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టేవి. కానీ ఇకపై ఇలాంటి అక్రమాలపై స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్‌టీఎఫ్) ప్రత్యేక దర్యాప్తు చేపట్టనుంది. ఇప్పటివరకు దర్యాప్తు పూర్తి చేసేందుకు నిర్దిష్ట గడువు ఉండేది కాదు. కొత్త బిల్లు ప్రకారం.. రెండు నెలల్లోనే విచారణ పూర్తిచేయడం తప్పనిసరి కానుంది. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు కానున్నాయి. రోజువారీ విచారణలో భాగంగా కేసులను మరింత వేగంగా పరిష్కరించనున్నారు. కొత్త బిల్లు ప్రకారం.. కేసు నమోదయ్యాక మూడు నెలల్లో తీర్పును వెలువరించాలి.

హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసుకునేందుకు 30 రోజుల గడువు నిర్ణయించారు. అప్పీల్‌పై కూడా 90 రోజుల్లోనే తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది. పరీక్షల్లో పారదర్శకతను పెంచడం సహా ప్రశ్నపత్రాల లీకేజీలను పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల పలుమార్లు చెప్పారు. నయా టెక్నాలజీ ద్వారా పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం సహా సాంకేతిక సంస్కరణలు, దీర్ఘకాలిక నిర్మాణాత్మక మార్పులపై సిఫార్సులు చేసేందుకు నందన్ నీలేకణి ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది కేంద్రం. దీంతో పాటు కేంద్ర విద్యాశాఖ లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాద్ జోషి.. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు. కాగా.. పరీక్షల అక్రమాలపై కేంద్రం ఇప్పటికే పాలనాపరమైన చర్యలు ప్రారంభించింది. జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ)లో 47 మంది అధికారులను తొలగించినట్లు సమాచారం. అలాగే పరీక్షల నిర్వహణ విధానంలో మార్పులు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలో సంస్కరణలు, సాంకేతిక భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ నేడు ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. విపక్షాల ఆందోళనల నడుమే ఈ బిల్లు సభ ముందుకు వచ్చింది. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఈ బిల్లుపై సూచనలను మధ్యాహ్నం ఒంటిగంటల వరకు సమర్పించవచ్చని స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు తెలిపారు. అలా సవివర చర్చకు తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ బిల్లు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైందని, దీనిపై చర్చ నుంచి సభ దృష్టి మళ్లకుండా చూడాలని విపక్షాలకు సూచించారు. మరోవైపు, ఈ బిల్లుపై ప్రతిపక్షాలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. ఇదంతా పైపై మెరుగు అని మండిపడ్డాయి. అదే సమయంలో ధర్మేంద్ర ప్రధాన్‌కు పార్లమెంట్‌లో ఘన స్వాగతం పలకడాన్ని తప్పుపట్టాయి. జులై 20న 'చలో సంసద్' పేరిట చేపట్టిన నిరసనల్లో విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని ఖండించాయి. దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు. నీట్ సహా పలు పరీక్షల పేపర్‌లు లీక్ కావడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. దాంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చింది.

సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్ఎస్, కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వింత ప్రవర్తన, మొండి వైఖరి వల్లే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోయిందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా బొగ్గు గనులను పారదర్శకంగా వేలం పాట ద్వారా కేటాయించాలని ఆదేశించినప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం పాటల్లో పాల్గొనకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. నూతన బొగ్గు బ్లాకులు లభించక, ఆదాయ మార్గాలు మూసుకుపోయి సింగరేణి వెనుకబడిపోవడానికి కేసీఆర్ ద్రోహమే కారణమని ఆయన ఆరోపించారు. సంస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, గతంలో కేంద్రం ఇచ్చే రూ. 525 కోట్ల నిధులను సక్రమంగా వినియోగించుకోలేకపోయారని విమర్శించారు. 2015లోనే ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించినప్పటికీ, నాటి కేసీఆర్ ప్రభుత్వం ఒడిశా ముఖ్యమంత్రితో కనీసం మాట్లాడలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, ఇటీవల ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాము చొరవ తీసుకుని నైని కోల్ బ్లాక్‌కు సంబంధించి అవసరమైన అన్ని అనుమతులను ఇప్పించినట్లు వెల్లడించారు. అలాగే తాడిచర్ల-2 బ్లాక్‌ను కూడా కేంద్రం సింగరేణికి కేటాయించిందని, మణుగూరులోని ఒక బ్లాక్‌ను వేలంలో ఉంచామని తెలిపారు.అయితే ఈ వేలంలో సింగరేణికి పోటీగా తెలంగాణ జెన్కో పాల్గొనడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. జెన్కో టెండర్ నుంచి తప్పుకుని, ఆ బ్లాకులు సింగరేణికి దక్కేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై సీఎంకు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. ఈ మూడు కొత్త బ్లాకులు సింగరేణికి దక్కితే సుమారు 6,500 మందికి ఉద్యోగావకాశాలు రావడంతో పాటు, 830 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగి, దాదాపు రూ. 1.95 లక్షల కోట్ల టర్నోవర్‌తో సంస్థకు, రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక్ పరీక్షల చట్టం గురించి మాట్లాడుతూ.. 2024లోనే ఎలాంటి డిమాండ్లు, నిరసనలు లేకపోయినా ముందస్తు జాగ్రత్తగా ఈ యాంటీ-పేపర్ లీక్ బిల్లును తీసుకొచ్చామని తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా పేపర్ లీకేజీలకు పాల్పడాలంటే భయపడేలా, గుండెలాగిపోయే స్థాయిలో అత్యంత కఠినమైన నిబంధనలతో ఈ చట్టాన్ని రూపొందించామని చెప్పారు. విద్యా వ్యవస్థలో మార్పుల కోసం ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా స్వాగతిస్తుందని భావిస్తే, వారు చట్టాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం విచారకరమన్నారు. ఫలితాలు వచ్చిన వేళ నిరాశతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారిలో ధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చివరగా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన దాడి ఘటన తీవ్ర బాధాకరమని, దీనిపై ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణ జరుపుతోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

కేంద్రం హామీలు బుట్టదాఖలు

తీసుకోబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లంఘిస్తోదని సీజేపీ ప్రతినిధి అశుతోష్ రాంకా ఎక్స్‌లో ఆరోపించారు. బీహార్, బెంగాల్‌లలో వందలాది విద్యార్థులను అరెస్ట్ చేస్తున్నారని, ఢిల్లీ, ఇతర రాష్ట్రాల్లో వందలాది మందిపై నిఘా ఉంచి వేధిస్తున్నారని, నిరసనకారులకు లాజిస్టిక్స్ సపోర్ట్ అందించిన వాలంటర్లను వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు కాక్రోచ్ జనతా పార్టీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసుల్లో చిక్కుకున్న విద్యార్థుల న్యాయసహాయం కోసం 'సాక్షి' అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించినట్లు సీజేపీ ప్రకటించింది. తమకు ఇచ్చిన హామీని కేంద్రం నిలబెట్టుకోవట్లేదని ఆరోపించారు. పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన చేపట్టిన ఆందోళనకారులపై నమోదైన కేసులు ఉపసంహరించు కుంటామని కేంద్ర మంత్రులు తమకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అందువల్లే తాము నిరసనలు నిలిపివేశామన్నారు. కానీ, ఇంతవరకూ విద్యార్థులు, ఇతర నిరసనకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయలేదని తెలిపారు. అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్ వంటి రాష్ట్రాల్లో పలువురు ఆందోళనకారులను అరెస్టు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఈ కేసుల గురించి న్యాయవాదులను సంప్రదిస్తున్నామని సౌరవ్ పేర్కొన్నారు. తమకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవట్లేదని సీజేపీ ప్రతినిధి అశుతోష్ రాంకా ఎక్స్‌లో ఆరోపించారు. బీహార్, బెంగాల్‌లలో వందలాది విద్యార్థులను అరెస్ట్ చేస్తున్నారని, ఢిల్లీ, ఇతర రాష్ట్రాల్లో వందలాది మందిపై నిఘా ఉంచి వేధిస్తున్నారని, నిరసనకారులకు లాజిస్టిక్స్ సపోర్ట్ అందించిన వాలంటర్లను వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు కాక్రోచ్ జనతా పార్టీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసుల్లో చిక్కుకున్న విద్యార్థుల న్యాయసహాయం కోసం 'సాక్షి' అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించినట్లు సీజేపీ ప్రకటించింది. తమకు ఇచ్చిన హామీని కేంద్రం నిలబెట్టుకోవట్లేదని ఆరోపించారు. పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన చేపట్టిన ఆందోళనకారులపై నమోదైన కేసులు ఉపసంహరించు కుంటామని కేంద్ర మంత్రులు తమకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అందువల్లే తాము నిరసనలు నిలిపివేశామన్నారు. కానీ, ఇంతవరకూ విద్యార్థులు, ఇతర నిరసనకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయలేదని తెలిపారు. అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్ వంటి రాష్ట్రాల్లో పలువురు ఆందోళనకారులను అరెస్టు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఈ కేసుల గురించి న్యాయవాదులను సంప్రదిస్తున్నామని సౌరవ్ పేర్కొన్నారు. తమకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవట్లేదని సీజేపీ ప్రతినిధి అశుతోష్ రాంకా ఎక్స్‌లో ఆరోపించారు. బీహార్, బెంగాల్‌లలో వందలాది విద్యార్థులను అరెస్ట్ చేస్తున్నారని, ఢిల్లీ, ఇతర రాష్ట్రాల్లో వందలాది మందిపై నిఘా ఉంచి వేధిస్తున్నారని, నిరసనకారులకు లాజిస్టిక్స్ సపోర్ట్ అందించిన వాలంటర్లను వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు కాక్రోచ్ జనతా పార్టీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసుల్లో చిక్కుకున్న విద్యార్థుల న్యాయసహాయం కోసం 'సాక్షి' అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించినట్లు సీజేపీ ప్రకటించింది. తమకు ఇచ్చిన హామీని కేంద్రం నిలబెట్టుకోవట్లేదని ఆరోపించారు. పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన చేపట్టిన ఆందోళనకారులపై నమోదైన కేసులు ఉపసంహరించు కుంటామని కేంద్ర మంత్రులు తమకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అందువల్లే తాము నిరసనలు నిలిపివేశామన్నారు. కానీ, ఇంతవరకూ విద్యార్థులు, ఇతర నిరసనకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయలేదని తెలిపారు. అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్ వంటి రాష్ట్రాల్లో పలువురు ఆందోళనకారులను అరెస్టు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఈ కేసుల గురించి న్యాయవాదులను సంప్రదిస్తున్నామని సౌరవ్ పేర్కొన్నారు. తమకు

హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి తప్పించాలని సీఎస్‌ను ఆదేశించింది. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులను ఆశ్రయించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని పేర్కొంది. ఉన్నతాధికారిగా ఉన్న రంగనాథ్.. కోర్టు ఉత్తర్వులను ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని ఆక్షేపించింది. మల్కాజిగిరి పరిధిలోని లోతుకుంట భూములకు సంబంధించి గతంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను హైడ్రా ఉల్లంఘించిందంటూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు ఆదేశాలు ఉన్నా.. ఫెన్సింగ్‌ను హైడ్రా నిబ్బంది తొలగించారని పేర్కొంది. ఒకే పిటిషన్‌కు సంబంధించి పలుమార్లు కోర్టు ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ ధిక్కరించడం నేరమని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో కోర్టుకు ఆయన హాజరుకావాలని ఆదేశించింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుని దీనిపై పూర్తిస్థాయిలో అఫిడవిట్ దాఖలు చేస్తామని తెలిపారు. అఫిడవిట్‌లో రంగనాథ్ క్షమాపణ కోరారు. కోర్టుల పట్ల పూర్తిస్థాయి నమ్మకముందని పేర్కొన్నారు. లోతుకుంట సర్వే నంబర్ 1, 2లో ఉన్న 40 ఎకరాల భూమిలోకి వెళ్లలేదని తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని, దీనికి కారణమేంటని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ క్రమంలో రంగనాథ్‌ను తొలగించాలని పేర్కొంటూ.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని ఆదేశించింది. లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలంటూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ధర్మాసనం పేర్కొంది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం.. లోతుకుంట ప్రైవేటు భూములపై హైడ్రా జోక్యాన్ని తప్పుబట్టింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని.. రంగనాథ్‌ను తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణలు తెలిపారు. కోర్టులు, న్యాయ వ్యవస్థపై తనకు ఎంతో నమ్మకం ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే లోతుకుంట సర్వే నంబర్లు 1, 2 పరిధిలోని 40 ఎకరాల భూమిలోకి హైడ్రా బృందం వెళ్లలేదని కోర్టుకు వివరించారు. ఈ విషయంలో పిటిషనర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కూడా రంగనాథ్ తన అఫిడవిట్‌లో తెలిపారు.

ఆదర్శంగా మహేశ్వరం తెలంగాణ మోడల్ స్కూల్

ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన ఆయన వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధత, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల పెంపు వ

సంపాదకీయం

జవాబుదారీతనం కోల్పోవడంతోనే...ప్రజా ఉద్యమాలు!

దేశంలో యువత తక్షణ స్పందన కోరుకుంటోంది. సమస్యలపై తక్షణ చర్యలను కోరుతోంది. రాజకీయ నాయకులు లేదా పాలకులు సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతు న్నారు. కావాలనే తాత్సారం చేస్తున్నారు. దీంతో ప్రజల్లో తీవ్ర నిరాశా, నిస్పృహలు ఉన్నాయి. ఏ సమయంలో చేయాల్సిన పనిని అప్పుడే చేయడం లేదు. నాన్చివేత ధోరణి కారణంగా దేశం అడుగు ముందుకు వేయడం లేదు. జిఎస్టీని తీసుకుని వచ్చి గొప్పలు చెప్పారు. ప్రజలు దీనికి బలవుతున్నా పట్టించుకోలేదు. ఇప్పుడు జిఎస్టీ శ్లాబ్‌లను తగ్గించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఆహార ధరలు పెరుగుతున్నా పట్టింపు లేదు. మందుల మాఫియాను అరికట్టడం లేదు. అవినీతి వేళ్లూనుకుని పోయింది. అయినా పట్టించుకోవడం లేదు. ఇలా ఒకటేమిటి అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఇవన్నీ పట్టించుకోక పోవడం వల్లనే ..నీట్ పేపర్ లీక్ తరవాత యువత ఉద్యమించింది. ఇది మొదలూ కాదు..అంతం కూడా కాదని పాలకులు గుర్తించాలి. ఇంతటితో ఇక పీడ విరగడ అయ్యిందని పాలకుల భావిస్తే అంతకుమించి మూల్యం చెల్లించుకో తప్పదు. యువత బొద్దింకలుగా మారి దేశ రాజధాని ఢిల్లీని చుట్టుముట్టే పరిస్థితి ఎందుకొచ్చిందని ఆత్మపరిశీలన చేసుకోవాలి. పార్లమెంట్ జరుగుతోంది. అయినా సమస్యలపై చర్చించడం లేదు. ఆరోరోజు కూడా విపక్షాలు ప్రధాని మోడీ, అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ సభాసమయాన్ని వృధా చేస్తున్నాయి. ఇది ప్రజల సమయం, ప్రజలు ఇచ్చిన అధికారం అని గుర్తించాలి. ఇలాగే చేస్తూ పోతే..పార్లమెంటులో గబ్బిలాల్లా ఏళ్ల తరబడి పట్టుకుని వేళ్లాడుతున్న నేతలను కూడా తొలగించడానికి ఉద్యమించక తప్పదేమో. ప్రశ్నపత్రాలు లీక్ కావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో అనేక సందర్భాలలో జరిగాయి. దశాబ్దాల క్రితం ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మంత్రులు రాజీనామా చేసిన ఉదంతాలు కూడా ఉన్నాయి. కానీ ఇప్పుడే ఎందుకింత ఉద్యమం జరిగిందంటే కారణం యువతలో ఉన్న ఆక్రోశమని గుర్తించాలి. నాయకుల తీరుపట్ల ప్రజల్లో, ముఖ్యంగా యువతలో నిరాశా నిస్పృహలు పెరిగిపోతున్నాయని గ్రహించాలి. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే మూల స్తంభాలు తమ బాధ్యతల నుంచి దూరం జరగడం కూడా ప్రస్తుత దుస్థితికి కారణం.చట్టసభల్లో సమస్యలపై చర్చించి, వాటికి పరిష్కారం చూపడం లేదు. అసలు సమస్యలనే గుర్తించడం లేదు. ఇకవాటిపై చర్చల గురించి ఆలోచన తరవాత. ప్రధాన ప్రతిపక్షం సమస్యలపై చర్చ చేయకుండా సభను స్తంభింప చేయడం మాత్రమే చేస్తోంది. అధికార పక్షం ప్రజల సమస్యలకు జవాబు ఇవ్వండ లేదు. కేవలం తమ స్వప్రయోజనాల కోసం పార్లమెంటును నడపుతున్నారా అన్న భావన కులుగుతోంది. బొద్దింకలు చేపట్టిన ఆందోళన విరమణతో ప్రస్తుత సమస్య తాత్కాలికంగా సమసిపోతే పోవచ్చు. కానీ ప్రధాన వ్యవస్థలు తమ బాధ్యతను గుర్తించి మెలగని పక్షంలో మరో సమస్య వచ్చినప్పుడు ఆందోళనలు ఇంతకు మంచి ఊపందుకుంటాయి. మన దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉన్నందువల్లే మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నాం. దానిని బలహీనపరచడమంటే ప్రజాస్వామ్యం మనుగడే ప్రమాదంలో పడుతుంది. వ్యవస్థలకు వ్యతిరేకంగా కాకుండా వాటిల్లో జవాబుదారీ తనాన్ని తీసుకురావడానికి పోరాడవలసిన సమయం ఇప్పుడు ఆసన్నమైంది. కాక్రోచ్ జనతా పార్టీ కోరుతున్నది అదే కనుక నేతలు తమ పద్ధతిని మార్చుకుంటే మంచిది. ముఖ్యంగా రాజకీయ పార్టీలు కూడా ఇప్పుడు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒక సామాన్యుడైన అభిజీత్ దీప్కే ప్రారంభించిన కాక్రోచ్ జనతా పార్టీ వెనుక నిలబడడం ద్వారా కాంగ్రెస్ తదితర పార్టీలు ఓ రకంగా తమ ఉనికిని కోల్పోయానే చెప్పాలి. వారు చేయాల్సిన పనిని వారి పార్టీలు చేయలేకపోయాయి. ఈ దుస్థితి ఎందుకొచ్చిందో రాజకీయ పార్టీలు ప్రశ్నించుకోవాలి. సామాన్య ప్రజలు చేపట్టిన ఆందోళనకు దిగి రావాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందో పాలకులు కూడా గ్రహించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలను, ప్రత్యర్థులను భయపెడుతూ ఎంతో కాలం మనుగడ సాగించలేమని పాలకులు గుర్తించాలి. ప్రజాస్వామ్యం మౌలిక సూత్రాలను ఆచరించి అమలు చేస్తామన్న నమ్మకాన్ని పాలకులు ప్రజల్లో కల్పించాలి. . పరిస్థితి చేయి దాటిపోతోందని గ్రహించిన తరవాతనే కేంద్ర ప్రభుత్వ పెద్దలు అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకున్నారు. సోషల్ మీడియా ఇంతలా విస్తరించిన ఈ కాలంలో ఏ విషయాన్ని కూడా దాచిపెట్టలేమని ప్రభుత్వాలు, ప్రధాన పార్టీలు గుర్తించాలి. ముఖ్యంగా యువతలో పేరుకుపోతున్న నిరాశా నిస్పృహలకు సమాధానం చెప్పాలి. పార్లమెంటులో ఎప్పటికప్పుడు ప్రధాన సమస్యలపై అర్థవంతమైన చర్చలు సాగాలి. సమస్యలు పరిష్కారం అయ్యేలా తక్షణ చర్యలకు పూనుకోవాలి. దాశాబ్దాలుగా సమస్యలను నానపెడుతూ మరిని కొత్త సమస్యలకు కారణం కారాదు. అలాగే పాలకలు విలాసాలు వీడాలి. ప్రజల సొమ్మకు జవాబుదారీ తనాన్ని అలవర్చుకోవాలి. జల్సాలు చేసేందుకు చేసే ప్రయత్నాలను ఇప్పటికైనా ముగించాలి. లేదంటే ఏ చిన్న సంఘటన జరిగినా ఆందోళనలు మరింత ఉదీథంగా పుట్టుకురావొచ్చు. ఇప్పుడున్న నేతలు ఎవరినీ ప్రజలు ఎవరినీ నమ్మలేని పరిస్థితి ఏర్పడుతోంది. దానిని అధిగమించకపోతే పాలకులకు ఎదురుదెబ్బలు తప్పవు..

మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు డిజిటలైజేషన్ హోదాలలో తప్పిదాలను సరిచేసి ప్రస్తుతం చేస్తున్న హోదాల వారీగా డిజిటలైజేషన్ చేయాలి AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 27.(విజన్ అంధ్ర)కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ సెగ్మెంట్లో పనిచేస్తున్న మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు డిజిటలైజేషన్ హోదాలలో తప్పిదాలను సరిచేసి ప్రస్తుతం చేస్తున్న హోదాల వారీగా డిజిటలైజేషన్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. మిషన్ భగీరత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుచు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మిషన్ భగీరత(గ్రిడ్) జుజు రాకేష్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ూఖజ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ కార్మికులకు పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించడం లేదు. పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని మిషన్ భగీరథ ఏజెన్సీలో అయిన ఎల్అండ్ టి,ఎవరెస్టు మరియు ఇతర ఏజెన్సీలను అనేకసార్లు కలిసినప్పటికీ రేపు,మాకు అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప వేతనాలు చెల్లించడం లేదు.వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తమ కుటుంబాన్ని పోషించుకోలేక అనే ఆర్థికమైన ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో కార్మికులు రోడ్డు మీద పడే అవకాశం ఉంది.కావున మీరు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి అలాగే ప్రతి నెల 01వ తేదీన వేతనాలు చెల్లించి ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుచున్నాము.ఎక్స్ గ్రెసియా,ప్రమాద బీమా మిషన్ భగీరథ కార్మికులకు కూడా వర్తింపజేయాలి,కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఉద్యోగ భద్రత, సీనియర్టీ ప్రకారం ప్రమోషన్ ఇవ్వాలి,బోనస్ 20 శాతం లేదా ఒక నెల జీతం ఇవ్వాలి, గ్రాట్యుటి, ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలి,వారాంతపు సెలవులు అలాగే జాతీయ పండుగ సెలవులు మంజూరు చేయాలని కోరుచున్నాంపైన పేర్కొన్న డిమాండ్లను మీరు సహృదయంతో అర్థం చేసుకొని పరిష్కరించాలని కోరుచున్నము.ఈ కార్యక్రమంలోూఖ జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి,మిషన్ భగీరత కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ూఖజ) జిల్లా అధ్యక్షుడు చాపిడి బాలేష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంషద్,జిల్లా ప్రధాన కార్యదర్శి షకీర్,నాయకులు వెంకటేష్, రవీందర్, గౌతమ్,కలీం, కుమార్లి తోపాటుతదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డ రైతులంటే అలుసా ఏపీ రైతుల ప్రయోజనాలే ఈ ప్రభుత్వానికి ముఖ్యమా..?

వెంటనే లిఫ్ట్ మోటర్లు ఆన్ చేసి రిజర్వాయర్ లను నీటితో నింపాలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు

గద్వాల జూలై 27 (విజన్ ఆంధ్ర బ్యూరో)జూరాల ప్రాజెక్టుకు 27,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నెట్టెంపాడు మోటార్లను ఎందుకు ప్రారంభించడం లేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి అని గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజూరాల ప్రాజెక్టులో ఇప్పటికే 7.2 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి చేరుకుంద ,ఈరోజు సాయంత్రం లేదా రేపు గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. గద్వాల (నడిగడ్డ) రైతులకు నీళ్లు అందించకుండా,ఆ నీటిని శ్రీశైలం ద్వారా ఆంధ్రప్రదేశ్ పోతిరెడ్డిపాడుకు వెళ్లేలా చేయడానికే పంపులను ఆన్ చేయడం లేదా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని, వరదొచ్చినప్పుడు నీటిని ఎత్తిపోయకుండా కిందికి జార విడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రైతుల ప్రయోజనాల కంటే ఆంధ్రప్రదేశ్ రైతుల ప్రయోజనాలు ముఖ్యమా అని ప్రశ్నించారు.తక్షణమే నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని గూడెందొడ్డి (1.2 టీఎంసీ), ర్యాలంపాడు (4టీఎంసీ), రిజర్వాయర్లను నింపేందుకు వెంటనే మోటార్లను ప్రారంభించాలని తెలిపారు. అలాగే జూరాల కుడి కాలువలకు పూర్తి సామర్థ్యంతో నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు కేవలం ఆరుతడి పంటలు వేయండి కలెక్టర్ సూచన

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 27 జూలైసిద్దిపేట జిల్లా వర్షభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆరుతది పంటలు మాత్రమే పండించాలని జిల్లా కలెక్టర్ కి హేమావతి రైతులకు సూచించారు.సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో గల రైతువేదికలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విత్తనమేళాకార్యక్రమాన్నినిర్వహించారు.ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ విత్తన మేళాను ప్రారంభించి రైతులకు ఆరుతడి పంటల విత్తనాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురియడం లేదని, జిల్లాలో సాధారణంగా 256 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం జిల్లాలో 176 ఎఎ వర్షపాతం మాత్రమే పడిందని అన్నారు. జిల్లాలో అన్ని మండలాలలో లోటు వర్షపాతం ఉందని హుస్నాబాద్, వర్గల్, ములుగు మండలాల్లో తీవ్ర వర్ష భావం ఉందని అన్నారు. నారువేసే సమయానికే ఇలా ఉంటే వరి కోత సమయం వరకు వరికి నీళ్లు ఎలా అందుతుందని అన్నారు. అందుకే ప్రభుత్వం ఆరుతడి పంటలు పండించుకునే విధంగా రైతులను అన్ని విధాలుగాప్రోత్సహిస్తుందని తెలిపారు. వరి పండిస్తే ఒక ఎకరాకి ఒక రోజుకు 25 వేల లీటర్ల నీరు అవసరమని అదే నీటితో ఆరు నుండి ఎనిమిది ఎకరాల్లో మెట్ట పంటలను పండించవచ్చని అన్నారు. ఆరుతడి పంటలు పండిస్తే ఆదాయం రావడంతో పాటు నీటివినియోగం తగ్గుద్దనీ, ఈనెల 31 వరకు మొక్కజొన్న, పెసలు, మినుములు, అలసందలు, వేరుశనగ మొదలగు పంటలను వేసుకోవచ్చని, వర్షాభావ పరిస్థితుల్లో పండే రాగులు, కందులు, పొద్దుతిరుగుడు, మిల్లెట్స్, కొర్రలు, అరికెలు, ఆముదం తదితర పంటలను ఆగస్టు 30 వరకు విత్తుకోవచ్చని అన్నారు. రైతులు భూములను ఖాళీగా వదలకుండా ఖచ్చితంగా ఆరుతడి పంటలు వేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ వేసుకుంటే డ్రిప్, అంతరపంటలకు సబ్జిడీ లభిస్తుందని తెలిపారు. జిల్లాలో కూరగాయలు, ఆకుకూరలకు మంచి మార్కెటింగ్ ఉందని వాటినిపండించాలన్నారు. విబి జి రాంజీ, తెలంగాణ జలసిరి పథకాల ద్వారా వర్షపు నీటిని ఒడిసికట్టి భూగర్భ జలాలు పెంచుకునేలా ఫామ్ పాండ్స్ నిర్మించుకోవాలనీ తద్వారా భూగర్భ జలాల పెంపుతో పాటు చేపల పెంపకం మరియు కూరగాయలు ఇతర పంటలు వేసుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. బోర్ వెల్స్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ నిర్మించి నీరు వృధా కాకుండా భూమిలోకి ఇంకెలా చూడాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల రూప్ టాప్ నుండి వచ్చే నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని, అలాగే ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలుఏర్పాటుచేసుకోవాలన్నారు. గత రబీ సీజన్లో రికార్డు స్థాయిలో 5 లక్ష 25 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని ధాన్యానికి రెండు సంవత్సరాల వరకు ఇబ్బంది లేదు అని తెలిపారు. ఎలాంటి పంటలు పండించిన రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. శాస్త్రవేత్తల సలహాలు తీసుకొనిమీఅనుభవాలను ఉపయోగించుకొని లాభదాయక పంటలు పండించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు..ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మల్లయ్య, జిల్లా జిల్లా ఉద్యానవనాధికారి సువర్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, వ్యవసాయ అధికారి, స్థానిక సర్పంచ్ చింతల శ్రీనివాస్, వివిధ శాఖల మండల, గ్రామస్థాయి అధికారులు,వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 27 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఇ.వెంకటా చారి, ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్, డీఆర్ఓ స్వర్ణలత, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) పూజ, జడ్పీ సీఈఓ సుధీర్, లతో కలిసి ప్రజల నుండి (165) ప్రజా ఫిర్యాదు లను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయి లో సి ఎం ప్రజావాణికి వచ్చిన ప్రజా వాణి ఫిర్యాదుల రిపోర్ట్ ను జిల్లా కు పంపించారని, జిల్లాకు సంబంధించి వచ్చిన దరకాస్తులను జిల్లా అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తు లను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వచ్చిన ఫిర్యాదును మీ స్థాయిలో పరిశీలించి పూర్తి చేయాలనీ ఆయన అన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించే దిశగా అధికారులు పని చేయాలన్నారు. ప్రజావాణిలో ఆరోగ్యం, వ్యవసాయం, గిరిజన సంక్షేమం ,గ్రామీణ అభివృద్ధి, గ్రామ పంచాయతి,హౌసింగ్, పెన్షన్, విద్యుత్తు, విద్యా,శిశు సంక్షేమ శాఖ, మిషన్ భగీరథ,గురుకులాలు తదితర అంశాలపై దరఖాస్తులు వచ్చాయన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో గోల్మాల్

జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన బాధితులు

గద్వాల జూలై 27 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా ¿ÉÉÁ] C²ÇH uõwŸw¿ùÅ£ kÞeT sÁ “ sÁÇ¾º q ¢Ç²y Dì ¿ÉÁ£ÉT+ýË><‘Ç eT+&f+ >ÃqTÍ&Tç+eÕ ¿#ì~q dŸÈÇsÁ 20 eT+~ u²~ÕÃ T$qÜ¡ ÇÃa dŸTÎ+# sÁÇ+eT+ýË&fTÙ¼ÉÁÝ, ÞÞ¥| ÞÁÝÈr ¢ nçÈÇ T#Ã ÞÞÁÈ+j ÃÌ, “È+>±“ y dŸýñ “ sÁ<ŠT nsÁÞÁ Å£ T+uª qT| ÝÞÞ¥TM ¼| Ñ¥¿ kõ+Ÿ¢ÃÌ, Þ¢– q•y] ¿ì&fTÙ¼ÉÁÝ, Þ¢{ ²sT+# sÁ €sÃ¾# sÁ@¢+n<Ý, ÞÞÈ ¥~ý²edŸÈ–q• , ÞÞÈJeq+ kÍÐdŸ¥• ÕÃTy²+{ì | <Š Å£ T+uª ÅÉH¡ ÃÌ È±sÁ ÃŠu²~ÕÃ T€yÃÇ¢e«Ç#ÃÃÇ+eT+ýÈ È]Ðq m+| ¿Ã¢ÝÝ ÃÌÕý²k¼sÃn~ÕÃ ÕÃdŸÇ$# sÁÈ]| ¾, nsÁÞÃ C²_ÕqT‹ V³sÁÞÃ #d¾nqsÁ½ ¿{ ²sT+| ÝqT sÁÞ#d¾ “ ÈýÝÞ\ _ÃÉsÁÃÅ£&fTÙ¼ÉÁÝ, Þ¢{ ²sT+# \ “ ¿ÉÁÝT ¿Ã sÁÅ $qÜ¡ ÇÃa|ÝÞ+ H¡$# sÁÞÃ€<ÃÃeTC¯ #d¾<Ã ÃÌ |Ó #sÁ Tr dŸÈ&fÕÃbl³ Tns¼Ã| <ŠÅ£ T+uª ÅÉH¡ ÃÌ #µÈ “

బాధితులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ, శ్రీనివాసులు, బేబీ రాజు, నరసమ్మ, రమేష్, అరుణమ్మ, మల్లికార్జున్, చిట్టిబాబు, నరసింహులు, సులోచన, కృష్ణ, సత్తెమ్మ, రవి, సుందర్రాజు, వెంకట్ రాములు, బలరాముడు, సింగారం, నూర్ అహ్మద్, మహమ్మద్ హుస్సేన్, రాజు, సాకలి శారద, సాకలి జమ్మన్న, సాకలి పవిత్ర, బోయ లక్ష్మన్న, ఈదన్న, బోయ నరేష్, బిస్మిల్లా, అమీద్, కాజమ్మ, దౌలన్న తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ కాంట్రాక్టర్ కు న్యాయం చేయాలి

టెండర్ కేటాయింపులో తీవ్ర అన్యాయం మీడియాతో తన ఆవేదనను వివరించిన కుమ్మరిపల్లి సుజాత

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 26 (విజన్ ఆంధ్ర) : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 12 ఏళ్లుగా ఫుడ్ కాంట్రాక్టర్‌గా సేవలందిస్తున్న తనకు టెండర్ కేటాయింపులో అన్యాయం జరిగిందని కుమ్మరిపల్లి సుజాత ఆరోపించారు. జరిగిన వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.వినతిపత్రం ప్రకారం.. 2024-25 విద్యా సంవత్సరంలో టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ శివారెడ్డిపేట గురుకుల పాఠశాలలో తొలుత మహేశ్వరి అనే కాంట్రాక్టర్‌కు టెండర్ కేటాయించగా, ఆమె ఆరోగ్య సమస్యల కారణంగా మూడు నెలలకే విధులు విరమించుకున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్, డీసీఓ ఆహ్వానం మేరకు తాను బాధ్యతలు స్వీకరించి విద్యా సంవత్సరం పూర్తయ్యే వరకు ఫుడ్ కాంట్రాక్టర్‌గా సేవలందించినట్లు పేర్కొన్నారు. ఆ సమయంలో తనకు కూడా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ విధులను బాధ్యతగా నిర్వర్తించినట్లు తెలిపారు.అయితే తదుపరి విద్యా సంవత్సరానికి టెండర్ల విషయంలో తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇతరులకు అవకాశం కల్పించారని ఆరోపించారు. అనంతరం తాను వివిధ గురుకుల పాఠశాలల టెండర్లలో పాల్గొనగా, శివారెడ్డిపేట పాఠశాల ప్రిన్సిపల్ తనపై “కార్మికులను సక్రమంగా నియమించలేదనే“ అభియోగం మోపి తాను దాఖలు చేసిన పలు టెండర్లను రద్దు చేయించారని తెలిపారు.తాను సేవలందించిన కాలంలో తనకు ఎలాంటి మెమో, షోకాజ్ నోటీసు లేదా క్రమశిక్షణా చర్యలు తీసుకోలేదని, కానీ టెండర్ ప్రక్రియ సమయంలో మాత్రమే తనపై ఆరోపణలు చేసి అన్యాయం చేశారని ఆమె ఆరోపించారు. మరోవైపు టెండర్ నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తులకు టెండర్లు ఇవ్వకూడదని స్పష్టంగా ఉన్నప్పటికీ, ఈ ఏడాది టెండర్లలో కేసులు ఉన్న ఇద్దరు వ్యక్తులకు కాంట్రాక్టులు కేటాయించారని ఆమె ఆరోపించారు. అలాగే 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫిబ్రవరి నెల బిల్లులు హెడ్ ఆఫీస్‌కు పంపే క్రమంలో అధికారుల తప్పిదం వల్ల నిలిచిపోయాయని, ఇప్పటికీ ఆ బిల్లులు చెల్లించలేదని తెలిపారు. ఆ బిల్లుల గురించి ప్రశ్నించినందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి, తప్పుడు ఆరోపణలు చేసి టెండర్ల నుంచి తప్పించారని వినతిపత్రంలో పేర్కొన్నారు.తాను ఒంటరి మహిళనని, ముగ్గురు పిల్లల పోషణ పూర్తిగా ఈ ఉపాధిపైనే ఆధారపడి ఉందని, ప్రస్తుతం జీవనోపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు తనకు తగిన న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆమె కోరారు.

ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామక ఇంటర్వ్యూలు

కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. మీనాక్షి

గద్వాల జూలై 27 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ఈనెల 28న ఇంటర్వ్యూలు, డెమోలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. మీనాక్షి ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్, కంప్యూటర్ సైన్స్ & అప్లికేషన్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, తెలుగు, జువాలజీ విభాగాలలో గద్వాలలో ఎం.ఏ.ఎల్.డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులు తమ విద్యా అర్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లు, అనుభవ ధ్రువపత్రాలు,చీజు/రాజు/రాజు/రాష్ట్ర.ణ. సర్టిఫికెట్లు, ఇతర ఆధార పత్రాలతో నిర్ణీత సమయానికి హాజరు కావాలని కోరారు. ఇంటర్వ్యూ , డెమో నందు అభ్యర్థుల బోధనా నైపుణ్యం, విద్యా అర్హతలు, ప్రతిభ ఆధారంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపిక ఉంటుందన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి బ్యూరో జులై 27(విజన్ఆంధ్ర)ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 88 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ, సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉపాధి, ఇతర శాఖలకు సంబంధించిన వినతులను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు), తహసీల్దార్లతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, అందిన ప్రతి దరఖాస్తు పురోగతిని ఆరా తీశారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, శాఖల వారీగా బాధ్యతాయుతంగా చర్యలు చేపట్టి, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు.

ప్రజావాణి ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జడ్పీ సీఈవో చందర్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఫలితాలు ప్రకటించిన హిందుస్థాన్ జింక్ లిమిటెడ్

హైదరాబాద్, జూలై 27 (విజన్ ఆంధ్ర) : హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ 2026-27 తొలి త్రైమాసికంలో రికార్డు స్థాయిలో రూ.13,747 కోట్ల ఆదాయం, రూ.8,074 కోట్ల ఎబిట్డా, రూ.5,469 కోట్ల నికర లాభం నమోదు చేసిందని సంస్థ ప్రతినిధులు రుణ్ మిశ్రా, అమిత్ గుప్తాలు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 145 శాతం, ఆదాయం 77 శాతం పెరిగాయన్నారు. వరుసగా ఐదో ఏడాది తొలి త్రైమాసికంలో అత్యధికంగా 268 కిలోటన్నుల గనుల లోహ ఉత్పత్తి సాధించగా, టన్నుకు 851 డాలర్ల అత్యల్ప జింక్ ఉత్పత్తి వ్యయాన్ని నమోదు చేసిందన్నారు. కంపెనీ ఒక్కో షేరుకు రూ.11 తొలి మధ్యంతర డివిడెండ్ ప్రకటించిందని తెలిపారు. సంస్థ డైరెక్టర్ల బోర్డు అమరేందు ప్రకాశ్ ను ఆగస్టు 1 నుంచి సీఈఓ, పూర్తి కాల డైరెక్టర్‌గా నియమించినట్లు తెలిపారు.

ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ వేగవంతం చేయాలి

కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి , జూలై 27 (విజన్ ఆంధ్ర): జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా 100 శాతం డిజిటైజేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.ఇప్పటికే ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకున్న ఓటర్లు వాటిని పూర్తిగా నింపి వెంటనే సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలకు) అందజేయాలని ఆమె సూచించారు. ఇంకా ఫారాలు సమర్పించని వారు ఆలస్యం చేయకుండా వెంటనే సమర్పించాలని కోరారు. బీఎల్ఓలు స్వీకరించిన ఫారాలను పరిశీలించి, వివరాలను తక్షణమే డిజిటైజ్ చేయాలని ఆమె ఆదేశించారు.నిర్ణీత గడువులోగా ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి కాకపోతే, ఫారాలు సమర్పించని ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటరు జాబితాలో నమోదు కావని, తద్వారా వారు ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఫారాన్ని సకాలంలో సమర్పించి, ముసాయిదా జాబితాలో పేరు నమోదయ్యేలా చూసుకోవాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, తప్పులు లేకుండా, వేగంగా పూర్తి చేసేందుకు ప్రజలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు.

విద్యా అభివృద్ధిపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హన్మకొండ బ్యూరోచిఫ్ జూలై 27(విజన్ ఆంధ్ర)వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్, భౌతిక మౌలిక వసతుల కల్పనపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రస్తావించారు. సమగ్ర శిక్ష పథకం అమలు, డిజిటల్ విద్య విస్తరణ, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, కేంద్ర నిధుల కేటాయింపులపై సమగ్ర వివరాలు కోరారు.గత కొంతకాలంగా వరంగల్‌లో ప్రభుత్వ విద్య బలోపేతం, ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల పెంపు అంశాలను నిరంతరం పార్లమెంట్‌లో ప్రస్తావిస్తున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తాజాగా డిజిటల్ విద్యా మౌలిక వసతులపై కేంద్రాన్ని ప్రశ్నించారు. తెలంగాణతో పాటు వరంగల్ జిల్లాకు గత ఐదేళ్లలో కేంద్రం నుంచి అందిన సహాయం, చేపట్టిన పనులు, విద్యార్థులకు కలిగిన ప్రయోజనాల వివరాలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సమగ్ర శిక్ష పథకం కింద దేశవ్యాప్తంగా పీఎం ఈ-విద్య, దీక్ష, ఐసీటీ ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌ల ద్వారా సాంకేతిక ఆధారిత బోధనను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాల వార్షిక కార్యాచరణ ప్రణాళికల మేరకు కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణకు గత ఐదేళ్లుగా డిజిటల్ విద్యా వసతుల అభివృద్ధికి గణనీయమైన మద్దతు లభించిందని కేంద్రం వెల్లడించింది. 2025-26 విద్యా సంవత్సరంలో రాష్ట్రానికి 1,242 ఐసీటీ ల్యాబ్‌లు, 2,036 స్మార్ట్ క్లాస్‌రూమ్‌లకు ఆమోదం లభించగా, ఇందుకు రూ.108.98 కోట్ల మేర నిధులు మంజూరు చేసినట్లు పేర్కొందిఈ మేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,లి వరంగల్‌లో ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. పార్లమెంట్ వేదికగా వరంగల్ అవసరాలను నిరంతరం కేంద్రం దృష్టికి తీసుకెళ్తున్నానని, విద్య, మౌలిక వసతులు, డిజిటల్ సదుపాయాల విషయంలో మరిన్ని నిధులు, ప్రాజెక్టులు సాధించేందుకు తన కృషి కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావాలంటే డిజిటల్ వసతులు, ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు అత్యంత కీలకమని పేర్కొన్నారు. అందుకు కేంద్రం మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు. వరంగల్‌ను విద్యా రంగంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు తాము కట్టుబడి ఉన్నామని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలి

వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లకు తెలంగాణ గౌడ యువజన సంఘం (టీజీవైఎస్) రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ చైర్మన్ గట్టు నరేష్ గౌడ్ వినతి

హనుమకొండ జిల్లా ప్రతినిధి జులై 27 (విజన్ ఆంధ్ర)బహుజన విప్లవ వీరుడు, స్వరాజ్య స్థాపకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకలను ఆగస్టు 18న గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని కోరుతూ తెలంగాణ గౌడ యువజన సంఘం (టీజీవైఎస్) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు హనుమకొండ జిల్లా కలెక్టర్‌లకు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ బహుజనుల ఆత్మగౌరవానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన చరిత్రను, త్యాగాలను నేటి తరాలకు తెలియజేసే విధంగా ప్రభుత్వం జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని కోరారు.ఆగస్టు 18న జరిగే జయంతి వేడుకలను గ్రామ, మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా స్థాయిల్లో అధికారికంగా నిర్వహించి, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘాలు, బహుజన సంఘాల ప్రతినిధులు, ప్రజలను భాగస్వాములను చేయాలని కలెక్టర్లను కోరినట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులకు ముందస్తు ఆదేశాలు జారీ చేసి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జిల్లా స్థాయి ప్రధాన కార్యక్రమాన్ని బహిరంగ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘాల నాయకులు, బహుజన సంఘాల ప్రతినిధులను అధికారికంగా ఆహ్వానించాలని కోరారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ చరిత్ర, ఆయన చేసిన పోరాటాలు, బహుజన సమాజానికి అందించిన స్ఫూర్తిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బండారి జనార్దన్ గౌడ్, చిర్ర సుమన్ గౌడ్, నాగపూరి వెంకటేష్ గౌడ్, నరేష్ గౌడ్ తదితర గౌడ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసుకోవాలి ఎమ్మెల్యే నాయిని

రూ.1.12 కోట్లతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రతి కాలనీకి రోడ్లు, డ్రైనేజీలు అందించడమే లక్ష్యం.. గతంలో నిధులు వెనక్కి వెళ్లాయి.. ఇప్పుడు అభివృద్ధి పనులు ప్రజల ముందుకు వస్తున్నాయి..

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 27 (విజన్ ఆంధ్ర)వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 31వ డివిజన్ శాయంపేట చౌరస్తా మరియు వాసవి కాలనీలో సుమారు రూ.1.12 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో పట్టణం ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలు ఆలోచించాలని, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను గత పరిస్థితులతో పోల్చి బేరీజు వేసుకోవాలని సూచించారు.గతంలో పట్టణ ప్రాంతాల్లో కూడా అనేక కాలనీలు గ్రామీణ వాతావరణాన్ని తలపించే పరిస్థితుల్లో ఉండేవని, రోడ్లు లేక, డ్రైనేజీలు లేక, ప్రాథమిక సౌకర్యాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిని ప్రతి గల్లీకి, ప్రతి కాలనీకి తీసుకెళ్లే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.స్లమ్ ఏరియాలు, ఎస్సీ కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలు అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.కాజీపేట, సోమిడి, గొపాలపురం, శాయంపేట, దీన్‌దయాళ్ నగర్, సమ్మయ్యనగర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటికే రోడ్లు, డ్రైనేజీలు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు విస్తృతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని అన్నారు.ప్రజలు ఏ రాజకీయ పార్టీకి ఓటు వేసినా, ఏ సామాజిక వర్గానికి చెందిన వారైనా అభివృద్ధి విషయంలో అందరూ సమానమేనని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కాలనీకి, ప్రతి వార్డుకు అభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.గతంలో స్మార్ట్ సిటీ నిధులు వచ్చినప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగించలేకపోయిన దురదృష్టకర పరిస్థితులు ఈ నగరం చూసిందని ఎమ్మెల్యే అన్నారు. ఆ నిధులను సమర్థవంతంగా వినియోగించి ఉంటే వరంగల్ నగరం మరింత అభివృద్ధి సాధించేదని పేర్కొన్నారు. ప్రస్తుతం మాత్రం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే ఖర్చు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.వర్షాకాలం వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా నిధులను సాధించి, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడం సులభం కాదని, అయినప్పటికీ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, రాజకీయాలకు అతీతంగా పట్టణ పురోగతికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, అధికారులు,అభిమానులు కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎల్.పీ.ఎల్-26కు భారత స్టార్ క్రికెటర్ల మెరుగు

హైదరాబాద్, జూలై 27 (విజన్ ఆంధ్ర) : శ్రీలంకలో జరుగుతున్న లంక ప్రీమియర్ లీగ్(ఎల్పీఎల్) 2026కు భారత క్రికెటర్లు విజయ్ శంకర్, పీయూష్ చావ్లా చేరడంతో టోర్నమెంట్‌కు మరింత అంతర్జాతీయ ఆకర్షణ లభించిందని ఎల్పీఎల్ టోర్నమెంట్ డైరెక్టర్ సమంత దొడన్‌వెలా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐపీజీ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ అనిల్ మోహన్ తోకలసి వారు మాట్లాడుతూ విజయ్ శంకర్ క్యాండీ రాయల్స్ తరఫున, పీయూష్ చావ్లా జాఫ్నా కింగ్స్ జట్టు తరఫున బరిలోకి దిగుతున్నట్లు చెప్పారు. ఈ ఇద్దరు అనుభవజ్ఞులైన భారత ఆటగాళ్ల భాగస్వామ్యం శ్రీలంక యువ క్రికెటర్ల అభివృద్ధికి దోహదపడటంతో పాటు, 'భారత్-శ్రీలంక' క్రికెట్ సంబంధాలను

మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. భారత ఆటగాళ్ల రాక ఎల్పీఎల్‌కు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణకు నిదర్శనం అన్నారు. వారి భాగస్వామ్యం టోర్నమెంట్ నాణ్యతను మరింత పెంచడంతో పాటు, శ్రీలంక క్రికెట్ అభివృద్ధికి దోహదపడే పోటీ వేదికగా ఎల్పీఎల్‌ను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.

రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమే

-ఎమ్మెల్యేలు ,కడియం శ్రీహరి ,కేఆర్ నాగరాజు

ధర్మసాగర్ రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం ధర్మసాగర్ రిజర్వాయర్ సౌత్ కెనాల్ నుండి నీటిని స్థానిక స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి విడుదల చేశారు. ఎల్ నీనో ప్రభావం వల్ల వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు అండగా నిలిచేందుకు రిజర్వాయర్ ద్వారా పరవళ్లు తొక్కుతూ వస్తున్న గోదావరి జలాలకు పసుపు, కుంకుమలు, పుష్పాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ఘన స్వాగతం పలికారు. వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని హసన్పర్తి,ఐనవోలు,వర్ధన్నపేట మండలాల పరిధిలోని రైతుల పంట పొలాలకు నీళ్లు అందించడం కోసం సౌత్ కెనాల్ గేట్లను ఎత్తి కాల్వల ద్వారా జలాలను విడుదల చేశామన్నారు. రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు

ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్, జులై 27 (విజన్ ఆంధ్ర):ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా, అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, ఉపాధి హామీ, భూభారతి వంటి వివిధ సమస్యలపై మొత్తం 97 అర్జీలు వచ్చాయని తెలిపారు. సాధారణ ఫిర్యాదులను 30 రోజుల్లోగా, అప్పీల్ కేసులను మూడు రోజుల్లోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన కలెక్టర్, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసి వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నవీకరించాలని సూచించారు.ఈ సందర్భంగా పదేళ్లుగా పరిష్కారం కాని తన పట్టా భూమి సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు గాను భీంపూర్ గ్రామానికి చెందిన భారే కళావతి, ఆమె కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు కలెక్టర్ రాజర్షి షాను శాలువాతో సన్మానించి తమ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన కలెక్టర్, గ్రామ పంచాయతీల అభివృద్ధి మరియు పాలనా పురోగతిపై ఈ నెల 29న మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతి 45 రోజులకు ఒకసారి ఈ సమావేశాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమీక్షలో జీపీ యాప్ నిర్వహణ, తడి-పొడి చెత్త వేరుచేసే విధానం, పారిశుద్ధ్యం, జల్ జీవన్ మిషన్, ఇందిరమ్మ ఇళ్లు, సీజనల్ వ్యాధుల నివారణపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశాలకు తహసీల్దార్లు, వైద్యులు, వ్యవసాయ అధికారులు సహా అన్ని ముఖ్య శాఖల అధికారులు హాజరుకావాలని, చర్చించిన విషయాల నివేదికను డిపిఓ, జడ్పీ సీఈఓలకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, ఏవో వర్ణ, జడ్పీ సీఈఓ రవి, డిపిఓ రమేష్‌లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి నుండి తప్పించుకున్న ఖైదీని చాకచక్యంగా పట్టుకున్న సిద్దిపేట పోలీసులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 27సిద్దిపేటపట్టణంలోపారిపోయిన నిందితుడిని 24 గంటల్లో పట్టుకున్న సిద్దిపేట పోలీసులునిన్న అనగా తేదీ 25-07-2026 రోజున సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి నుండి పోలీసుల కన్నుగప్పి పారిపోయిననిందితుడిని సిద్దిపేట పోలీసులు కేవలం 24 గంటల్లోనే అరెస్టు చేశారు.నిన్న మధ్యాహ్నం నిందితుడిని సాధారణ వైద్య పరీక్షల (జనరల్ చెకప్) నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పోలీసు వ్యాన్‌లో ఉండగా తన చేతులకు వేసిన సంకెళ్లను ఊడదీసుకుని, వాహనం అత్యవసర ద్వారం (ఎమర్జెన్సీ డోర్) ద్వారా బయటకు దూకి, సమీపంలోనినందులోంచి పారిపోతూకోమటిచెరువు కట్టమీద ఉన్న బైక్ ని దొంగిలించిఅక్కడినుండిపరారయ్యాడు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన సిద్దిపేట పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటుచేసి,అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ ఫుటేజ్‌లు మరియు ఇతర ఆధారాల సహాయంతో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నిందితుడిని ఈరోజు మధ్యాహ్నం సుమారు 12.00 గంటలకు, పరారైన 24 గంటల్లోపే దొంగ ను కామారెడ్డి రైల్వే స్టేషన్సమీపానఅదుపులోకితీసుకున్నారు.పారిపోయిననిందితుడిని చాకచక్యంగా గుర్తించి అరెస్టు చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ గారు అభినందించి, వారి సమయస్ఫూర్తి, సమన్వయం మరియు విధి నిర్వహణలో చూపిన నిబద్ధతను ప్రశంసించారు.

అభివృద్ధే లక్ష్యం

సూర్యాపేట జూలై 27:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 9వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో మురికి కాలువపై బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూమున్సిపాలిటీ నుంచి మంజూరైన రూ.5 లక్షల నిధులతో చేపడుతున్న ఈ పనుల ద్వారా స్థానికుల రాకపోకలు సులభతరం అవుతాయని ఆమె తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే 9వార్డు నుంచి కొన్ని సమస్యలు వచ్చాయని వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, స్థానిక కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న, కాంగ్రెస్ నాయకులు బంటు చోక్కయ్య, మన్నెం మల్లేష్, కోడి శివ, జానయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు వీరమల్ల రవి చరణ్, జవాను శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

–జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితా దేవి



సంగారెడ్డి బ్యూరో, జులై :27(విజన్ ఆంధ్ర)ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని, ఆరోగ్య సూచికలను మెరుగుపరిచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితా దేవి అన్నారు. సోమవారం నాడు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలోని వివిధ కార్యక్రమాల (ప్రోగ్రాము) అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, లక్ష్యాల సాధన, సేవల నాణ్యత, పెండింగ్ అంశాలు, రికార్డుల నిర్వహణ, నివేదికల సమర్పణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ప్రతి కార్యక్రమ అధికారి తమ పరిధిలోని కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేసి, సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డా. నాగనిర్మల, డా. శశాంక దేశపాండే , డా లక్ష్మి శైలజ, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డా .మనోహర్ రెడ్డి, డా దీప్తి, డా . రజనీ డా . శశి కిరణ్ వివిధ కార్యక్రమాల, అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

హాసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ

హన్మకొండ బ్యూరోచిఫ్ జూలై 27(విజన్ఆంధ్ర) వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మేడం సోమవారం సెంట్రల్ జోన్ పరిధిలోని హాసన్ పర్తి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ మహేందర్ పూల మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు, స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించడంత పాటు, స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు, స్టేషన్ పరిధిలో తరుచు అధిక సంఖ్యలో జరిగే నేరాలు, స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రస్తుత గ్రామాల్లో స్థితిగతులు, స్టేషన్ నిర్వహణ, పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ మహేందర్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్నామని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు ఫిర్యాదుదారునికి రశీదు అందజేయాలని, శాంతి భద్రతలకు సంబందించి సీపీ ప్రస్థావిస్తూ చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతూ, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని, నేరాల నియంత్రణకై ప్రజల బాగ స్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని. మహిళలపై జరిగే నేరాలపై తక్షణమే స్పందించాలని, చోరీల నియంత్రణకు పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, నమోదైన కేసులపై నైపుణ్యంతో కూడిన దర్యాప్తు చేపట్టాలని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

సివిల్ పోలీస్ కానిస్టేబుళ్లకు రిఫ్రెషర్ కోర్సు ప్రారంభం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, జూలై 27 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సివిల్ పోలీస్ కానిస్టేబుళ్లకు మూడు రోజుల ప్రత్యేక రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 600 మంది కానిస్టేబుళ్లకు 30 బ్యాచ్‌లుగా విభజించి ఈ శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకుంటూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. మారుతున్న నేరాల స్వరూపానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తూ, బేసిక్ పోలీసింగ్‌తో పాటు ప్రో–యాక్టివ్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ శిక్షణ సమయంలో దర్యాప్తులో పాటించాల్సిన ప్రమాణాలు, బ్లూ కోర్టు విధానాలు, డయల్ 100 స్పందన, రౌడీ షీటర్ల తనిఖీలు, నూతన బీట్ సిస్టమ్ ద్వారా నేరాల నియంత్రణ, ఆయుధాల వినియోగం మరియు వేలిముద్రల పరిశీలన వంటి కీలక అంశాలపై అవగాహన కల్పిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. సిబ్బంది క్రమశిక్షణ, నీతి–నిజాయితీ మరియు జవాబుదారీతనంతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖ ప్రతిష్టను పెంచాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, ప్రతి ఒక్కరూ రోజూ వ్యాయామం చేస్తూ శారీరక దృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.మరోవైపు, ప్రతి కానిస్టేబుల్ గ్రామాలు మరియు కాలనీలను సందర్శిస్తూ సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మహిళల రక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఎస్పీ ఆదేశించారు. సాయంత్ర వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి చట్టవ్యతిరేక చర్యలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి. మౌనిక ఐపీఎస్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, డీసీఆర్‌బీ ఎస్ఐ ప్రవీణ్ తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా అంతట వర్షపు నీటిని వృధా చేయకుండా ఒడిసిపట్టి

భూగర్భ జలాలను పెంచాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 27 జూలైసిద్దిపేటజిల్లాఅంతటవర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా గ్రామాలలో పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి మండల ప్రత్యేక అధికారులనుఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురవక భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, జిల్లాలో లోటు వర్షపాతంతో వరి పంట పండించే పరిస్థితి కూడా లేనందున వెంటనే రెండు రోజులలో మండల ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజా ప్రతినిధులను, మండల స్థాయి అధికారులను ఆహ్వానించి ఎల్ నినో ప్రభావాన్నిఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి అమలు చేయాలని అన్నారు. వివిధ పద్ధతుల ద్వారా రైతులకు వర్షాలు పరిస్థితులపై అవగాహన కార్యక్రమాలునిర్వహించడం జరిగిందని, మెట్ట పంటల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని, శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్నారని అన్నారు. రైతులకు వరి పంట పండించడం అలవాటు అయిందని ఇతర మెట్ట పంటలు పండించడం పై అవగాహన కల్పించాలని అన్నారు. వ్యవసాయ భూమి ఖాళీగా ఉంచకుండా ప్రతి ఒక్క రైతు ఏదో ఒక మెట్ట పంటవేశ్యలప్రోత్సహించాలని అన్నారు. ఆయిల్ ఫామ్ పంటల వలన కలిగే లాభాలను వివరించి ఆయిల్ ఫామ్ వైపు రైతులు దృష్టి సారించేలా వివరించాలని అన్నారు.జిల్లాలో ఉన్న నీటి వనరులు త్రాగునీటికి సరిపోతాయని, బెజ్జంకి, హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేటమండలాలకు త్రాగునీరు సరఫరాకు ప్రత్యేక యాక్షన్ రూపొందించడం జరిగిందన్నారు. విద్యుత్ సరఫరాలో సమస్యలేదని సమస్య రాకుండా ముందస్తుగాపర్యవేక్షించాలని అన్నారు. భూగర్భ జలాలు రోజురోజుకు పడిపోతున్నాయని, వర్షం నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను వృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విబిజీ రాం జీ, జలసిరి పథకాల ద్వారా భూగర్భ జలాలు వృద్ధి చెందేలా గ్రామ గ్రామాన ఫామ్ పాండ్స్ ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో 100 ఫామ్ పాండ్స్ నిర్మించాలని అన్నారు. వీటితోపాటు పెరుక్యులేషన్ పాండ్స్, బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్, కమ్యూనిటీ మరియు పర్సనల్ సోక్ ఫిట్స్, ప్రభుత్వ కార్యాలయాల భవనాలలో రూప్ టాప్ వాటర్ స్ట్రక్చర్స్ 100% ఏర్పాటు చేయాలని అన్నారు. భూగర్భ జలాల పెంపు కొరకు చేసే ఈ పనులు ప్రస్తుత అవసరాలకే కాకుండా భవిష్యత్తులో కూడాచాలాఉపయోగపడతాయని మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి మండలంలో భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

బంబార గ్రామం వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి ఆగస్ట్ 10 డెడ్ లైన్ – సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిరె ప్రకాష్

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 27. (విజన్ ఆంధ్ర) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని బంబారా గ్రామపంచాయతీ పరిధిలో 1 వతరగతి నుండి 10 వతరగతి వరకు పాఠశాల ఉంది. ఈ పాఠశాలకు బంబారా గ్రామపంచాయతీ లోని బనర్ కోసర, గొండ్ కోసర మరియు రాజీవ్ నగర్ నుండి విద్యార్థిని విద్యార్థులు, విద్యాబ్యాసానికి ఈ రోడ్డు గుండానే రాక పోకలు చేస్తుంటారు అయితే నేషనల్ హైవే ఏర్పాటు జరగడం ద్వారా విద్యార్థిని విద్యార్థులు రాకపోకలకు ఒక వైపు నుండి ఇంకో వైపు దాటుటకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని బంబార గ్రామం నుండి కలెక్టరేట్ వరకు దాదాపు 20 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ కు మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిరె ప్రకాష్‌లి మాట్లాడుతూ నేషనల్ హైవే ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు 10 నుండి 20 మందికి ఎక్సిడెంట్ లు జరిగి ఇందులో కొంత మంది ప్రాణాలు కూడా కోల్పోయారు మరికొంత మంది వికలాంగులుగా ఉన్నారు. ఇప్పటి వరకు అనేక సార్లు అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదు, ఈ గ్రామపంచాయతీ లో అండర్ పాస్ బ్రిడ్జి లేదా పుట్ బ్రిడ్జి, బస్ సెల్టర్ వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు.బంబార గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ బెండర్ కృష్ణ జి జాడే సంతోష్‌లి లో మాట్లాడుతూ అలాగే రోడ్డు ఏర్పాటు చేసి 5 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు నేషనల్ హైవే అధికారులు బస్ సెల్టర్ ఏర్పాటు చేయలేదు. దీనివల్ల ప్రయాణికులు రోడ్డుపై ఉండడానికి వర్షాకాలంలో, ఎండ కాలంలో ఇబ్బంది ఏర్పడుతావుంది, అలాగే రోడ్డు గ్రామము మధ్యలో ఉంది కాబట్టి రాత్రి పూట ఇతర గ్రామాల నుండి వచ్చేవారికి, అలాగే గ్రామంలోని ప్రజలు రాత్రి పూట ఎక్కడికయిన పోయి వస్తే చీకటిలో రోడ్డుదాటుటకు ఇబ్బందిగా ఉంది.డిమాండ్స్ :1. అండర్ పాస్ బ్రిడ్జి, బస్ సెల్టర్ మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి.
2. ఆక్సిడెంట్ మరియు అంగా వైకల్యం అయిన వారికి నష్ట పరిహారం ఇవ్వాలి
ూ× 3. చీఎ4 అధికారుల పై చర్యలు తీసుకోవాలి
4. ణదీూ కంపెనీ పై చట్టరీత్యా చర్యలు తీసుకొవాలి
పై సమస్యలపై ఇప్పటివరకు అనేక సార్లు సంబంధిత అధికారులకు వినతి పత్రాల రూపములో తెలియజేయడము జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి లిసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరు చిరంజీవి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి భోగె ఉపేందర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దినకర్‌లి మద్దతు తెలియజేయగా ఈ కార్యక్రమంలో లిజాడే కిషోర్ జాడే ప్రభాకర్ నాచర్ల సత్యనారాయణ లోబడే ఉమేష్ డొకే బండులి మరియు బంబార గ్రామ పంచాయతీకి సంబంధించినటువంటి దాదాపు 50 మంది పాల్గొనడం జరిగింది.

ప్రజా పోరాటాల ముందు మోదీ అహంకారం ఓడింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్.

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 26,గత నెల రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ప్రజా ఆందోళన ముందు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ అహంకారం ఓడిందని ప్రజాస్వామ్యాల్లో పాలకులు ఎంత పెద్ద నియంతలైనా అంతిమ విజయం ప్రజలదేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ తెలియజేశారు. నేడు సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాస్వామీక ఉద్యమం విజయ సాధించిన సందర్భంగా విజయోత్సవాలు నిర్వహించారు .ముందుగా బాణాసంచా కాల్చి ఆ తర్వాత స్వీట్లు పంచుకున్నారు ఈ సందర్భంగా సిపిఐ నాయకులు బాల నరసింహ ఫయాజ్ లు మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాల లీక్ వ్యవహారంలో నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోజ్ జనతా పార్టీ మరియు దేశంలోనే విద్యార్థి యువజన లోకమంతా ఏకమై ఉద్యమిస్తున్న ఒకపక్క సామాజిక కార్యకర్త సైంటిస్ట్ అయినా సోనం వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్ష 26 రోజులు చేసిన కేంద్ర ప్రభుత్వం అహంకారపూరితంగా మొండిగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలందరూ చూశారన్నారు ఎవరు ఎన్ని పోరాటాలు చేసినా ఈ దేశంలో మేము చెప్పిందే చట్టం మేము చేసిందే న్యాయమని విర్రవీగిన నరేంద్ర మోడీ వారి ప్రభుత్వ పెద్దలకు ఈ దేశ నవతరమైన జెన్ జి చక్కటి గుణపాఠం చెప్పిందని వారు తెలియజేశారు. జులై 20వ తేదీన చలో పార్లమెంటుకు పిలుపునిచ్చిన సిజెపి ఇతర సంఘాల పిలుపుని అందుకున్న దేశ యువత లక్షలాదిగా దేశ రాజధాని చేరుకుంటే వాళ్లని అడ్డుకునే క్రమంలో ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దుర్మార్గమైనదని వారు మండిపడ్డారు. ఆందోళనలో పాల్గొంటున్న విద్యార్థుల పట్ల ఢిల్లీ పోలీసులు చేసిన అగత్యాలు సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా ఉందని వారి మండిపడ్డారు. ఢిల్లీలో మొదలైన ఈ జెన్ జి విప్లవం దేశ నలుమూలలో వ్యాప్తి చెంది ప్రభుత్వానికి ఊపిరాడకుండా చేసిన తరుణంలో ఈ దేశంలో తనకు ఎదురేలేదని విర్రవీగిన మోడీ తన అహంకారాన్ని వదిలి రాజీనామా చేయించాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. దేశంలో ఎవరు ఎంత పెద్ద అయినా దేశం కన్నా పెద్దవారు కాదనే విషయం గుర్తించాలని వారు తెలియజేశారు .ఒక్క విద్యాశాఖ మంత్రి కాదు దేశంలో ఆర్థిక శాఖ మంత్రి విదేశా వ్యవహారాల శాఖ మంత్రి రక్షణ మంత్రి పెట్రోలియం మంత్రి రోడ్డు రవాణా శాఖ మంత్రి ఇలా అనేకమంది మంత్రులు తమ బాధ్యతలు నిర్వహించడంలో అత్యంత ఘోరంగా విఫలమయ్యారని వీళ్ళని కూడా రాజీనామా చేయాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేశారు. జులై 20వ తేదీన దేశ రాజధానిలో దేశ భావి పౌరులు అయినటువంటి విద్యార్థి యువకులపై ఢిల్లీ పోలీసులు చేసిన ధమన కాండకు నైతిక బాధ్యత వహించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఇక రానుంది పోరాటాల కాలమని ప్రజా హక్కులను అణిచివేస్తే అవి పెద్ద ఎత్తున ఉద్యమాలుగా మారుతాయి అనడానికి ఇదే నిదర్శనమని వారు తెలియజేశారు. నీట్ పరీక్షల్లో పాల్గొని ఆత్మహత్యలకు గురైన 22 మంది విద్యార్థుల కుటుంబాలకు ఒక్కో విద్యార్థి కుటుంబానికి కోటి రూపాయల ఆర్థికసహాయం తక్షణమేప్రకటించాలనిదేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థి ఉద్యమ కారులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని లేని పక్షంలో ఇంతకు పది రెట్లు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చవిచూడక తప్పదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వాలు ఏవైనా ప్రజాస్వామ్యానికి లోబడి ఉండకపోతే ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్తారని నాకు హద్దులేదని విర్రవీగిన నియంతలందరూ కాలగర్భంలో కలిసిపోయారని మోడీ నీ చరిత్ర కూడా అలాంటిదేనని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు తుమ్మల శివుడు ఎండి కాజా మొయినుద్దీన్ ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి టీ కిరణ్ కుమార్ నాగర్ కర్నూల్ పట్టణ కార్యదర్శి కొత్త రామస్వామి వంకేశ్వరం శ్రీనివాసులు ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పర్వతాలు వాసు దాసు సంతోష్ యాదయ్య బాల పీర్, సంఘం కృష్ణ, కుమార్, నరసింహ,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 27, (విజన్ ఆంధ్ర)ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని పెంచికలపేట మండలం ఎల్లూరు గ్రామానికి చెందిన దొంద్రే నిర్మల తన కూతురుకు బాదానము కింద ఇచ్చిన భూమిని పట్టా మంజూరు చేసి పాసుపుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండల కేంద్రానికి చెందిన కుటికెల శివాజీ తమ మండల కేంద్రంలో అదనంగా మీ–సేవ కేంద్రం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం దుర్గా నగర్ కు చెందిన సచిన్ మిస్త్రి తాను సాగు చేస్తున్న ప్రభుత్వ భూమిని పట్టా చేసి పాసుపుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం గూరుడుపేట గ్రామానికి చెందిన నాయిని లక్ష్మయ్య తన పట్టా భూమిని ఇతర వ్యక్తులు అక్రమంగా కబ్జా ప్రయత్నం చేస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన కాటిపెల్లి కొండయ్య తన తండ్రి గ్రామ రెవెన్యూ సహాయకుడిగా పనిచేస్తూ మరణించినందున వారసత్వ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్–టి మండలం పారిగాం గ్రామానికి చెందిన చౌదరి కల్పన తనకు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్–టి మండలం అచ్చెల్లి గ్రామానికి చెందిన అలం చిరంజీవి తను సాగు చేస్తున్న వ్యవసాయ భూమికి నక్షా జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్– టి మండలం పారిగాం గ్రామానికి చెందిన జుంగరి నిర్మల భాయి తనకు ఆసరా పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలి

ఎన్‌డీపీఎస్ కేసుల పురోగతిపై జిల్లా స్థాయి సమీక్ష వేగవంతమైన దర్యాప్తు, ఛార్జ్‌షీట్లపై ఆదేశాలు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం బ్యూరో, జూలై 28(విజన్ ఆంధ్ర)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ అధ్యక్షతన ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, పకడ్బందీగా సాక్ష్యాధారాలు సేకరించి త్వరితగతిన ఛార్జ్‌షీట్లు దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు. కేసుల దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా నాణ్యతతో విచారణ పూర్తి చేయాలని సూచించారు.పరారీలో ఉన్న నిందితులను గుర్తించి ప్రత్యేక బృందాల ద్వారా వెంటనే అరెస్టు చేయాలని, వారి కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తుల ఆర్థిక లావాదేవీలు, అక్రమంగా సంపాదించిన ఆస్తులపై సమగ్ర ఆర్థిక దర్యాప్తు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ అందించడంతో పాటు డీ–అడిక్షన్ కేంద్రాలకు పంపించే ప్రక్రియను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్, ప్రతి సబ్‌డివిజన్ పరిధిలో డీ–అడిక్షన్ కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అధికారులకు సూచించారు.జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా భావించి పనిచేయాలని, విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, జిల్లాలోని సీఐలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక అధ్యక్ష కార్యదర్శులుగా బిజ్జా శ్రీనివాసులు మారేడు శివశంకర్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 26తాడూరు మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయం శ్రీలక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో జరిగిన నాగర్ కర్నూల్ జిల్లా ఏఐటీయూసీ 3వ మహాసభలు అంగరంగ వైభవంగా జరిగాయి, ఈ మహాసభలు ముగిసిన అనంతరం.ఏఐటీయూసీ నాగర్ కర్నూల్ జిల్లా నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది,ఎన్నిక కు సభాధ్యక్షులుగా మాడుగుల నరసింహ వ్యవహరించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్, ఏఐటీయూసీ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, సిపిఐ, ఏఐటియుసి రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో ఎన్నుకోబడడం జరిగింది,నూతన ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఎన్నిక, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులుగా జిలకర శంకర్, ఏఐటియుసి అధ్యక్షులుగా బిజ్జా శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మారేడు శివశంకర్, విరితోపాటు జిల్లా కార్యవర్గం, ఉపాధ్యక్షులుగా, వీ, రవీందర్, టీ కిరణ్ కుమార్, చిన్నపాగ శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిలుగా, బండి, లక్ష్మీపతి, మాడుగుల నరసింహ,

ఎన్నికల్లో దళిత అభ్యర్థులకు 15శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

బొజ్జ పరుశరామ్ మాదిగ బీజేపీ ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షుడు..

సూర్యాపేట జూలై 27:(విజన్ ఆంధ్ర)రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో దళిత అభ్యర్థులకు 15శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొజ్జ పరుశరాం మాదిగ అన్నారు. బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్ సూచనల మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. రాజకీయ రంగంలో తగిన ప్రాధాన్యత కల్పించడం ద్వారా దళితుల సమస్యలు ప్రజాప్రతినిధుల ద్వారా సమర్థవంతంగా ప్రభుత్వ దృష్టికి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిగా అనుగుణంగా సామాజిక న్యాయం సాధించడానికి ఇది ఎంతగానో దోదపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2009 లో ఎస్సీ జనాభా కనుగొనంగా రిజర్వేషన్లు వర్తింపజేసిందని తిరిగి 2026 లో కూడా గత రిజర్వేషన్ వర్తింపజేయాల నిర్ణయం తీసుకోవడం తగదని ఇది దళితులకు తీవ్ర అన్యాయం చేయడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ స్ఫూర్తిగా అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులకు విద్యాసంస్థలు అమలు చేస్తున్న పాలసీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ రంగంలో సైతం 15 శాతంరిజర్వేషన్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి ఆఫీస్ సెక్రటరీ రవివర్మ, సీనియర్ నాయకులు దాసరి వెంకన్న,జంపాల రామచంద్రయ్య,జానకి రాములు, శివ, సంపత్, ప్రేమ్ కుమార్,మురళి, గణేష్,రోహిత్ పాల్గొన్నారు

జిల్లాలో పోడు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క.

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 27(విజన్ ఆంధ్ర) కొమురం భీం అసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం సుర్ధాపూర్ గ్రామానికి చెందిన గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న పోడు భూములోకి అటవీ అధికారులు వెళ్లనివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని గ్రామస్తులు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కకు విన్నవించారు. ఈ నేపథ్యంలో సోమవారం సుగుణక్క పోడు భూములను ప్రత్యక్షంగా సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోడు రైతులు మాట్లాడుతూ, ఇప్పటికే పోడు భూముల్లో విత్తనాలు వేశామని, ఇప్పుడు ఎరువులు వేయడానికి భూముల్లోకి వెళ్తే అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా భూముల చుట్టూ కందకాలు తవ్వించడం వల్ల సాగు పనులు పూర్తిగా నిలిచిపోయాయని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సుగుణక్కకు వివరించారు. రైతుల సమస్యలను విన్న సుగుణక్క మాట్లాడుతూ.. జిల్లాలో ఆదివాసీ గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్య తీవ్రంగా ఉందన్నారు. తరతరాలుగా సాగు చేస్తున్న భూముల విషయంలో గిరిజనులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని పేర్కొన్నారు. సుర్ధాపూర్ గ్రామ పోడు రైతుల సమస్యను రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి,గిరిజన రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని సుగుణక్క హామీ ఇచ్చారు. అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి గిరిజన రైతుల సాగుకు ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ సుజాయిత్ ఖాన్ బోలపటార్ సర్పంచ్ రాథోడ్ మారుతీ, అయూబ్, మహమ్మద్,ఉప్పుల శ్రీనివాస్,గూర్నూలే శంకర్, దొడ్డాజీ, పాలకుర్తి శ్రీనివాస్, మహమ్మద్, శైలని జిలాని, మహబూబ్, శంకర్, నాన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ అర్బన్ జాయింట్ సెక్రటరీ గాండ్ల రమేష్ పటేల్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు

–ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూల హామీ

–తోటి ఉద్యోగుల విశ్వాసానికి ధన్యవాదాలు తెలిపిన రమేష్ పటేల్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై–27(విజన్ ఆంధ్ర) టీఎన్‌జీవోస్ పెద్దపల్లి అర్బన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన గాండ్ల రమేష్ పటేల్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గాండ్ల రమేష్ పటేల్ తనను అర్బన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్న తోటి ఉద్యోగులకు, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు బొంకూరు శంకర్, నాయకులు సందీప్ రెడ్డి, అర్బన్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, అలాగే తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, ఉద్యోగుల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని రమేష్ పటేల్ స్పష్టం చేశారు.

వంగూరులో ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి కార్యాలయాల ఏర్పాటుకు స్థల పరిశీలన,

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి తహసీల్దార్ కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 26వంగూరు మండల ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలను ఒకేచోట అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రతిపాదిత ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం వంగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఖాళీగా ఉన్న సుమారు ఏడున్నర ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత స్థల విస్తీర్ణం, సరిహద్దులు, ప్రభుత్వ భూమి అందుబాటు, భవిష్యత్ విస్తరణకు ఉన్న అవకాశాలు, రాకపోకలకు అనువైన మార్గాలు, మౌలిక వసతుల కల్పనకు ఉన్న సౌకర్యాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ప్రతిపాదిత ప్రాంగణంలో రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, విద్యుత్, వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం తదితర ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఒకే చోట ఏర్పాటు చేసే అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి కార్యాలయాల ఏర్పాటుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన సర్వే నంబర్లు, విస్తీర్ణం, యాజమాన్య హక్కులు, భౌగోళిక పరిస్థితులు, మౌలిక వసతులు, ఇతర సాంకేతిక అంశాలతో కూడిన సమగ్ర నివేదికలను సిద్ధం చేసి వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నివేదికలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పూర్తి వివరాలను పొందుపరచాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాల ఏర్పాటు ద్వారా ప్రజలు వివిధ శాఖల కార్యాలయాల కోసం వేర్వేరు ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని, ఒకే ప్రాంగణంలో అన్ని ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రజల సమయం, సమయం ఆదా కావడంతో పాటు పరిపాలన మరింత సమర్థవంతంగా మారుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజా పరిపాలనను గ్రామీణ ప్రాంతాలకు మరింత చేరువ చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంలో భాగంగానే ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి కార్యాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అన్ని శాఖల కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగవంతంగా, సులభంగా అందుతాయని అన్నారు. వంగూరు మండలంలో ఇందుకు అనువైన ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండటం సంతోషకరమని, అవసరమైన ప్రతిపాదనలను త్వరితగతిన రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి నిర్మాణ పనులు ప్రారంభించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి కార్యాలయం పూర్తయితే మండల ప్రజలకు ఆధునిక పరిపాలనా సేవలు మరింత చేరువవుతాయని, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం పెరిగి ప్రజలకు మెరుగైన సేవలుఅందేఅవకాశముందని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు తాహసిల్దార్ మోహన్ రెవెన్యూ శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణాలలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యులను చేయాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 27,(విజన్ ఆంధ్ర)భూగర్భ జల నీటిమట్టాన్ని పెంపొందించే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలను స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం తో కలిసి ఎల్ నినో ప్రభావం, ఫారం పాండ్, సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణాలు, వారికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు, విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ అంశాలపై సెర్ప్ ఎ పి ఎం లు, సామాజిక సమన్వయకర్తలతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్ నినో ప్రభావం కారణంగా లోటు వర్షపాతం ఉందని, కరువును ఎదుర్కోవాలంటే ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలో ఇంకిపోయేలా ఇంకుడు గుంతలు, ఫారం పాండ్, సామాజిక ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలను వి బి జి రామ్ జి పథకం క్రింద యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని, స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేసి ఎక్కువమంది కూలీలు పనులకు వచ్చేలా దిష్టి సారించాలని తెలిపారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని, కూరగాయల సాగు, పప్పుధాన్యాలు పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆగస్టు 15వ తేదీలోగా జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో చదివే విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు అందించాలని, నిర్లక్ష్యం చేసే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి వి. ఓ. క్రింద 15 సంఘాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, నూతన సభ్యులను చేర్పించి నూతన సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విత్తనమేళాను సందర్శించి విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. లోటు వర్షపాతం వల్ల రైతులకు వరికి బదులు ఆరుతడి పంటలు, కూరగాయల సాగు, పప్పుధాన్యాల సాగు చేసేలా రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు వివరించాలని తెలిపారు. వరి సాగు చేసి నష్టపోయే బదులు పప్పు ధాన్యాల పంటలు సాగు ద్వారా రైతులకు అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్, మండల వ్యవసాయ అధికారి మిలింద్, సెర్ప్ ఎ పి ఎం లు, సి సి లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టును సంరక్షించడమే భావితరాలకు భద్రత

మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత,మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి

సూర్యాపేట జూలై 27:(విజన్ ఆంధ్ర)వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణపై యువతలో అవగాహన పెంపొందించడం ద్వారానే జల భద్రత సాధ్యమవుతుందని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత,మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి లు అన్నారు. జాతీయ జల మిషన్, స్వచ్ఛ సర్వేక్షణ్ 2025–26 కార్యక్రమాల్లో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "క్యాచ్ ది రైన్ " వేర్ ఇట్ ఫాల్స్, వెన్ ఇట్ ఫాల్స్" అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక రాయన్‌గూడెంలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో వ్యాసరచన, పోస్టర్ ప్రదర్శన, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నివేదిత,హన్మంత రెడ్డి లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నీటి సంరక్షణ అవసరాన్ని వివరించారు. వర్షపు నీటిని సేకరించి భూగర్భ జలాలను పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రతను కల్పించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో, ప్రతి విద్యాసంస్థలో, ప్రతి కార్యాలయంలో వర్షపు నీటి సేకరణ వ్యవస్థలను ఏర్పాటు చేయడం కాలానుగుణ అవసరమని తెలిపారు. విద్యార్థుల్లో నీటి సంరక్షణపై చైతన్యం పెంపొందించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని వారు పేర్కొన్నారు. నీటి వృథాను నివారించడం, వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో జాతీయ జల మిషన్ "జల ప్రతిజ్ఞ" చేయించి, నీటి వనరుల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన నీటి సంరక్షణ అంశాలపై పోస్టర్లు, వ్యాసాలు, అవగాహన కల్పించే ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌ను పరిశీలించిన ముఖ్య అతిథులు వారి సృజనాత్మకతను అభినందించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేసి సత్కరించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. ఆడెపు రమేష్ అధ్యక్షత వహించగా, వైస్ ప్రిన్సిపల్ డా. జి. నీలమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. నవీన్ కుమార్, చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శివప్రసాద్, వార్డు అధికారి నరేష్, అధ్యాపకులు, మున్సిపల్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు.. ప్రజావాణి దరఖాస్తులు 98 జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..

సూర్యాపేట జూలై 27:(విజన్ ఆంధ్ర)ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 60 దరఖాస్తులు, డిడబ్ల్యుఓ 11,డిపిఓ 6, డి ఏం అండ్ హెచ్ ఓ 5, మిగిలిన 16 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఎ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్వో వెంకటరమణ, సిపిఓ కిషన్, డిఇఓ అశోక్ జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ

సన్నాహక సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ సూచనలు..

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 27(విజన్ ఆంధ్ర) కోమరం భీం ఆసిఫాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు నిర్వహించనున్న ఐదు రోజుల విషయాల వారీ శిక్షణ కార్యక్రమానికి సంబంధించి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ అధ్యక్షతన సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే ఉపాధ్యాయులు నిరంతరం తమ బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే విషయాల వారీగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారుశిక్షణ కార్యక్రమం మొదటి విడత (ఫస్ట్ స్పెల్) జూలై 28 (మంగళవారం) నుంచి జిల్లా కేంద్రంలోని లిలిగిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు)లిలిలో ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ విడతలో తెలుగు, హిందీ, ఇంగ్లీష్, బయోసైన్స్ సబ్జెక్టుల ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారుశిక్షణలో బోధనా విధానాలు, విద్యార్థి కేంద్రిత అభ్యాస పద్ధతులు, పాఠ్యాంశాల సమర్థవంతమైన బోధన, అభ్యాస ఫలితాల సాధన వంటి అంశాలపై నిపుణులచే శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సంబంధిత ఉపాధ్యాయులు నిర్ణీత సమయానికి హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ సూచించారుఈ సన్నాహక సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు,పి ఏం ఆర్ సి ఏ సి ఏం ఓ పూర్మా ఉద్దవ్, జిల్లా క్రీడాల అధికారి మాడావి శేఖు ప్రధానోపాధ్యాయులు, శిక్షణ సమన్వయకర్తలు పాల్గొని ఏర్పాట్లపై చర్చించారు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

–కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై–27(విజన్ ఆంధ్ర)అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ బి. శ్రీరాముల తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగుండం నగరానికి చెందిన సాదు సత్తెమ్మ తనకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల గోదావరిఖనిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాసు చేసుకోగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీకి చెందిన జి.మల్లేశం హన్మండ్లపల్లి గ్రామం సర్వే నెంబర్ 77ఇ లో 2 ఎకరాలు 28 గుంటల భూమి తాతల నుంచి వస్తుందని దాని వారసత్వ హక్కు దారులకు పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ సుల్తానాబాద్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు మండలం బుర్హాన్ మియాపేట గ్రామానికి చెందిన గౌర వెంకటయ్య మోసపూరితంగా తన కొడుకు పేరున తదనంతరం భార్య పేరును మార్పిడి చేసుకున్న ఇంటిని మళ్లీ తనపై మార్పిడి చేయాలని నాపై భౌతిక దాడికి పాల్పడే ఇంటి నుంచి వెళ్ళకూడదు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావాణి' దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, జులై 27 విజన్ ఆంధ్ర ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 250 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కట్ట పోచమ్మ బోనాల జాతర

తొలి బోనం సమర్పించిన జోగిని నిషా క్రాంతి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 26,(విజన్ ఆంధ్ర) మంచిర్యాల హమాలివాడలోని కట్ట పోచమ్మ బోనాల జాతర ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. హమాలివాడ హనుమాన్–సాయిబాబా ఆలయం నుంచి ప్రత్యేక పూజలు అనంతరం హైదరాబాద్ నుంచి విచ్చేసిన జోగిని నిషా క్రాంతి ఆధ్వర్యంలో బోనాల జాతర ప్రారంభమైంది. నల్ల కోటమ్మ–లక్ష్మయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోనాల జాతర 56వ డివిజన్ కార్పొరేటర్ నల్ల శంకర్ నివాస గృహం వరకు కనుల పండువగా సాగింది. అనంతరం నల్ల శంకర్ నివాస గృహంలో జోగిని నిషా క్రాంతి బంగారు బోనం ను అందంగా అలంకరించి పూజలు చేసి బంగారు బోనంతో కట్ట పోచమ్మ ఆలయం వరకు శోభాయాత్రగా బయలుదేరింది. ఈ సందర్భంగా డప్పుల చప్పుళ్ళు, పోతరాజుల విన్యాసాల మధ్య బంగారం బోనం తలపై ఎత్తుకొని జోగిని నిషా క్రాంతి నృత్యాలు చేస్తూ స్థానిక మహిళల ఎత్తుకున్న బోనాలతో సహా కట్ట పోచమ్మ ఆలయం వరకు వెళ్ళింది. ఆలయంలో అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. బోనాల జాతరకు ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ హాజరుకాగా ఆలయంలో బోనాలు సమర్పించిన అనంతరం పూజల్లో పాల్గొన్నారు. బోనాల జాతరలో స్థానిక భక్తులు పెద్ద ఎత్తున తరలిరాగా జాతర దాదాపు మూడు గంటలపాటు ఘనంగా సాగింది. జోగిని నిషా క్రాంతి సాంప్రదాయ బోనం నృత్యం తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచారు. యూట్యూబ్ కళాకారులు హాజరై ఆటపాటలకు చిందేశారు. బోనాల అనంతరం 56వ డివిజన్ కార్పొరేటర్ నల్ల శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు బోనాల జాతరలో పాల్గొని పోచమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు. మేయర్ ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, కార్పొరేటర్లు తూముల నరేష్, కంకణాల రోజా శ్యాంసుందర్, పెంట రజిత, సుధమల్ల హరికృష్ణ, వేములపల్లి సంజీవ్, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా రైతు వేదికలో ఘనంగా ప్రారంభమైన విత్తన మేళా

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలి

ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

ధరూరు జూలై 27 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం విత్తన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి రైతులకు మొక్కజొన్న విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ,రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా జిల్లాలోని 13 మండలాల రైతు వేదికల్లో విత్తన మేళా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో రైతులు సంప్రదాయ సాగు విధానాలకు బదులుగా పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం వర్షపాతం ఆశించిన స్థాయిలో లేకపోవడం,ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గిపోవడంతో సాగునీటి లభ్యత పరిమితంగా ఉండే అవకాశం ఉందన్నారు.అందువల్ల అధిక నీటి అవసరమున్న వరి సాగును వీలైనంత మేర తగ్గించి,తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. వరికి బదులుగా కంది,పెసర,మినుము, శనగ,జొన్న, సజ్జ,మొక్కజొన్న, వేరుశెనగ,నువ్వులు, వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు

సూచించారు.ఈ పంటల సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు, గిట్టుబాటు ధరలు లభించి రైతులు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రైతులు పండ్ల తోటలు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యత ఇస్తే అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.ప్రభుత్వం ఉద్యాన పంటలకు అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకుని సాగు విస్తీర్ణాన్ని పెంచి లాభదాయక వ్యవసాయం వైపు అడుగులు వేయాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ శాస్త్రీయ సాగు విధానాలను అవలంబించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విత్తనాలు,సాంకేతిక సేవలు, పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలన్నారు. పశువులకు తాగునీరు, మేత కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. చెరువులు, కుంటలు, కాలువలను సంరక్షించి వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు.గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప మాట్లాడుతూ,వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు దీర్ఘకాలిక రకాల కంటే స్వల్పకాలిక, ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ శాఖ సాంకేతిక సూచనలను పాటించాలని సూచించారు.జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ,పండ్ల తోటలు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని,ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు,ధరూరు సర్పంచ్ డి.ఆర్ విజయ్,ఏడీఏ, ఎంఏఓలు,ఏఈఓలు,ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

- విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత పెంపునకు రోబోటిక్స్ అవసరం
- ప్రధానోపాధ్యాయుల పాత్రే విద్యా ప్రమాణాల పెంపునకు కీలకం
- ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ టీచర్స్ ట్రైనింగ్‌ను సందర్శించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై–27(విజన్ ఆంధ్ర)ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలంటే ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఆధునిక బోధనా విధానాలతో పాటు–సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల (అమర్‌నగర్)లో రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల సమగ్ర సేవా శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన "రోబోటిక్స్ ఇన్ అకాడమిక్" కార్యక్రమంలో పాల్గొని శిక్షణను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధానోపాధ్యాయులు విద్యా నాయకత్వం, విద్యార్థుల అభ్యసన ఫలితాల మెరుగుదల, డిజిటల్ లిటరసీ, కృత్రిమ మేధస్సు (ఏఐ), వినూత్న బోధనా పద్ధతులపై అవగాహన

పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలు చేసి విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను పెంచాలని తెలిపారు.విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు రోబోటిక్స్, ఏఐ వంటి ఆధునిక సాంకేతిక అంశాలను బోధనలో భాగం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రతి శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాల అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు.శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, వనరుల వ్యక్తులు, మండల విద్యాధికారులు, శిక్షణలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. మాధవి, షేక్,విద్యాశాఖ అధికారులు, ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ టీచర్స్ ట్రైనింగ్ ప్రతినిధులు, మాస్టర్ ట్రైనర్లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 31న జనగామ జిల్లాకు తీన్మార్ మల్లన్న రాక

జనగామ, జూలై27(విజన్ ఆంధ్ర):ఈ నెల 31న జనగామ జిల్లాకు తీన్మార్ మల్లన్న వస్తున్నారు అనితెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం ముదిరాజ్ తెలిపారు. సోమవారం జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ కర్నల్ మాచర్ల బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ బడుగు బలహీనతల వర్గాల ఆశాజ్యోతి తీన్మార్ మల్లన్న ఈ నెల 31న జనగామ జిల్లా కు రావడం జరుగుతుందన్నారు.కావున పార్టీ కార్యకర్తలు ఒక సైనికుడిల పనిచేస్తూ ఈ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గడ్డం కృష్ణ ,జిల్లా ఉపాధ్యక్షులు రేణుగుంట్ల మురళి,జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ సీసా శ్రీధర్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్ , జిల్లా కార్యదర్శి మంద దిలీప్ ,టి ఆర్ వి ఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు వెంపటి అజయ్, మహిళా అధ్యక్షురాలు దండు రాణి , మైనారిటీ అధ్యక్షులు యాకుబ్ పాషా, జిల్లా నాయకులు మహమ్మద్ అంజద్ పాషా జిల్లా కార్యదర్శి వరకుప్పల గంగరాజు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం బ్యూరో, జూలై 28(విజన్ ఆంధ్ర)జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యాధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆయన అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.తనిఖీలో భాగంగా ఆసుపత్రిలోని వార్డులు, పారిశుద్ధ్య నిర్వహణ, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ, వార్డులు, మరుగుదొడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారుఅనంతరం వైద్యాధికారులతో సమావేశమై రోజువారీ ఓపీ వివరాలు, రోగుల సంఖ్య, గత పది రోజులుగా నమోదైన జ్వర కేసులపై ఆరా తీశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున జ్వరాలపై ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహరించాలని, జ్వర లక్షణాలతో వచ్చే ప్రతి రోగికి అవసరమైన పరీక్షలు నిర్వహించి వెంటనే చికిత్స అందించాలని సూచించారు. గ్రామాల్లో సీజనల్

వ్యాధుల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.రక్త పరీక్షల విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ మలేరియా, డెంగ్యూ, హెచ్ఐవీ నిర్ధారణకు అవసరమైన టెస్టింగ్ కిట్ల లభ్యత, ప్రయోగశాలలో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను పరిశీలించారు. అవసరమైన పరీక్షా సామగ్రి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.తదుపరి సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి వైద్యులు, సిబ్బంది విధుల్లో ఉన్నారా అనే విషయాన్ని పరిశీలించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు.మందుల నిల్వ గదిని సందర్శించి అందుబాటులో ఉన్న మందులు, వాటి గడువు తేదీలు, అవసరమైన ఔషధాల లభ్యతను పరిశీలించారు. మందుల కొరత తలెత్తకుండా ముందుగానే ఇండెంట్లు పంపించి తగిన నిల్వలు ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పాము కాటుకు గురైన బాధితులకు అవసరమైన యాంటీ స్నేక్ వెనం ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయా అని కూడా పరిశీలించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆయుష్ క్లినిక్‌ను సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలు, ఔషధాల నిల్వలను పరిశీలించారు. ప్రజలకు ఆయుష్ వైద్య సేవలను కూడా సమర్థవంతంగా అందించాలని సూచించారు.తనిఖీ అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది స్పందనపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం పెరిగేలా ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు, అవసరమైన మందులు, పరీక్షా సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఈ తనిఖీలో లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, వైద్యులు, వైద్య సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గిన్నిస్ రికార్డు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ రాజర్షి షా అభినందనలు

ఆదిలాబాద్, జూలై 27 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నిర్వహించిన అంతర్జాతీయ పోటీలలో పాల్గొని, ప్రతిష్టాత్మక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన ఆదిలాబాద్ గ్రామీణ మండలం బంగారుగూడ మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల) విద్యార్థులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.టైక్వాండో విభాగంలో రికార్డు సాధించిన 9వ తరగతి విద్యార్థిని చైత్ర, కూచిపూడి నృత్య విభాగంలో రికార్డు నెలకొల్పిన ఇంటర్మీడియట్ విద్యార్థిని సంజనలకు సంబంధించిన గిన్నిస్ రికార్డు పురస్కారాలను కలెక్టర్ వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలు, ఆకాంక్షలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు వారికి తగిన సూచనలు, మార్గదర్శనం అందించారు. చిన్న వయస్సులోనే ప్రతిభ చాటి జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తెచ్చిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను కలెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, బరంపూర్ జడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ప్రత్యూష, టైక్వాండో శిక్షకులు జి. ప్రవీణ్, ఉపాధ్యాయుడు చిందం ఆశన్నతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు మంజుల, నితిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన ప్రతి వినతికి సకాలంలో పరిష్కారం చూపాలి

ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేదు.. అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

కొత్తగూడెం బ్యూరో, జూలై 28(విజన్ ఆంధ్ర): ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేసే విశ్వసనీయ వేదిక అని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్దేశిత గడువులో పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించారు. తక్షణమే పరిష్కరించగల

సమస్యలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, మిగిలిన వినతులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని పేర్కొన్న కలెక్టర్, ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి వినతిపై అధికారులు క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించి ఫలితాలు కనిపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రజలు తమ వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలు సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ వెంకటరమణారెడ్డి

అయిజ జులై 27 (విజన్ ఆంధ్ర)రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని గద్వాల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణారెడ్డి హెచ్చరించారు. సోమవారం అయిజ పట్టణంలోని (రాయచూరు రోడ్డు) ఉత్తనూర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మార్గంలో వెళ్తున్న అన్ని వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల్లో ఏ వస్తువులు తీసుకెళ్తున్నారు, ఎక్కడికి వెళ్తున్నారు, తదితర వివరాల తెలుసుకొని అందుకు సంబంధించిన పర్మిట్ పత్రాలు పరిశీలించారు. అలాగే వాహనాలకు సంబంధించిన ఆర్సీ, ఇన్సూరెన్స్, పర్మిట్ల తోపాటు డ్రైవింగ్ లైసెన్స్ ను పరిశీలించారు. నిషేధిత వస్తువులు రవాణా చేయరాదని హెచ్చరించారు. వాహనానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలు వాహనంలో ఉండాలని సూచించారు. పత్రాలు సరిగా లేని నాలుగు వాహనాలకు ఫైన్ విధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది నరసన్న గౌడ్ పాల్గొన్నారు.

భీంసరి దళితుడి హత్య కేసు.. మాజీ సర్పంచ్‌ను కఠినంగా శిక్షించాలి వామపక్ష నాయకుల డిమాండ్

అదిలాబాద్, జూలై 27 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ రూరల్ మండలంలోని భీంసరి గ్రామానికి చెందిన దళితుడిని దారుణంగా హత్య చేసిన మాజీ సర్పంచ్ మయూర్ చంద్రను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని వామపక్ష నాయకులు తీవ్రస్థాయిలో డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకట్ నారాయణ, ప్రజాసంఘాల నాయకులు అన్నమొల్ల కిరణ్, ఆర్. మంజుల, ఆర్. సురేందర్ రెడ్డి, కే. ఆశన్నలతో కలసి శుక్రవారం భీంసరి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మృతుడి భార్య, కుమారుడిని పరామర్శించి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.బాధితుడు మాజీ సర్పంచ్ ఇంటికి వెళ్లిన సమయంలో తీవ్ర ఆగ్రహానికి గురైన మయూర్ చంద్ర, ఇనుప రాడ్డుతో ఆయనపై విపరీతంగా దాడికి పాల్పడ్డాడని బాధిత కుటుంబ సభ్యులు నాయకులకు వివరించారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లిన బాధితుడిని రిమ్స్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. తమ తండ్రి పేదవాడు, దళితుడు కావడంతోనే అగ్రకులస్తుడైన మయూర్ చంద్ర ఈ దారుణానికి ఒడిగట్టాడని, నిందితుడు రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తి కావడంతో తమకు న్యాయం చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని మృతుడి కుమారుడు నాయకుల వద్ద కన్నీటిపర్యంతమయ్యాడు. స్థానిక ఎమ్మెల్యే కుమారుడు సైతం తమకు ఫోన్ చేసి నిందితుడి పక్షాన మాట్లాడారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వామపక్ష నాయకులు స్పందిస్తూ, నిందితుడు బీజేపీ నాయకుడు కావడంతో కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. చట్టం ముందు అందరూ సమానమే అనే నమ్మకాన్ని పేదలకు కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఘటన జరిగి ఇన్ని రోజులవుతున్నా స్థానిక ఎమ్మెల్యే కానీ, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కానీ బాధిత కుటుంబాన్ని పరామర్శించకపోవడం దళిత వర్గాలపై వారికున్న వివక్షకు నిదర్శనమని విమర్శించారు. అత్యంత నిరుపేద దళిత కుటుంబానికి చెందిన ఈ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు, జీవనోపాధి కోసం మూడు ఎకరాల సాగుభూమిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా బాధిత కుటుంబానికి దక్కాల్సిన పరిహారాన్ని అందించి, నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు. లేనిపక్షంలో బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా చేపడతామని నాయకులు హెచ్చరించారు.

పథకం ప్రకారం మహిళా హత్య నిందితుల అరెస్ట్ ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట, జూలై 27 (విజన్ ఆంధ్ర) నగల కోసం ఒక మహిళను పథకం ప్రకారం హత్య చేశారని నిందితుల ను సోమవారం అరెస్ట్ చేశా మని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిం చారు. మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాదవ రావుపల్లి గ్రామానికి చెంది న గొయికల శాంతమ్మ (45) అదృశ్యమైనట్లు ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల15న మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. దర్యాప్తులో భాగంగా మృతురాలి వద్ద ఉన్న బంగారు నగలను దోచుకోవాలనే ఉద్దేశంతో ఎ 1 జోగు రాజు, ఎ 2 బదుగుల భాస్కర్, ముందుగానే పథకం రచించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ఈ నెల12న శాంతమ్మను ఫోన్ ద్వారా మద్దూర్‌కు రప్పించి, మోటార్ సైకిల్‌పై జాజాపూర్ చెరువు సమీ పంలోని చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి, మద్యం సేవించిన అనంతరం ఆమెతో శారీర కంగా కలిసి, చున్నీతో గొంతు బిగించి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైందనీ తెలిపారు. హత్య అనంతరం మృతు రాలి వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలు, సెల్ ఫోన్, పర్సు, ఆధార్ కార్డు ను తీసుకుని, ఆధారాలను నాశనం చేసే ఉద్దేశంతో వాటిని బోరు కేసింగ్‌లో పడవేశారు. అనంతరం బంగారు నగలను నారా యణపేటలో విక్రయించి వచ్చిన నగదును ఇద్దరూ పంచుకున్నట్లు నిందితులు ఒప్పుకున్నారని ఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద నుంచి ఒక తులం బంగారు ఆభరణాలు (కమ్మలు, మ్యాట్నీలు, పుస్తెల గుండ్లు), 50 తులాల వెండి ఆభరణాలు (కడియాలు, పట్టీలు), రూ. 50,000 నగదు, నేరానికి ఉపయో గించిన రెండు మోటార్ సైకిళ్లు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే దొంగిలించిన బంగారు నగలను కొను గోలు చేసిన జాజాపూర్ గ్రామానికి చెందిన కృష్ణ ఎ 3ను కూడా అరెస్ట్ చేసి, ముగ్గురు నిందితులను న్యాయస్థానంలో హాజరు పర్చి రిమాండ్‌కు తరలించి నట్లు తెలిపారు. ఈ కేసును డీఎస్పీ ఎన్. లింగయ్య పర్యవేక్షణలో అత్యంత సమర్థవంతంగా ఛేదించిన కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్ఐ బి. శ్రీనివాసులు, ఏఎస్ఐ బాలయ్య, హెడ్ కానిస్టేబుళ్లు పెంటయ్య, గోపాల్, బి. రాజు, పోలీసు కానిస్టేబుళ్లు పుల్చా నాయక్, నాగమల్లయ్య, పరందాములు, సీసీఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూజిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. నేరాలను అరికట్ట డంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమా నాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

ప్రపంచ సాంకేతిక అనుసంధానంతోనే ఐటీ అభివృద్ధి జీఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా గ్లోబల్ కనెక్ట్ సర్వీస్ సమ్మిట్

యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలే లక్ష్యం పటేల్ జెన్ జీ యాప్ వెబ్‌సైట్ ప్రారంభం

విజన్ ఆంధ్ర(27) హైదరాబాద్‌కొండాపూర్‌లోని శుభం గ్రాండ్‌లో గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో, గ్లోబల్ కనెక్ట్ సర్వీస్ సమ్మిట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రి ఎం.ఎం. పల్లంరాజు, గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఫౌండింగ్ మెంబర్, గ్లోబల్ కనెక్ట్ చైర్ సంగాని రజనీకాంత్, జీఎంఏ అధ్యక్షుడు దామెర వంశీ, మాజీ ఫౌండింగ్ చైర్మన్ అండపల్లి ప్రవీణ్, ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ రుద్ర సంతోష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎం.ఎం. పల్లంరాజు మాట్లాడుతూ. సమాజ అభివృద్ధికి ఐక్యతే ప్రధాన బలమని, మున్నూరు కాపులు ఐకమత్యంగా ఉంటేనే అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించ గలరని అన్నారు, గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులను ఒకే వేదికపైకి తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని సంగాని రజనీకాంత్ తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ సమాజానికి సేవాభావంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా యువతకు ఉద్యోగ, ఉపాధి, నాయకత్వ అవకాశాలను కల్పించే లక్ష్యంతో రూపొందించిన పటేల్ జెన్ జీ యాప్, వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ రుద్ర సంతోష్ కుమార్ మాట్లాడుతూ, యువతకు ఉపాధి అవకాశాలతో పాటు రాజకీయ, సామాజిక రంగాల్లో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు, తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ. ఐక్యత లోపించడమే రాజకీయ రంగంలో వెనుకబడటానికి ప్రధాన కారణమని. తమ సంస్థల్లో ఉద్యోగాల కల్పనలో మున్నూరుకాపు యువతకు ప్రాధాన్యత ఇస్తామని పలువురు పారిశ్రామిక వేత్తలు వెల్లడించారు, ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధస్సు (ఆ×) రంగంలో ఉన్న అవకాశాలపై పలువురు ఐటీ నిపుణులు అవగాహన కల్పించారు, ఈ సమ్మిట్ ద్వారా గ్లోబల్ స్థాయిలో అనుసంధానం ఏర్పడి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తరించ నున్నాయని ఐటీ ప్రొఫెషనల్స్, గ్రాడ్యుయేట్లు హర్షం వ్యక్తం చేశారు, కార్యక్రమంలో గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ మాజీ ఫౌండింగ్ మెంబర్ పవన్ పటేల్, టీఎంకేజేఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తూడి జనార్దన్ పటేల్, గౌరవ సలహాదారు ఎర్ర యోగేశ్వర్ రావు, సీనియర్ జర్నలిస్ట్, కవి, గాయకుడు గజ్జల శ్రీనివాస్, సిరిగిరి విక్రమ్, యాళ్ల వరప్రసాద్, పోతిరెడ్డి సందీప్, సాధుల వర్షిత్, పెరిక రమేష్, వాసాల వెంకన్న, వామన్ పటేల్, మనం ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.ఎస్. కుమార్, పలువురు ఐటీ కంపెనీల యజమానులు, ఐటీ ప్రొఫెషనల్స్, గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు

ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ భూసేకరణకు నిధుల మంజూరు.. కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

ఆదిలాబాద్, జూలై 27 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఎదుట నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... ఎయిర్ పోర్ట్ భూసేకరణ కోసం రూ. 2278.14 కోట్ల నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రచారాన్ని ఇంద్రవెల్లి నుంచే ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని కొనియాడారు. జిల్లా అభివృద్ధి పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ నిధుల కేటాయింపే నిదర్శనమని, కేంద్ర మంత్రులను సైతం ఒప్పించి ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు వేగవంతమయ్యేలా సీఎం చొరవ తీసుకున్నారని స్పష్టం చేశారు. మాజీ ఎంపీ సోయం బాపు రావు మాట్లాడుతూ... తాను ఎంపీగా ఉన్న సమయంలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం, ఆదిలాబాద్–ఆర్మూర్ రైల్వే లైన్ సాధన కోసం పార్లమెంట్ వేదికగా గళం విప్పానని గుర్తుచేశారు. తన హయాంలోనే ఆర్.ఓ.బి పనులకు సంబంధించి తుది స్థల సర్వే పూర్తయిందని తెలిపారు. జిల్లా వాసుల కలల ప్రాజెక్ట్ అయిన ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి భూసేకరణ నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, మాజీ డిసిసి ప్రెసిడెంట్ సాజిద్ ఖాన్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖిజార్ పాషా, జిల్లా జనరల్ సెక్రెటరీ గౌలి సంజీవ్ కుమార్, బెజ్జంకి అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, మైనారిటీ విభాగం చైర్మన్ సయ్యద్ షాహిద్ అలీతో పాటు పలువురు మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలు ప్రజావాణి ద్వారనే పరిష్కారం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 27,(విజన్ ఆంధ్ర)ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూరు మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన ఆమూర్ల కృష్ణ తనకు ఆర్థిక స్తోమత లేదని, తన పిల్లలకు జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండల కేంద్రానికి చెందిన గాండ్ల మల్లేష్, గాండ్ల తిరుపతి తమ తాతల నుండి వస్తున్న భూమిని కొందరు అక్రమంగా పట్టా చేయించుకున్నారని, ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి దొంగ పట్టాను రద్దుచేసి తమ పేరిట పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సురిమిల్ల పెద్దయ్య తన పేరిట గ్రామ శివారులో ఉన్న భూమి విస్తీర్ణం ఆన్ లైన్ లో తక్కువగా నమోదు అయిందని, వివరాలను పరిశీలించి సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన కె.కృష్ణవేణి తాను గురుకుల పాఠశాలలలో హెల్త్ సూపర్వైజర్ గా పనిచేస్తున్నానని, ఈ సంవత్సరం ఆటో రెన్యువల్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముత్తినేని రాజేశం ప్రమాదంలో గాయపడి వెన్నుపూస దెబ్బతిందని, తనకు బండి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన బానోత్ రాజు తాను దివ్యాంగుడిని అని, తనకు తెలియకుండా తన భూమిని నకిలీ పత్రాల ఆధారంగా అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతానికి చెందిన రవికుమార్ తాను, తన భార్య దివ్యాంగులమని, నిరుపేద అయిన తమకు రెండు పడక గదుల ఇల్లు ఇప్పించి అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన దుమల్ల అరుణ్ కుమార్ తన తండ్రి గ్రామ రెవెన్యూ సహాయకుడిగా విధులు నిర్వహిస్తూ మరణించారని, కారుణ్య నియామకం క్రింద తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూగప్పకు నివాళులు అర్పించిన పేట ముదిరాజ్ నాయకులు

నారాయణపేట , జూలై 27 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారా యణ చౌరస్తాలో సీనియర్ నాయకుడు సూగప్ప ముది రాజ్ చిత్రపటానికి నారాయ ణపేట పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం సూరప్ప అకాల మరణం చెందడం తో నారాయణపేట జిల్లా ముదిరాజ్ సంఘానికి తీరనిలోటని మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు క్రాంతి కుమార్ ముదిరాజ్ సంఘం నాయ కులు సరాఫ్ నాగరా జ్ ,కాకర్ల భీమయ్య లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం లో సూరప్ప నారాయణ పేట జిల్లా ముదిరాజ్ నాయకులకు చేశారు. అంతేకాకుండా ఆయన చేసిన సేవలను మర్చిపో లేని వారు అన్నారు. అనంతరం ఆయన సొంత గ్రామంలోని అంతక్రియలకు నారాయణపేట నుండి నాలుగు వాహనాలలో ముదిరాజ్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అంతక్రియలకు తరలి వెళ్లిన వారిలో కోనంగేరి హనుమంతు మిర్చి వెంకటయ్య మనోహర్ ప్రసాద్ గౌడ్ వకీల్ ప్రశాంత్ వకీల్ సంతోష్ కుమార్ లతోపాటు తదితరులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. టి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులుప్రజా సేవకు అంకితభా వంతో జీవించి, సామాజిక సేవలో తనదైన ముద్ర వేసిన సుగప్ప ముదిరాజ్ అంత్యక్రియల్లో బాపన్‌పల్లి సర్పంచ్, తెలంగాణ రక్షణ సేన నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జి గవి నోళ్ల శ్రీనివాస్ పాల్గొని ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గవి నోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సుగప్ప ముదిరాజ్ మరణం సమాజానికి తీరని లోటని, నిరుపేదల అభ్యు న్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షిం చారు. ఈ అంత్యక్రియల్లో మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముది రాజ్, అందె బాబయ్య, గౌని శ్రీనివాస్, కొండయ్య, గోనెల శ్రీనివాస్, ఉ లిగుం డం మహేష్, పల్లెబండ నర్సిములు తదితరులు పాల్గొని సుగప్ప ముదిరాజ్ కి ఘనంగా నివాళులు అర్పించారు.

గిరిజన బాలుర వసతి గృహ వార్డెన్ను సస్పెండ్ చేయాలి

ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 27,(విజన్ ఆంధ్ర)గిరిజన బాలుర వసతి గృహంలో విద్యార్థుల నుండి అక్రమంగా డబ్బులు వసూళ్ల కు పాల్పడిన వార్డెన్ పై శాఖ పరమైన చర్చలు తీసుకోనీ, వెంటనే సస్పెండ్ చేయాలని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు ఐక్య విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూడ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ లో గల గిరిజన బాలుర వసతి గృహం(పోస్ట్ మెట్రిక్) లో విద్యార్థుల వద్ద నుంచి అక్రమంగా స్కాలర్ షిప్ అప్లికేషన్ల పేరుతో అమాయకులైన విద్యార్థుల వద్ద నుంచి ఆరు వందల రూపాయలు వసూలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రజాపాలన పేరుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే, కేవలం ప్రభుత్వానికి మచ్చ తీసుకొచ్చే విదంగా కొంత మంది సొంత నిర్ణయాలు తీసుకుంటూ,సొంత ఎజెండాతో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారన్నారు. రెక్కతితే డొక్కాడని పరిస్థితి లో తమ పిల్లల బంగారు భవిష్యత్ కోసం ప్రభుత్వ వసతి గృహంలో ఉంచి చదివిస్తున్న తల్లితండ్రుల పిల్లల వద్ద నుంచి సంబంధిత వార్డెన్ కావాలని స్కాలర్ షిప్ అప్లికేషన్ పేరిట దురుద్దేశంతోనే 6 వందల రూపాయలు వసూలు చేయటం జరిగిందని, ఈ విషయం పై సంబంధిత జిల్లా శాఖ అధికారి కి ఫిర్యాదు చేయగా ఏ టి డబ్ల్యూ వో తో దర్యాప్తు చేయించి అక్రమ వసూళ్ల విషయాన్ని కావాలని ఇద్దరు అమాయక విద్యార్థులపై నెట్టడం జరిగిందన్నారు. తమరు ఈ విషయం పై సమగ్ర విచారణ జరిపించి, అక్రమ వసూల్లకు పాల్పడిన సంబంధిత హాస్టల్ వార్డెన్ ను వెంటనే సస్పెండ్ చేసి జిల్లాలో ఇలాంటి ఘటన మరోచోట జరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు సిహెచ్. శ్రీనివాస్, చేరాల వంశీ,బచ్చలి అభిరామ్,అవునూరి ప్రసాద్,అంకం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి

--కల్పలత సూపర్ బజార్ సొసైటీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ బ్యూరోచిఫ్ జులై 27(విజన్ ఆంధ్ర)హనుమకొండ నగరంలోని రంగంపేట వద్ద ఉన్న కల్పలత సూపర్ బజార్ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సోమవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. సందర్భంగా సూపర్ బజార్‌లో వినియోగదారులకు అందిస్తున్న సేవలు, సరుకుల లభ్యత, నిర్వహణ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ పనితీరును తనిఖీ చేసి, ఇంధన విక్రయాలు, నిర్వహణ, సిబ్బంది విధులు, రోజువారీ లావాదేవీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సూపర్ బజార్‌లోని టెక్స్‌టైల్స్ విభాగాన్ని పరిశీలించి, ముఖ్యంగా చేనేత వస్త్రాలు, చేనేత చీరలు తదితర ఉత్పత్తుల నాణ్యత, విక్రయాలు, నిల్వల వివరాలను తెలుసుకున్నారు. చేనేత ఉత్పత్తులకు ప్రజల్లో మరింత ఆదరణ పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం అక్కడే ఉన్న ప్రభుత్వ పాఠ్యపుస్తకాల పంపిణీ కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ సజావుగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సహకార సంఘ సభ్యుల సంఖ్య, సంఘ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, ఆదాయ వ్యయాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకొని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా సహకార సంఘాలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా సహకార అధికారి బి. మోహన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సంధ్యారాణి, ఆడిట్ అధికారి కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్షత,లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం గురించి అవగాహన కార్యక్రమాలతో పాటు చట్టం ఉల్లంగించిన వారి పై కఠిన చర్యలు హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 27 (విజన్ ఆంధ్ర)లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం (పీసీ & పి ఎన్ డి టి) జిల్లా స్థాయి అడ్వైసరీ కమిటీ సమావేశశీ ఈ రోజు హనుమకొండ కలెక్టర్ రేట్ లోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ రిపోర్ట్ ప్రకారం జిల్లాలో తగ్గుతున్న బాలికల నిష్పత్తి, స్కానింగ్ సెంటర్ ల పర్యవేక్షణ, డెకాయ్ ఆపరేషన్ ల నిర్వహణ గురించి చర్చించి సభ్యుల సలహాలు స్వీకరించడం జరిగింది. లింగ వివక్షత,లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం గురించి అవగాహన కార్యక్రమాలతో పాటు చట్టం ఉల్లంగించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎంహెచ్ఓ తెలియ చేశారు. గతంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న 3 స్కానింగ్ మిషన్ లను సీజ్ చేయడం జరిగిందని ఎక్కడైనా మొబైల్ స్కానింగ్ మిషన్ లు గాని, లింగ నిర్ధారణ చేస్తున్నారని ఖచ్చితమైన సమాచారం ఉంటే 6300030940 కు తెలియ చేయాలన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఖచ్చితమైన సమాచారం అందించే వారికి రూ. 50000/- ప్రోత్చహకంగా ఇవ్వడానికి నిర్ణయించడం జరిగిందని ఆయన తెలియ చేశారు. క్షేత్ర స్థాయి లో పని చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు అంగన్వాడీ టీచర్ లు అప్పటికే ఒకరు లేదా ఇద్దరు ఆడ పిల్లలను కలిగి ఉన్న వారికి అవగాహన కలిగించడమే కాకుండా వారి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించడం జరిగింది. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సి(ఎంటిపి చట్టం)ప్రకారం గుర్తింపు పొందిన ఆసుపత్రులలో ప్రత్యేక పరిస్తితులలో చట్టం నియమాలకు లోబడి గర్భ విచ్ఛిత్తికి అవకాశం ఉందని, అంతే కానీ పుట్ట బోయే బిడ్డ ఆడ పిల్ల అని తెలుసుకొని అబార్షన్ కు పాల్పడటం శిక్షార్హం అని మరి ముఖ్యంగా నాటు పద్ధతులు, స్వంత వైద్యశీ, అర్హత లేని వైద్యుల వద్ద కు వెళ్ళడం ద్వారా ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని వైద్యులు సూచించారు. ఈ సమావేశంలో జిఎంహెచ్ గైనకాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మి, పరకాల సిహెచ్సి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీ కృష్ణ, మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రజిత, గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, డాక్టర్ రూబీన, లక్ష్యం స్వచ్ఛంద సంస్థ సీఈవో శ్రీమతి తాళ్లూరి లత, డాన్ బోస్కోస్వచ్ఛంధ సంస్థ ఈ.రాజు, పి. శారద, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, హెల్త్ సూపర్ వైసర్ పద్మజ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

హంద్రికే జగలింగేశ్వర స్వామి ఆలయంలో పాదుకా పూజ, తులాభారం

నారాయణపేట , జూలై 27 (విజన్ ఆంధ్ర)గురు పౌర్ణమి సందర్భంగా ఈ నెల 29న కర్ణాటక రాష్ట్రంలోని కలబురగి జిల్లా, సెడం తాలూకా హంద్రికే గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ జగలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ వారసులు ఆనంద్ కుమార్ పూజారి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ లింగప్ప తాత పాదుకా పూజతో పాటు తులాభారం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నారాయణపేట పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి జగలింగేశ్వర స్వామి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పాదుకా పూజ, తులాభారం కార్యక్రమాలను తిలకించి తాత ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ నిత్యాన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

రైతు వేదికలో కిసాన్ విత్తన మేళా

రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు

అయిజ జూలై 27 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద కిసాన్ విత్తన మేళా లో భాగంగా వ్యవసాయ అధికారులు ఎంతో,ఏఈఓ లు రైతులకు స్వల్పకాలిక వర్షాధార పంటలు, కూరగాయల నాణ్యమైన విత్తనాలు, అలాగే పంట వైవిధ్యీకరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విత్తన విక్రేతలు, రైతులు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి

- కల్పలత సూపర్ బజార్ సొసైటీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ జిల్లా ప్రతినిధి జులై 27 (విజన్ ఆంధ్ర) : హనుమకొండ నగరంలోని రంగంపేట వద్ద ఉన్న కల్పలత సూపర్ బజార్ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సోమవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సూపర్ బజార్‌లో వినియోగదారులకు అందిస్తున్న సేవలు, సరుకుల లభ్యత, నిర్వహణ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ పనితీరును తనిఖీ చేసి, ఇంధన విక్రయాలు, నిర్వహణ, సిబ్బంది విధులు, రోజువారీ లావాదేవీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సూపర్ బజార్‌లోని టెక్స్‌టైల్స్ విభాగాన్ని పరిశీలించి, ముఖ్యంగా చేనేత వస్త్రాలు, చేనేత చీరలు తదితర ఉత్పత్తుల నాణ్యత, విక్రయాలు, నిల్వల వివరాలను తెలుసుకున్నారు. చేనేత ఉత్పత్తులకు ప్రజల్లో మరింత ఆదరణ పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం అక్కడే ఉన్న ప్రభుత్వ పాఠ్యపుస్తకాల పంపిణీ కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ సజావుగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సహకార సంఘ సభ్యుల సంఖ్య, సంఘ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, ఆదాయ వ్యయాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకొని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా సహకార సంఘాలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా సహకార అధికారి బి. మోహన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సంధ్యారాణి, ఆడిట్ అధికారి కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నీటి వనరులను సంరక్షించుకోవాలి..

- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి..

- పీఎం ఇంటర్నెషిప్ పథకంపై అవగాహన అవసరం

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూలై 27 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్లోని ఐడిఓసి సమావేశపు మందిరంలో సోమవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ సమన్వయ సమావేశం, మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో వాటర్, శానిటేషన్ మిషన్ సమీక్ష సమావేశం, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఇంటర్నె షిప్ పథకం గురించి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున ఉన్న నీటి వనరులను సంరక్షించుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆదేశించారు. పోలీస్, శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి బాలల సంరక్షణకు ముందుండాలన్నారు. ఈనెల 29న ఎంపీడీవోలు చైర్మన్ గా తమ మండలాల్లో ఎల్ నినో, జలసిరి, విబిజి రాంజీ, విద్య, తదితర అంశాలపై మండల ప్రజా పరిషత్ సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రధానమంత్రి ఇంటర్నె షిప్ పథకంపై నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు ఫలితంగా వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, శిక్షణ సమయంలో స్టైఫండ్, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పథకానికి సంబంధించిన గోడపత్రికలను పలువురు జిల్లా అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సమావేశాల్లో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పీ శంకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్, డిడబ్ల్యూఓ సునంద, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, మిషన్ భగీరథ ఈఈ పరమేశ్వరి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దొమ్మటి కిరణ్ కుమార్ రావు కు ఆచార్య జయశంకర్ జాతీయ అవార్డు..!

కాప్రా / జులై 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దొడ్డి కొమురయ్య హాల్ లో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో దొమ్మటి కిరణ్ కుమార్ రావు కి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జాతీయ అవార్డుతో పాటు శాలువాతో ఘనంగా సత్కారించిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఈకార్యమనిక ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరై అవార్డులు ప్రధానం చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏరుపాటులో(జె.ఏ.సి.) జాయింట్ యాక్షన్ కమిటీ పాత్ర ఎంతో కీలకమైనది రాష్ట్ర సాధన కోసం జెఏసి ఆధ్వర్యంలో జిల్లా ల వ్యాప్తంగా నిరాహార దీక్షలు రోడ్లు, బ్లాక్ లు, ర్యాలీలు, నిరసనలు, నిర్వహించిన, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాం అనిరసనలే తెలంగాణ సాధనకు దారితీసాయి ఉద్యమంలో జేఏసీ కన్వీనర్ గా దొమ్మాటి కిరణ్ కుమార్ రావు చేసిన సేవలు, కృషి ప్రశంసనీయమైనవి అని అన్నారు. ఈ సందర్భంగా దొమ్మాటి కిరణ్ కుమార్ రావు మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడానికి సహకరించిన (బి.ఎస్.ఏ) బహుజన సాహితి అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

తాడ్డాన్‌పల్లి పంచాయతీ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలి

- కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు

చౌటకూర్ జూలై 27 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండలంలోని తాడ్డాన్‌పల్లి గ్రామ పంచాయతీలో నిధుల వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన మహమ్మద్ ఇంతియాజ్‌తో పాటు పలువురు యువకులు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో గ్రామ పంచాయతీ నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, దీనిపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించాలని వారు కోరారు. అలాగే సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) ద్వారా పంచాయతీ నిధుల వివరాలు కోరినా సంబంధిత అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్ముతో చేపట్టిన అభివృద్ధి పనులు, ఖర్చు చేసిన నిధుల వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని, సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాడ్డాన్‌పల్లి గ్రామ పంచాయతీ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ నిర్వహించి, వాస్తవాలను వెలికితీసి, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను మహమ్మద్ ఇంతియాజ్‌తో పాటు గ్రామ యువకులు కోరారు.

బీజేపీ పార్టీకి దేశం ముఖ్యం

- పదవి కాదు... అందుకే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా!

- బీజేపీ జిల్లా అధ్యక్షులు, శ్రీ దినేష్ పటేల్ కులాచారి

నిజామాబాద్ జూలై 27:(విజన్ ఆంధ్ర)భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నేడు జరిగిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ... దేశం ముందు, ఆ తర్వాతే పార్టీ, ఆఖరికే కార్యకర్తలు అనేది భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం. ఆ సిద్ధాంతానికి కట్టుబడే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ (NEET) పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంలో ఆయన తప్పు ఏమీ లేకపోయినా, నైతిక బాధ్యత వహిస్తూ దేశ ప్రయోజనాల కోసం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆయన రాజీనామాతో ప్రధాని మోడీ ఓడిపోయారని కొంత మంది దేశ వ్యతిరేక శక్తులు రాక్షసానందం పొందుతున్నాయి. పాఠ్యాంశాల నుండి అక్బర్, బీర్బల్ మరియు మొఘలుల చరిత్రను తొలగించి, ఈ దేశపు గొప్ప మహనీయుల చరిత్రను పాఠ్యాంశాలుగా చేర్చినందుకు ప్రధాని నరేంద్ర మోడీ , ధర్మేంద్ర ప్రధాన్ పై కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తమ అక్కసును వెళ్లగక్కుతున్నారు. నీట్ పేపర్ లీక్ అయిన వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక చొరవ తీసుకుని, విద్యార్థులు ఒక విద్యా సంవత్సరం కోల్పోకుండా వెంటనే తిరిగి పరీక్షలు నిర్వహించేలా ఆదేశించి నిజమైన సత్తా ఉన్న విద్యార్థులకు న్యాయం చేశారు. ఇది మన ప్రధాని గారి నైతికతకు నిదర్శనం అన్నారు ఇటీవల విద్యార్థుల పేరుతో ధర్నాలు చేసిన వారు విదేశీ శక్తుల ధనబలంతో, వారి ప్రేరేపణతోనే ఈ ఆందోళనలు చేశారు. విద్యార్థుల ముసుగులో చేసిన ఈ ఆందోళనల్లో శ్రీరాముడిని, సీతమ్మ తల్లిని, భారతమాతను అవమానించారు. ఇది విద్యార్థుల ఆందోళనలా కాకుండా భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలా ఉంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, రాజస్థాన్ లతో పాటు కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో పీయూసీ (PUC), పీఎస్సీ (PSC), గ్రూప్-బి పరీక్షల పేపర్లు లీక్ అయినప్పుడు అక్కడి ముఖ్యమంత్రులు లేదా విద్యాశాఖ మంత్రులు ఎవరైనా రాజీనామా చేశారా? రాజస్థాన్ కాంగ్రెస్ మంత్రి గోవింద్ సింగ్ ను ప్రశ్నిస్తే "నాకేం సంబంధం, అది అధికారుల బాధ్యత" అని తప్పించుకున్నారు. తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి, గ్రూప్-1, 2, 3 పేపర్లు లీక్ అయినప్పుడు ఎవరైనా బాధ్యత వహిస్తూ రాజీనామా చేశారా? అప్పటి మంత్రి కేటీఆర్ ను ప్రశ్నిస్తే "ఆ పరీక్షలకు నాకేం సంబంధం?" అని బాధ్యతారాహిత్యంగా సమాధానం చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాండిల్ ర్యాలీలు తీయడం విడ్డూరంగా ఉంది. రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఇవ్వనందుకు సిగ్గుపడి ఈ క్యాండిల్ ర్యాలీ తీశారా? 21 సంవత్సరాలకే GenZ యువతకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వాలంటున్న సీఎం రేవంత్.. తన మంత్రివర్గంలో ఎంతమంది GenZ లకు అవకాశం ఇచ్చారో చెప్పాలి. దమ్ముంటే ఆయన రాజీనామా చేసి ఒక GenZ యువకుడిని ముఖ్యమంత్రిని చేయాలి. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే ప్రకాష్ రాజ్.. ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని, దేశాన్ని తూట్లు పొడిచిన వారి పక్కనే తిరుగుతున్నారు. గత 12 సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ ఒక్క అవినీతి మరక లేకుండా సుపరిపాలన అందిస్తున్నారు. దేశం 'వికసిత్ భారత్' దిశగా అడుగులేస్తున్న తరుణంలో దేశ వ్యతిరేక శక్తులు, కమ్యూనిస్టు భావజాలం ఉన్నవారు ఇటువంటి ఆందోళనల ద్వారా దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తున్నారు. కానీ దేశ ప్రజలకు నరేంద్ర మోడీ పాలన పైన పూర్తి విశ్వాసం ఉంది. ప్రజలంతా ఎల్లప్పుడూ మోడీ వెంటే ఉంటారు అన్నారు. ఈ సమావేశంలో పోతన్ కార్ లక్ష్మీనారాయణ, ప్రమోద్ కుమార్, జ్యోతి, శివ ప్రసాద్, ఓం సింగ్, కిషోర్, రాము, కల్పే అర్చనా, పిల్లి శ్రీకాంత్, విజయ్, పురుషోతం , అన్నం గోపి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో వైభవంగా ముగిసిన 'వరుణ యాగం...

- 4,000 మందికి పైగా భక్తుల మహా అన్నప్రసాద స్వీకరణ...

- సాంకేతికత ఎంత పెరిగినా వర్షాలు కురిపించే టెక్నాలజీ లేదు...

- రైతు సుభిక్షంగా ఉంటేనే దేశం బాగుంటుంది...

హన్మకొండ జిల్లా ప్రతినిధి జూలై 27 (విజన్ ఆంధ్ర) : వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో "వరుణ యాగం" వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ వేడుకలకు చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ వరుణ యాగాన్ని ప్రారంభించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం, వ్యాపారులు మరియు సమస్త ప్రజానీకం సుభిక్షంగా ఉండాలనే లోక కల్యాణ కాంక్షతో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి నిర్వహించిన "ఋష్య శృంగారాధన సహిత ఘటాభిషేక పూర్వక వరుణ హోమము" (పర్జన్య శాంతి) సోమవారం రోజున ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభ నడుమ దిగ్విజయంగా ముగిసింది. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర ప్రియాంక మరియు మార్కెట్ అధికారుల ప్రత్యేక సహకారంతో ఉదయం 6:00 గంటల నుండి మధ్యాహ్నం వరకు ఈ పవిత్ర యాగ క్రతువు శాస్త్రోక్తంగా జరిగింది. హైదరాబాద్ నుండి విచ్చేసిన ప్రముఖ వేద పండితుల మంత్రోచ్ఛారణలు, నాదస్వర మంగళ వాయిద్యాలు, ధూపదీప నైవేద్యాల నడుమ ఋష్య శృంగారాధన మరియు ప్రత్యేక ఘటాభిషేక పూర్వక వరుణ హోమ క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక కల్యాణం కోసం, సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుతూ పండితులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిర్వాహకుల పిలుపు మేరకు భక్తులు, రైతులు, వ్యాపారులు సంప్రదాయ దుస్తుల్లో పెద్ద ఎత్తున పాల్గొని యాగంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ యాగానికి గల ప్రాముఖ్యతను వివరించారు. రైతుల ఆవేదన చూసి చలించిపోయాం, "గత రెండు నెలలుగా ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేక కరువు పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు వర్షాల కోసం కళ్లల్లో దీపాలు పెట్టుకుని దినదిన గండంగా ఎదురుచూస్తున్నారు. గత 30-40 ఏళ్లలో ఇటువంటి తీవ్రమైన కరువు పరిస్థితులను మేమెప్పుడూ చూడలేదు. అన్నదాతలు సంతోషంగా ఉంటేనే వ్యాపార వర్గాలు, కార్మికులు, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటాయి." సాంకేతికతకు అందనిది ప్రకృతి: "నేడు మానవుడు చంద్రమండలానికి వెళ్లేంత సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించాడు. ఎంత టెక్నాలజీ వచ్చినా వర్షాలు కురిపించే టెక్నాలజీ మాత్రం మన దగ్గర లేదు. అటువంటప్పుడు దైవబలమే శరణ్యం. పురాణాల కాలం నుంచి ఏ సమస్య వచ్చినా భగవంతుడిని ప్రార్థించి యజ్ఞయాగాదులు నిర్వహించే పరంపర మనకుంది. శాస్త్రోక్తంగా యజ్ఞం చేస్తే భగవంతుడు తప్పక కరుణిస్తాడనే నమ్మకంతోనే హైదరాబాద్ నుంచి ప్రత్యేక వేద పండితులను రప్పించి ఈ వరుణ యాగాన్ని తలపెట్టాం." లోక కల్యాణమే లక్ష్యంగా: "ఛాంబర్ ఆఫ్ కామర్స్ అన్ని వర్గాల సహకారంతో, మార్కెట్ కమిటీ చైర్మన్, అధికారులు, వ్యాపారులు, కార్మికుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని శ్రేష్ఠంగా నిర్వహించాం. భగవంతుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిపించి రైతాంగాన్ని, ప్రజలందరినీ చల్లగా చూడాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం."

భారీగా మహా అన్నప్రసాద వితరణ...

యాగం విజయవంతంగా పూర్తయిన అనంతరం విచ్చేసిన ఆహ్వానితులకు, రైతులకు, మార్కెట్ కార్మికులకు మరియు భక్తులకు ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం భారీ స్థాయిలో మహా అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. దాదాపు 4,000 మందికి పైగా భక్తులు ఈ మహా అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ యాగం దిగ్విజయంగా పూర్తి కావడానికి సహకరించిన వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధులు, సభ్యులకు, ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర ప్రియాంక, మార్కెట్ అధికారులకు, చాంబర్ ఆఫ్ కామర్స్ అన్ని సెక్షన్ల అధ్యక్ష కార్యదర్శులకు, గౌరవ సభ్యులకు, రైతులకు, వ్యాపార ప్రముఖులకు, పత్రికా విలేకరులకు, ఎలక్ట్రానిక్ మీడియా వారికి, గుమస్తా సోదరులకు, దడువాయి సోదరులకు, ఎడ్లబండ్ల కార్మికులకు, మార్కెట్ లో పనిచేసే కార్మికులందరికీ మరియు విచ్చేసిన భక్తులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఎల్లేని సుధాకర్ రావు చేపట్టిన 24 గంటల దీక్షకు గ్రామ రైతుల మద్దతు

కొల్లాపూర్, జూలై 27 (విజన్ ఆంధ్ర) : ఎన్మన్ బెట్ల రైతుల సమస్యలపై దిగ్భ్రాంతితో కూడిన నిరసనగా ఎల్లేని సుధాకర్ రావు ఎన్మన్ బేట్ల గ్రామ రైతులతో కలిసి చెరువు వద్ద 24 గంటల దీక్షకు కూర్చున్నారు. దీక్ష ప్రారంభించిన సందర్భంలో గ్రామ నాయకులు, పెద్దలు ఆయనకు పూలమాలలు వేసి మద్దతు పలికారు. ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ, ఒక రైతు బిడ్డగా రైతుల బాధ తనకు తెలుసు అని, చెరువుకు నీరు అందించే వరకు రైతుల పక్షానికి నిలుస్తానని స్పష్టం చేశారు. "రైతన్నకు నీరు ఇవ్వలేని ప్రభుత్వ తీరుకు నిరసనగా రేపటి వరకు భోజనం ముట్టను" అని కూడా ఆయన ప్రకటించారు. కొన్ని ప్రాంతాలకు సాగునీరు, త్రాగునీరు పర్యాప్తి చేస్తూ ప్రభుత్వం వ్యాఖ్యానించినప్పటికీ, యన్మన్ బెట్ల కొల్లాపూర్ ప్రాంత రైతులకు సాగు నీటిని కూడా అందించలేని పరిస్థితి ఎందుకు ఏర్పడిందో తగిన దృష్టి ఎందుకు ఇవ్వడం లేదని. ప్రతి సెంటుకు గుంతకు నీరు పారిస్తామని హామీ ఇచ్చిన మంత్రివర్యులకు ఎన్మన్ బెట్ల రైతుల కష్టం కనిపించట్లేదా అన్న ప్రశ్నను కూడా ఆయన ఉంచారు. ఎల్లేని రైతులను ఏకీకృతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చి, ఆ యుద్ధానికి స్వయంగా ముందుంటానని స్పష్టం చేశారు. స్థానిక రైతులు, గ్రామస్తులు దీక్షకు చేరుకొని ఆయనను మద్దతుగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి సీఐగా ఎస్.విజయ్ కుమార్ బాధ్యతల స్వీకారం

మల్కాజిగిరి, జూలై 27,(విజన్ ఆంధ్ర):మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.విజయ్ కుమార్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. సిసిఎస్ నుంచి విజయ్ కుమార్ మల్కాజిగిరి సిఐగా వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆర్థిక నేరాల విభాగం (ఈ ఓ డబ్ల్యు) కు బదిలీ అయ్యారు. ఇక్కడ నుంచి బదిలీపై వెళుతున్న సత్యనారాయణకు, స్టేషన్ ఎస్ఐలు, పోలీసులు ఘనంగా వీడ్కోలు ఇచ్చారు. బాధ్యతలు తీసుకున్న సీఐకి, పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సిబ్బందితో పాటు పలు పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు స్టేషన్ కు వచ్చి శుభాకాంక్షలు తెలిపి ఘన స్వాగతం పలికారు.

ఎల్ నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలకు శాస్త్రవేత్తల పిలుపు

- జులై 27 నుంచి 29 వరకు 3 రోజుల పాటు

- ఎల్ నినోతో వర్షాలు తక్కువ.. వరి విస్తీర్ణం తగ్గించుకోవాలని సూచన

- మినుము, కంది, ఆముదం, నువ్వులు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు పిలుపు

- వివిధ విత్తనాలు, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

జడ్చర్ల / నవాబుపేట / రాజాపూర్ / బాలానగర్ / మిడ్జిల్ / ఊరుకొండ / జులై 27,(విజన్ ఆంధ్ర): వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఉపయోగపడేలా జడ్చర్ల మండలం గంగాపూర్ రైతు వేదికలో మూడు రోజుల విత్తన మేళ సోమవారం ప్రారంభమైంది. ఈ మేళా జులై 27 నుంచి 29 వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, దీంతో భూగర్భ జలాలు కూడా తగ్గుతాయని అన్నారు. ఇప్పటికే వరి నారు పోసుకున్న రైతులు నాటు విస్తీర్ణాన్ని తగ్గించుకోవాలని సూచించారు. తక్కువ నీటితో పండే మినుము, పెసర, కంది, నువ్వులు, ఆముదం, పొద్దుతిరుగుడు, కూరగాయల వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సలహా ఇచ్చారు. అదేవిధంగా జిల్లా ఉద్యాన అధికారి ఆయిల్ పామ్ సాగును కూడా ప్రోత్సహించాలని కోరారు. విత్తన మేళలో రైతులకు ఆముదం, కంది, మినుము, వివిధ రకాల కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యాన అధికారి వేణుగోపాల్, జడ్చర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ నిర్మల, స్థానిక ఏఓ బి. గోపీనాథ్, శాస్త్రవేత్త డా. కళ్యాణి, బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అల్వాల్ జ్యోతిరెడ్డి, వైస్ చైర్మన్ రాజుగౌడ్, గంగాపూర్ సర్పంచ్ బండ గిరి ప్రసాద్, మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్, ఉప సర్పంచ్ రవి, జనార్ధన్ రెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కొప్పునూర్ బాధితులకు 16 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం

చిన్నంబావి, జూలై 27 : (విజన్ ఆంధ్ర)ంద: వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన నలుగురు బాధితులకు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.16 లక్షల విలువైన ఎల్‌వోసీలు మంజూరయ్యాయి. మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో మంజూరైన వీటిని సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న, ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగ బిచుపల్లి యాదవ్ ఆస్పత్రుల్లో బాధితులకు అందజేశారు. వినికిడి లోపంతో ఉన్న విజయ్‌కుమార్, హర్షవర్ధన్‌లకు ఈఎన్‌టీ ఆస్పత్రి ద్వారా ఒక్కొక్కరికి రూ.6 లక్షలు, నిమ్స్‌లో చికిత్స పొందుతున్న మహేష్‌కు రూ.2.50 లక్షలు, నర్సోజీకి రూ.1.50 లక్షల చొప్పున సహాయం అందించారు. స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లికి బాధితులు ధన్యవాదాలు తెలిపారు.

ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

చారకొండ,జులై 27 (విజన్ ఆంధ్ర): చారకొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ను, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి,పార్టీ బలోపేతం,ప్రజా సమస్యల పరిష్కారంపై మంత్రితో నాయకులు చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ జెడ్పీటీసీ గుండె వెంకట్ గౌడ్, నాగర్‌కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జమ్మికింది బలరాం గౌడ్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు గోరేటి శివ,బీసీసీ ప్రధాన కార్యదర్శి గ్యార మహేందర్, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

భార్య, ఇద్దరు కుమారులు అదృశ్యం

మల్కాజిగిరి, జూలై 27,(విజన్ ఆంధ్ర): భర్తతో గొడవపడిన ఓ భార్య తన ఇద్దరు కుమారులతో ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైంది. నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. పోలీసుల కథనం ప్రకారం...నేరే

దొమ్మటి శివ కుమార్ కు మహాత్మ జ్యోతి బాపూలే జాతీయ అవార్డు

కాప్రా /జులై 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఘనంగా నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో చత్రపతి సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ కి ప్రతిష్టాత్మకమైన మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డు ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరై అవార్డును అందజేసి శుభాకాంక్షలు తెలిపారు బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ గారు మాట్లాడుతూ దొమ్మాటి శివకుమార్ తెలంగాణ ఉద్యమం నుండి విద్య సామాజిక న్యాయం బహుజనుల అభ్యున్నతి యువత చైతన్యం మరియు ప్రజాసేవ కార్యక్రమాల్లో చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి జాతీయ అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా దొమ్మాటి శివకుమార్ గారు మాట్లాడుతూ ఈ అవార్డు తను వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదని సమాజసేవ చేస్తున్న ప్రతి కార్యకర్తకు దక్కిన గౌరవంగా భావిస్తానని అన్నారు మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాల సాధనకు సామాజిక సమానత్వం విద్యాభివృద్ధి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం మరింత అంకిత భావంతో సేవలందిస్తానని పేర్కొన్నారు.

ఓటరు సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

- పిట్టల నాగరాజు

మల్కాజిగిరి, జులై 27 (విజన్ ఆంధ్ర) : ఓటరు సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని వినాయక్ నగర్ 185 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిట్టల నాగరాజు అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు వినాయక నగర్ డివిజన్లోని ప్రతి వీధిలో మైకు పెట్టి 'సర్' ప్రత్యేకత ను ప్రజలకు వివరిస్తూ, వాలంటీర్లు పెట్టీ ఫారం మ్యాపింగ్ చేసి ప్రజలను ప్రోత్సాహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ఓటర్ సవరణ కార్యక్ర మా నికి ఆగస్ట్ 3 వ తేది వరకూ గడువు ఉందన్నారు. కావున డివిజన్ లోని ప్రతి బూత్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు, బీఎల్ఎలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు వివరాలను సరి చూసి అవసరమైన సవరణలు, కొత్త నమోదు, తొలగింపులు, మార్పులను గడువు ముగిసేలోపు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బూత్ లో ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన వారికి ఓటర్ లిస్టులో పేరు మిస్ కాకుండా ఓటర్ సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

ప్రజావాణి అర్జీలకు అత్యున్నత ప్రాధాన్యమివ్వాలి

- ఉపేక్షించవద్దు.. బాధితులకు స్పష్టమైన సమాధానమివ్వాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 26 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణితో పాటు సీఎం, జిల్లా మంత్రి కార్యాలయాల నుంచి వచ్చే ప్రజా సమస్యల అర్జీలకు అత్యున్నత ప్రాధాన్యమిచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు ఎన్.ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్లతో కలిసి ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి, అట్టి సమాచారాన్ని అర్జీదారునికి పంపడంతో పాటు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. దరఖాస్తు తమ శాఖ పరిధిలోకి రాకపోతే.. దాన్ని పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలి. నిబంధనల ప్రకారం ఏదైనా ఫిర్యాదును పరిష్కరించడం సాధ్యం కాకపోతే, ఏ కారణంతో పరిష్కరించలేకపోతున్నామో స్పష్టంగా ఫిర్యాదుదారునికి తెలియజేయాలి. అంతే తప్ప దరఖాస్తులను కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉంచుకోకూడదు. ప్రజావాణిలో 47 దరఖాస్తులు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయిలో 45 దరఖాస్తులు రాగా, ఆర్‌డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 2 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. తిరుపతయ్య, శిక్షణ ఉప కలెక్టర్ శ్రావ్యతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భూ వివాదాలకు కోర్టు ద్వారానే శాశ్వత పరిష్కారం

- చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు

- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

- 'ప్రజావాణి'లో 25 ఫిర్యాదుల స్వీకరణ

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూలై 27 (విజన్ ఆంధ్ర) : భూ వివాదాలు సివిల్ స్వభావం కలిగినవని, వాటికి కోర్టుల ద్వారానే శాశ్వత పరిష్కారం లభిస్తుందని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి స్పష్టం చేశారు. భూ వివాదాల పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, బెదిరింపులు, దౌర్జన్యాలు లేదా మోసాలకు పాల్పడితే పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఆమె హెచ్చరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ప్రజలకు సత్వర, పారదర్శక, నిష్పక్షపాత సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. పోలీసు శాఖ ఎల్లప్పుడూ బాధితులకు అండగా ఉంటుందని, ప్రజావాణి ద్వారా వస్తున్న ఫిర్యాదులపై వేగవంతంగా స్పందిస్తూ న్యాయం జరిగేలా చూస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 25 ఫిర్యాదులు రాగా, వాటిలో అత్యధికంగా భూ వివాదాలకు సంబంధించినవే ఉన్నాయి. భూ తగాదాల ఫిర్యాదులు 18 పరస్పర గొడవలు 06 భార్యాభర్తల వివాదాలు 01 ప్రజల భద్రత, న్యాయం అందించడమే పోలీసు యంత్రాంగం ప్రధాన కర్తవ్యమని, బాధితులు ధైర్యంగా వచ్చి తమ సమస్యలను నివేదించుకోవచ్చని ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు.

మిషన్ భగీరథ ట్యాంకులను శుభ్రంగా ఉంచాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్/రేగోడ్ జూలై 27(విజన్ ఆంధ్ర):మిషన్ భగీరథ ట్యాంక్ లను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం రేగోడు మండలంలోని మిషన్ భగీరథ నీట ట్యాంక్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ...వర్షకాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తాగు నీటి ట్యాంక్ లను పరిశుభ్రంగా ఉంచి,పైపు లైన్ ను లీకేజీ లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారి నాగభూషణం, తహసీల్దార్ దత్తు రెడ్డి, ఎస్సై పోచయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ముప్పును ఎదుర్కోవాలంటే పంటమార్పిడి తప్పనిసరి

- ఆరుతడి, ఉద్యానవన, ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి

- చిట్యాల రైతు వేదికలో జిల్లా స్థాయి విత్తన మేళా ప్రారంభం : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా,జూలై 27,(విజన్ ఆంధ్ర); ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు పంటమార్పిడి విధానాలను అవలంబించి, తక్కువ నీటితో సాగయ్యే పంటల వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. సోమవారం నిర్మల్ గ్రామీణ మండలం చిట్యాల గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన జిల్లా స్థాయి విత్తన మేళాను కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విత్తన ప్రదర్శన స్టాళ్లను పరిశీలించి రైతులకు పత్తి, కూరగాయలు తదితర పంటల నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని భూగర్భ జలాలను సంరక్షిస్తూ తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు, ఉద్యానవన పంటలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని సూచించారు. సంప్రదాయ సాగు విధానాలకు బదులుగా శాస్త్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా లాభదాయకమని, ప్రభుత్వం కూడా ఈ పంట సాగును ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 8,751 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుండగా, ఈ ఏడాది 1,600 ఎకరాల లక్ష్యానికి ఇప్పటికే 1,670 ఎకరాలకు సంబంధించిన నాన్-సబ్సిడీ మొత్తాన్ని రైతుల నుంచి సేకరించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది 5,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. రైతులు అవసరానికి మించి రసాయనిక ఎరువులు వినియోగించకుండా, నేల పరీక్షల ఆధారంగా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మాత్రమే ఎరువులు ఉపయోగించాలని కలెక్టర్ సూచించారు. భూసారాన్ని కాపాడేందుకు నానో యూరియా వినియోగాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి రమణ, సర్పంచ్ సుప్రియ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం ఢిల్లీలో గళమెత్తిన టీడబ్ల్యూజేఎఫ్

-జంతర్ మంతర్ లో తెలంగాణ జర్నలిస్టుల ధర్నా

న్యూఢిల్లీ, జూలై 27 (విజన్ ఆంధ్ర): దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పై తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో గళమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాత్రికేయులు పార్లమెంటు సమీపంలోని జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో పార్లమెంట్" పిలుపునందుకొని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఢిల్లీ తరలివచ్చిన పాత్రికేయులు ధర్నాలో పాల్గొని సమస్యలపై గొంతెత్తారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరి పక్షాన తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ధర్నా చేయడం అభినందనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పాత్రికేయుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ముందుండి పోరాటం చేయడం గొప్ప విషయమని అన్నారు. ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టులు కూడా ఈ ధర్నాలో పాల్గొని ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పాత్రికేయుడి హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ ధర్నాలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్, సభ్యులు మాన్విక మిశ్రా, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్, కుడుతాడి బాపురావు, కే. రమాదేవి, జగదీశ్వర్, పద్మనాభ రావు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, రిటైర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రక్షణ చట్టం, నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పునఃసమీక్ష తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు అందజేశారు.

మన్ కీ బాత్ వీక్షించిన అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ జులై27:(విజన్ ఆంధ్ర) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 136వ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో వీక్షించారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించి, భారత సైనికుల ధైర్యసహసాలను ప్రధానమంత్రి కొనియాడారు. "ఆత్మనిర్భర్ భారత్" రక్షణ రంగం, గురించి మాట్లాడుతూ స్వదేశీ యుద్ధనౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి, డిఆర్డిఓ అభివృద్ధి చేస్తున్న రక్షణ సాంకేతికతలను ప్రశంసించారు. ముఖ్యంగా "క్యాచ్ ద రైన్"ఉద్యమం విజయవంతమైందని పేర్కొంటూ ప్రతి పౌరుడు వర్షపు నీటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అలాగే యువత విజయాల గురించి మాట్లాడుతూ.. జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ గెలిచిన తెలుగు తేజం పి.వి సింధును అభినందించారు అలాగే యువ శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలను ప్రశంసించారు. మణిపూర్ కు చెందిన ఖగోళ శాస్త్రవేత్త డాక్టర్ రోనాల్డో లైషరామ్ అంతర్జాతీయ స్థాయిలో సాధించిన పరిశోధన విజయాన్ని ప్రస్తావించి అభినందించారు. స్థానిక కళలు సంస్కృతి పరిరక్షణ పై దృష్టి సారిస్తూ కాశ్మీర్ కు చెందిన సంప్రదాయ " వాగూవ్" చాపల కలను, త్రిపురకు చెందిన చెంగ్ ప్రేంగ్ వాద్యాన్ని పెంచిన వారిని ప్రశంసిచారు. అలాగే పర్యావరణం విడుదల నిర్వహణ మహిళల సాధికారతకు సంబంధించిన పలు స్థానిక కార్యక్రమాలను ఉదాహరణలుగా ప్రస్తావించి దేశవ్యాప్తంగా జరుగుతున్న స్ఫూర్తిదాయక ప్రయత్నాలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ 'మన్ కీ బాత్' రాజకీయ కార్యక్రమం కాదని, దేశంలో స్ఫూర్తిదాయకమైన వ్యక్తులు, జాతీయ విలువలు, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి అనే అంశాలను ప్రజలకు చేరవేసే వేదిక అన్నారు. కార్గిల్ వీరుల త్యాగం నుంచి నీటి సంరక్షణ వరకు, స్వదేశీ రక్షణ సామర్థ్యం నుంచి యువత విజయాల వరకు ప్రతి అంశం దేశాన్ని మరింత బలోపేతం చేసే దిశలో ప్రజలను ప్రేరేపించే సందేశాన్ని ఇచ్చారన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ప్రధాన కార్యదర్శి, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ,మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత, యువ మోర్చా అధ్యక్షులు వంశీ, మైనార్టీ మోర్చా జస్పాల్ సింగ్, కార్పొరేటర్లు బెల్లాల్ శశాంక్, మఠం పవన్, జ్యోతి మురళి, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, మమత శివ, యువ మోర్చా రాష్ట్ర నాయకులు విజయ్, పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.

కాలయాపన చేయకుండా వెంటనే తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించాలి

- ఉద్యమ కారుల అంశాన్ని సామాజిక, రాజకీయ, ఆర్థిక కోణాల్లో చూడాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం విజ్ఞప్తి

- ఉద్యమ కారుల్లో ఆందోళన కలుగుతుందన్న డాక్టర్. చీమ. శ్రీనివాస్ రావు.

కాప్రా /జులై 27(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం నాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ తో పాటు టి.యు.ఎఫ్. నాయకులు, నాయకురాళ్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయినా, గత పదేళ్లుగా తెలంగాణ ఉద్యమ కారులను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం, 25,000 పెన్షన్ వంటి హామీలు ప్రకటించారని గుర్తు చేశారు. ఉద్యమ కారుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గుర్తింపు కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమని, గత నెల రోజులుగా సమీక్ష సమావేశాలు నిర్వహించారని తెలిపారు. అయితే ఇకపై సమీక్ష సమావేశాల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించి, అర్హులైన ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు అందించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఇంకా ఆలస్యం చేస్తే, గతంలో కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులను విస్మరించినట్లే ప్రస్తుత ప్రభుత్వం కూడా తమను మరచిపోతుందనే ఆందోళన ఉద్యమ కారుల్లో కలుగుతుందని అన్నారు. ఉద్యమ చరిత్ర ఆధారంగా గుర్తింపు తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించడం కష్టమైన ప్రక్రియ కాదని, వారి ఉద్యమ చరిత్ర ఆధారంగా జైలు జీవితం, ఎఫ్. ఐ.ఆర్ లు, బైండోవర్ కేసులు, ఉద్యమానికి సంబంధించిన ప్రెస్ నోట్లు, ఫొటోలు తదితర ఆధారాలను పరిశీలించి అర్హులైన వారిని సులభంగా గుర్తించవచ్చని తెలిపారు.

తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం రాజ్యాంగబద్ధమైన తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, 10,000 కోట్ల ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని డా. చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డుకు చైర్మన్, సభ్యులను పార్టీలకు అతీతంగా నియమించి, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుతో పాటు ఉద్యమ కారుల సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించే విధంగా మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులు, జర్నలిస్టులు, వైద్యులు, అడ్వకేట్లు తదితర తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

స్థానిక సంస్థల్లో ఉద్యమ కారులకు ప్రాతినిధ్యం కల్పించాలి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో తెలంగాణ ఉద్యమ కారులకు 20 శాతం సీట్లు కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం కోరింది. తెలంగాణ ఉద్యమ కారులు ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని భావిస్తున్నారని, ప్రభుత్వం కూడా ఉద్యమ కారుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలంటే వెంటనే గుర్తింపు ప్రక్రియను ప్రారంభించి, ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపట్టాలని డా. చీమ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ప్రెస్ మీట్‌లో పాల్గొన్న నాయకులు, నాయకురాళ్లు గుండు దయానంద్, బి. జగన్ యాదవ్,దొమ్మటి కిరణ్ కుమార్ రావు, జోగు అంజయ్య, మోకే ప్రసాద్. లక్ష్మీనారాయణ .రాజేష్ .కొండా స్వామి, శివకుమార్ నేత, రాజేందర్, శ్యామల, మంజూష, అనంత లక్ష్మి, నాగజ్యోతి సరస్వ తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా,జూలై 27,(విజన్ ఆంధ్ర); ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రిడ్కు సోలార్ ప్రాజెక్ట్ అనుసంధానం

ముధోల్ :జూలై 27:విజన్ ఆంధ్ర : రెండు మెగావాట్ల పీఎం-కుసుమ్ సోలార్ ప్రాజెక్ట్ నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని పిప్రి శివారులో రైతు పొద్దుటూరు ప్రేమలతాదేవి కిష్టరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు కావటం తో గ్రిడ్ కు అనుసంధానంచేశారు. సోమవారం మధ్యాహ్నం ఎన్పీడీసీఎల్, రెడ్కో అధికారులు ఎస్ఈ జె.సుభాష్,డీడీఈ తిలక్, సమీప 33/11 కేవీ తరోడ సబ్ స్టేషన్ వద్ద గ్రిడ్కు విజయవంతంగా అనుసంధానం చేసి సాంకేతిక పరీక్షలు నిర్వహించారు. సందర్భంగా ఎస్ఈ జె సుభాష్ మాట్లాడుతూ రైతులు తమ పంటపొలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి పీఎం-కుసుమ్ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అవకాశాలు కల్పిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. నిర్మల్ జిల్లాలో 15మెగావాట్లు 2,రెండు మెగావాట్ల వి త రోడా,బిద్రెల్లి,బుట్టాపూర్, గైడి వల్లి,సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఉన్నాయన్నారు. వారు ఉత్పత్తి చేసిన ప్రతీ యూనిట్ కు అమౌంట్ డిస్కం చెల్లిస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పి.ఆదిత్య రెడ్డి, ఏడీఈలు సంపత్ కుమార్, ఏఈలు విష్ణు, శ్రీకాంత్, పి4 క్యూ సొల్యూషన్స్ ప్రతినిధి లు టి.మధుసూదన్ రావు, ప్రదీప్ కుమార్ రెడ్డి ,డిపి వర్మ,సునీల్,ఎల్ ప్లోక్స్ ప్రతినిధులు పి.విక్రం పాటిల్,పి.రవీంద్ర, సిబ్బంది రాము,సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

- ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్.

భూపాలపల్లి జిల్లా :27 జూలై (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సం

ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- సమస్యలను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్

ములుగు జూలై 27 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ బోర్కడే హేమంత్ వాసుదేవరావు ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 49 దరఖాస్తులు అందాయి. వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 10, పెన్షన్లకు 10, భూ సమస్యలకు 16, ఇతర శాఖలకు 13 దరఖాస్తులు ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్ మహేందర్, సంపత్ రావు, ఆర్.డి.ఓ కృష్ణవేణి, డి.ఆర్.ఓ రవికుమార్ తో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేవాదుల మోటార్‌ను త్వరితగతిన బాగుచేయాలి

- నీటి వినియోగంపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయండి: కలెక్టర్.

ములుగు జూలై 27 , విజన్ ఆంధ్ర ప్రతినిధి :సోమవారం కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం లోని దేవాదుల పథకాన్ని కలెక్టర్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టులో నీటి ఎత్తిపోత, మోటార్ల పనితీరు, మరమ్మతుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం 9 మోటార్లు 24 గంటలు నిరంతరంగా పనిచేస్తున్నాయని తెలిపారు. మరమ్మతులో ఉన్న మరో మోటార్‌ను మేఘా సంస్థ నిపుణులు పరిశీలిస్తున్నారని, మెకానికల్ సీల్ వద్ద లోపం గుర్తించి మరమ్మతులు చేస్తున్నామని వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మెకానికల్ సీల్‌ను పూర్తిగా తెరిచి లోపాన్ని గుర్తించి, సమస్యను వెంటనే పరిష్కరించి మోటార్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో వర్షపాతం, తాగు, సాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకుని నీటి వినియోగ ప్రణాళికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ పర్యటనలో ఎస్.ఈ రామ్మోహన్, డి.ఈ శరత్, ఏ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళలకు అండగా ఉంటాం:

- కలెక్టర్ బోర్కడే హేమంత్ వాసుదేవరావు.

ములుగు జూలై 27 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : సోమవారం కలెక్టరేట్‌లో పొట్లాపూర్ సీత సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన ఇప్పపువ్వు లడ్డు స్టాల్‌లిను సందర్శించారు. తయారీ, విక్రయాలపై ఆరా తీసి, నాణ్యతతో ఉత్పత్తులు తయారు చేయాలని సూచించారు. గ్రామీణ మహిళల స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తామని చెప్పారు.

జిల్లా రైతు సలహా మండలి సమావేశం

- ఎల్‌నినో ప్రభావంపై రైతులను ముందుగానే అప్రమత్తం చేయాలి:

- అదనపు కలెక్టర్ మహేందర్ జి

ములుగు జూలై 27, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా రైతు సలహా మండలి సమావేశం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి అదనపు కలెక్టరు (రెవెన్యూ) మహేందర్ జీ అధ్యక్షత వహించగా సమావేశంలో 2026-27 సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ కార్యాచరణ ప్రణాళిక పై విస్తృతంగా చర్చించి, సభ్యుల ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.... ఈ సంవత్సరం రైతులకు శిక్షణ తరగతులు, రైతు పొలం బడులు, ప్రదర్శన పొలాలు, అవగాహన కార్యక్రమాలు, రైతుల అధ్యయన యాత్రలు, సాంకేతిక పరిజ్ఞాన విస్తరణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అదనపు కలెక్టరు మహేందర్ జీలి మాట్లాడుతూ .. ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులను ముందుగానే అప్రమత్తం చేయాలని సూచించారు. గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వర్షపాత పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి పై రైతులకు అవగాహన కల్పించాలని, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన & పట్టు పరిశ్రమల అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి, పశు సంవర్ధక శాఖ అధికారి, జిల్లా రైతు సలహా మండలి అధ్యక్షులు శ్రీ చిటమట రఘు, మండల రైతు సలహా మండలి అధ్యక్షులు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు విధానాలు, పంటల మార్పిడి, ప్రభుత్వ పథకాల వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సమావేశంలో నిర్ణయించారు.

ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్తు భద్రం .

- జూలై 28న ప్రపంచ పరిరక్షణ దినోత్సవం.

ములుగు జూలై 27 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : "భూమి నా తల్లి; నేను ఈ భూమికి కుమారుడిని" అనే వేద వాక్యం మనిషికి ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తుందని ప్రజ్ఞ అకాడమీ ఓదెల చంద్రమౌళి అన్నారు. ప్రతి సంవత్సరం లిజూలై 28న ప్రపంచ పరిరక్షణ దినోత్సవంలి జరుపుకుంటామని, ఈ రోజు ప్రకృతి వనరులను సంరక్షించడం, జీవైవిధ్యాన్ని కాపాడడం, భావితరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించడమే ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. నేడు భూమి వాతావరణ మార్పులు, కాలుష్యం, అడవుల నరికివేత, భూగర్భ జలాల క్షీణత, ప్లాస్టిక్ వ్యర్థాల వంటి అనేక సమస్యలతో సతమతమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ సగటు ఉష్ణోగ్రత ఇప్పటికే 1 డిగ్రీకి పైగా పెరిగిందని, దీనివల్ల వరదలు, కరువులు, అడవి మంటలు పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. "ఈ భూమి కేవలం మనుషులది కాదు. ప్రతి జీవికి ఇక్కడ సమాన హక్కు ఉంది. మన పూర్వీకులు ఇచ్చిన ప్రకృతి సంపదను రాబోయే తరాలకు అందించడం మన బాధ్యత" అని చంద్రమౌళి స్పష్టం చేశారు. అభివృద్ధి అంటే ప్రకృతిని నాశనం చేయడం కాదని, ప్రకృతితో కలిసి ముందుకు సాగడమే నిజమైన అభివృద్ధి అని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వాల బాధ్యత కాదని, ప్రతి పౌరుడు ఒక మొక్క నాటడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, నీటిని ఆదా చేయడం వంటి చిన్న చర్యలతో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. 2026 సంవత్సర సందేశం: "ప్రకృతిని రక్షిద్దాం... భవిష్యత్తును భద్రపరుద్దాం" చివరగా "మనకు భూమి పూర్వీకుల నుంచి వారసత్వంగా రాలేదు, మన పిల్లల నుంచి అప్పుగా వచ్చింది" అనే మాటను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు.

కన్నుల పండుగగా సాగిన 'యాదాద్రి నేషనల్ డాన్స్ ఫెస్టివల్

హైదరాబాద్ జూలై 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ప్రముఖ సాంస్కృతిక నృత్య కళా సంస్థ "కళాకృతి నృత్యాలయ" ఫౌండర్ డైరెక్టర్, ప్రఖ్యాత నాట్య గురువు ఫెస్టివల్ డైరెక్టర్ ఎం. భారతి, ఫెస్టివల్ చైర్మన్ బి.ఆర్. విక్రమ్ కుమార్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక "యాదాద్రి నేషనల్ డ్యాన్స్ ఫెస్టివల్ " 3 వ ఎడిషన్ 'ఆల్ ఇండియా డ్యాన్స్ ఫెస్టివల్ 2026' సాంప్రదాయ, సాంస్కృతిక నృత్యోత్సవం కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. కళా ప్రియులను ప్రేక్షకులను విశేషంగా అలరించింది, ఆకట్టుకుంది. రవీంద్ర భారతి నేషనల్ థియేటర్, సైఫాబాద్, హైదరాబాద్ లో శనివారం, ఆదివారం 25, 26 జూలై తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వహించిన ఈ 'యాదాద్రి నేషనల్ డాన్స్ ఫెస్టివల్' వేడుకలలో భారతదేశం నలుమూలల నుండి ప్రముఖ నృత్యోత్సవ నిర్వాహకులు, ప్రముఖ నాట్య గురువులు, కళాకారులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో సాగిన ఈ సాంస్కృతిక నృత్య కళావైభవంలో వివిధ రాష్ట్రాల నుంచి నృత్య కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నాట్య కళారూపాలను అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల, అతిథుల ప్రశంశలను, రివార్డులను అందుకున్నారు. శ్రవణానందకరంగా కనువిందు చేసిన ఈ యాదాద్రి ఆల్ ఇండియా నేషనల్ డాన్స్ ఫెస్టివల్ నాట్య ఉత్సవం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జి. సతీష్ రెడ్డి రక్షణ పరిశోధన అభివృద్ధి శాఖ మాజీ కార్యదర్శి, డిఆర్‌డిఓ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు, గౌరవ అతిథులుగా డాక్టర్. ఏ. నరసింహ రెడ్డి సంచాలకుడు భాషా సాంస్కృతిక శాఖ, ప్రముఖ కళా సంస్థల నిర్వాహకులు నాట్య గురువులు పాల్గొన్నారు. అలాగే, రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి. ఎన్. విష్ణు, రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ, ఎం. యాదగిరి చీఫ్ కన్స్ట్రక్షన్ ఇంజనీర్ ఆర్ అండ్ డి, సౌత్ డిఆర్డిఓ, కె.వి మురళీధర్ డెప్డీ కంట్రోలర్ సిడిఏ సికింద్రాబాద్, బాల శ్రీనివాస్ నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ చైర్మన్, నాట్య కళా ప్రముఖులు పాల్గొని కళాకారులను అభినందించారు,

40 కు పైగా కళాకారులను ఘనంగా సత్కరించారు. అద్భుతంగా, నేత్రపర్వంగా నిర్వహించిన యాదాద్రి ఆల్ ఇండియా నేషనల్ డాన్స్ ఫెస్టివల్ కార్యక్రమంలో తమను కూడా భాగస్వాములుగా చేసి గౌరవించిన కార్యక్రమ నిర్వాహకురాలు, ఫెస్టివల్ డైరెక్టర్ ఎం. భారతి, బృందాన్ని ప్రశంశించి, శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్, ఒడిశా ప్రభుత్వ ఒడియా భాషా సాహిత్య, సాంస్కృతిక శాఖ, ఇతర దాతల సహకారంతో రెండు రోజుల పాటు ఆనందోత్సాహాల మధ్య సాగిన ఈ సాంస్కృతిక నృత్య కళా మహోత్సవం ఘనంగా ముగిసింది. ఈ వేడుకలలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు చిన్నారి నృత్య కళా కారిణులు ఎ. నూతన శ్రీ, ప్రిష ఆర్. గైక్వాడ్, గౌరిక శర్మ, ఇతర నృత్య కళాకారులు అద్భుతంగా వివిధ నృత్యాంశాలను ప్రదర్శించి ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారు.

'మే ముసుగు' మూవీ పోస్టర్ ఆవిష్కరణ

"సబ్జక్ట్ ఎమ్" మూవీ ఫస్ట్ ప్రివ్యూ కి విశేష స్పందన

హైదరాబాద్ జూలై 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : తెలంగాణ పల్లెటూరి ప్రేమకథ నేపథ్యంలో రూపొందుతున్న 'మేలి ముసుగు' చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని ప్రచార కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ సందర్భంగా చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సంచాలకుడు భాషా సాంస్కృతిక శాఖ డాక్టర్. ఏనుగు నరసింహారెడ్డి, ఐఏఎస్, శనివారంనాడు హైదరాబాద్ లోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో అందరి సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరించి చిత్రబృందానికి శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాన్ని ప్రతిబింబించే ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుందని

నరసింహారెడ్డి, ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ 'మేలి ముసుగు' చిత్రానికి 'విప్లవ్ కుమార్' దర్శకత్వం వహించడంతో పాటు తన బృందంతో కలిసి నిర్మించారు. ప్రధాన పాత్రలలో అలెక్స్ మోసెస్, వరుణ్ గుళ్లపల్లి నటిస్తుండగా, మహారాజ్ కృష్ణ, వల్లపు దాస్ శ్రీను, హర్ష, లక్ష్మి, ఆనంద్, నికిత తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆడ్ల సతీష్ కుమార్ తో పాటు పలువురు సినీ, సాహిత్య, సాంస్కృతిక ప్రముఖులు పాల్గొని చిత్రబృందానికి శుభాభినందనలు తెలియజేసారు. తెలంగాణ నేటివిటీ, పల్లెటూరి భావోద్వేగాలు, స్వచ్ఛమైన ప్రేమకథను ఆవిష్కరించే 'మేలి ముసుగు' చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుందని చిత్ర దర్శకుడు విప్లవ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా రవీంద్రభారతి రెండవ అంతస్తు పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్ లో రైటర్ డైరెక్టర్ ఎడిటర్ 'అనురాగ్' దర్శకత్వంలో రూపొందించిన చిత్రం "సబ్జక్ట్ ఎమ్" సస్పెన్సు క్రైమ్ థ్రిల్లర్ మూవీ ఫస్ట్ ప్రివ్యూ ను శనివారంనాడు సాయంత్రం 'సినీవారం' కార్యక్రమంలో చిత్రీకరించారు. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభించింది. చిత్ర నిర్మాణంలో లోని అనుభవాలను "సబ్జక్ట్ ఎమ్"చిత్ర బృందం అతిథులు, ప్రేక్షకులతో పంచుకుంది. త్వరలోనే ఈ చిత్రాన్ని యూట్యూబ్, ఇతర మాధ్యమాలలో రిలీజ్ చేస్తున్నట్లు చిత్ర దర్శకుడు అనురాగ్ ఈ సందర్భంగా తెలిపారు.

భారతరత్న డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాంకు ఘన నివాళి..!

కాప్రా /జులై 27(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్. ఏ.పి.జే. అబ్దుల్ కలాం 11వ. వర్ధంతి సందర్భంగా చర్లపల్లి ఈసీ నగర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ హాల్లో సోమవారం ఈ.సీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, సీనియర్ సిటిజన్లు పాల్గొని కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఈ.సీ. నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జి. హరిప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్ కలాం భారతదేశానికి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, ఉపాధ్యాయుడిగా అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. యువతలో శాస్త్రీయ దృక్పథం, దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించేందుకు కలాం జీవితమే ఒక గొప్ప పాఠశాల అని పేర్కొన్నారు. ఈ.సీ.నగర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బి. శ్రావణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుంచి దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. కలలు కనడం మాత్రమే కాకుండా వాటిని సాధించే వరకు నిరంతరం శ్రమించాలని కలాం ఇచ్చిన సందేశం నేటి యువతకు ఎంతో ప్రేరణనిస్తోందని చెప్పారు. హౌసింగ్ సొసైటీ కార్యదర్శి ఎం.

జగ్గరాజు, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కార్యదర్శి ఎం. మల్లేష్, ఎస్. శరత్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ తదితరులు మాట్లాడుతూ భారత క్షిపణి కార్యక్రమ అభివృద్ధిలో కలాం కీలక పాత్ర పోషించారని, అందుకే ఆయనను "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా"గా దేశం గౌరవించిందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, విద్యా రంగ పురోగతి, యువత సాధికారత కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. వక్తలు మాట్లాడుతూ అబ్దుల్ కలాం సరళ జీవనం, ఉన్నత ఆలోచనలు, దేశాభివృద్ధి పట్ల అంకితభావం ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాల్సిన అంశాలని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి, వాచస్పతి, ఆర్ విష్ణు, నవనీత, నాగరత్నం, తదితరులు పాల్గొన్నారు. ఎస్. యాదయ్య వందన సమర్పణ చేశారు.

ఆగస్టు 15 లోపు "జలసిరి" పనులను పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ వి.భుజంగరావు

- ఈ నెల 28న మండల స్థాయి సభలు

నిజామాబాద్, జూలై 27 :(విజన్ ఆంధ్ర) : ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు వీలుగా గ్రామగ్రామాన జలసిరి కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపట్టాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి అనంతరం ఆయన అధికారులతో సమీక్ష జరిపారు. ఈ నెల 28న అన్ని మండలాలలో మండల స్థాయి సభలు నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. అదేవిధంగా 29, 30 తేదీలలో గ్రామ పంచాయతీల స్థాయిలో గ్రామ సభలు జరపాలని అన్నారు. ఈ సభలలో ఎల్ నినో ప్రభావం గురించి, జల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేలా వీబీజీ రామ్-జీ పథకం కింద విరివిగా ఇంకుడుగుంతలు, ఊట కుంటలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జ్

నిర్మాణాలు చేపట్టి జాబ్ కార్డు కలిగిన కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలని అన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో ఈ పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఏ.ఈ.ఓ లు, వీ.ఓ లు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు ఇలా అందరినీ భాగస్వామ్యం చేస్తూ నిర్ణీత గడువు లోపు జలసిరి కార్యక్రమాలు అమలయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. వాటర్ షెడ్ నిర్మాణాల ద్వారా నీటి సంరక్షణ జరగడంతో పాటు కూలీలకు ఉపాధి కల్పించి పని దినాల లక్ష్యాన్ని సాధించవచ్చని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రతి రోజు సగటున 60 మందికి పని కల్పించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. భూగర్భ జలాల పెంపునకు దోహదపడే జలసిరి కార్యక్రమాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా వీ.ఓ భవన నిర్మాణ పనులను కూడా నవంబర్ 15 లోపు పూర్తి చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మినీ ట్యాంక్ బండ్ (తోపుకుంట)పై ఔషధ వ్యర్థాలు.

- గడువు ముగిసిన ఔషధాలు, సిరంజిలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం.

ములుగు జూలై 27, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి అందంగా తీర్చిద్దాలని భావించిన (తోపుకుంట)మినీ ట్యాంక్ బండ్ నేడు మురికి కూపంగా, చెత్త పండుగగా మారింది. కొందరి నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వలన ఈ పవిత్ర ప్రాంతం కాలుష్య కాసారంగా మారింది. మనుషులు వాడిన గడువు ముగిసిన ఔషధాలు, వాడిన సిరంజిలు, నీడిల్స్, వైద్య వ్యర్థాలను తోపుకుంట కట్టపై బహిరంగంగా పడేస్తున్నారు. ఇది కేవలం అపరిశుభ్రత సమస్య మాత్రమే కాదు, ప్రజల ఆరోగ్యంతో ప్రత్యక్షంగా ఆడుకుంటున్న ఘోరమైన నేరం. ప్రతి రోజు వాకింగ్ కు వచ్చే వాకర్స్, పిల్లలు, వృద్ధులు, పాదచారులు ఈ వ్యర్థాల మధ్య నుంచే నడవాల్సి వస్తోంది. వాతావరణం కలుషితమై, అంటు వ్యాధులు వ్యాపించే ప్రమాదం తీవ్రంగా ఉంది. ఇంతటి ప్రమాదకర వ్యర్థాలను బహిరంగంగా పడేస్తున్న వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి వారిని గుర్తించి జరిమానాలు విధించడంతో పాటు చట్టపరంగా కఠినంగా శిక్షించాలి. అదే విధంగా మినీ ట్యాంక్ బండ్ (తోపుకుంట)ను మళ్లీ అందంగా తీర్చిద్ది, ఇక్కడ చెత్త వేయకుండా సీసీ కెమెరాలు, కట్టడి చర్యలు చేపట్టాలని ప్రజలు లిమున్సిపల్ అధికారులను డిమాండ్‌లి చేస్తున్నారు. "ప్రభుత్వం అందంగా తీర్చిద్దుతుంటే, మేము మురికిగా మారుస్తున్నామా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

బోడ మహేందర్ కుటుంబానికి న్యాయం చేయాలి

- మాల మహానాడు డిమాండ్.

ములుగు జూలై 27, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామానికి చెందిన బోడ మహేందర్ గత 15 ఏళ్లుగా పోడు భూమిని సాగు చేసుకుంటున్నారు. ఈ భూమిలో సగం వాటా ఇవ్వాలని కొంతమంది రాజకీయ నాయకులు ఒత్తిడి చేయగా మహేందర్ నిరాకరించారు. దీంతో కక్ష పెంచుకున్న ఆ నాయకుడు ఫారెస్ట్ అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో వారు జేసీబీతో ట్రెంచ్ తీయడానికి వచ్చారు. తన భూమిని కాపాడుకోవాలని మహేందర్ అధికారులను వేడుకోగా ఫలితం లేకపోయింది. మనస్తాపంతో మహేందర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ప్రస్తుతం ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాల మహానాడు జాతీయ నాయకులు మన్నె బాబురావు, రాష్ట్ర, జిల్లా నాయకులు ఆసుపత్రిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కలెక్టర్, డిఎఫ్ఓ లకు మెమోరాండం ఇచ్చి బోడ మహేందర్ కుటుంబానికి తక్షణ న్యాయం, ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

ఫీజు బకాయి బీజేపీ లడాయి" పోస్టర్ ఆవిష్కరణ.

- స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి: బీజేపీ

ములుగు జూలై 27, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లా కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో "ఫీజు బకాయి బీజేపీ లడాయి" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్ మాట్లాడుతూ..... విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేద విద్యార్థుల చదువులు ఆగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాయించు నాగరాజు, కత్తి హరీష్, మమన్ యాదవ్, సుదీర్ రాథోడ్, నవనీత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పాదచారుల భద్రతకు ప్రాధాన్యత.

- తోపుకుంట మినీ ట్యాంకుబండ్ పై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేపిస్తున్న 7వ కౌన్సిలర్ సునీత ఓదెలు.

ములుగు జూలై 27, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రజా సమస్యలపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండే 7వ వార్డు కౌన్సిలర్ సునీత ఓదెలు (బుల్లెట్) తన వార్డు ప్రజల భద్రత కోసం మరో మంచి పనికి శ్రీకారం చుట్టారు. తన వార్డు పరిధిలో గల తోపుకుంట మినీ ట్యాంకుబండ్ పై రాత్రి సమయంలో చీకటిగా ఉండి పాదచారులు, వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారన్న ఫిర్యాదులు రావడంతో స్పందించారు. పాములు, తేళ్లు వంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ట్యాంకుబండ్ పై కొత్త విద్యుత్ ల్యాంప్ లను మున్సిపల్ ఎలక్ట్రిషన్ శ్రీనివాసు, సిబ్బంది శ్రీధర్ సహాయంతో ఏర్పాటు చేపిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఎంతో మంది వాకింగ్ కు, వ్యాయామానికి వచ్చే ఈ ప్రాంతాన్ని వెలుగులతో నింపి ప్రజలకు సురక్షితమైన వాతావరణం కల్పిస్తున్నారు. సమస్య వచ్చిన వెంటనే స్పందించి, పరిష్కారం చూపుతున్న లికౌన్సిలర్ సునీత ఓదెలు చొరవనులి స్థానికులు అభినందిస్తున్నారు. "ప్రజా సేవయే పరమ ధర్మంగా" పనిచేస్తున్న కౌన్సిలర్ కు ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.



కురుమూర్తి ఆలయంలో పూజారి అరాచకం

- "బయటికి పొండి" అంటూ భక్తులపై దురుసు

- చైర్మన్ చెప్పిన వినకపోవడంతో ఆలయంలో ఇష్టారాజ్యం..
- అర్చన అడిగినందుకు మీడియా అన్నా లెక్కలేదన్న ఘటన..

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 27 (విజన్ ఆంధ్ర)
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం,కొంగు బంగారం అయినటువంటి కురుమూర్తి స్వామి ఆలయంలో భక్తులను గౌరవించాల్సిన బాధ్యత కలిగిన వ్యక్తే దురుసుగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపింది.ఆలయ చైర్మన్ పేరుకే పరిమితం కావడంతో ఆలయంలో ఇష్టారాజ్యం సాగుతోందని భక్తులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

"మీడియా అయితే నాకేంటి?"

శుక్రవారం హైదరాబాద్ నుండి దర్శనానికి వచ్చిన పలువురు భక్తులు అర్చన, మొక్కుల గురించి పూజారి సత్యామయ్య ను వివరాలు అడిగి అర్చన చేయాలనీ, మీడియా వాళ్ళమని చెప్పారు. అందుకు ఆలయ పూజారి ఆగ్రహంతో "నువ్వు మీడియా అయితే నాకేంటి? ముందు బయటికి నడిచి మాట్లాడు"అంటూ బదులిచ్చారని భక్తులు ఆరోపించారు. భక్తులను అవమానించిన తీరుపై ఆలయ ప్రాంగణంలో కాసేపు ఉద్రిక్తత నెలకొంది.

ఆలయంలో పూజారి పెత్తనం

ఈ ఘటనతో ఆలయ వ్యవహారాలన్నీ పూజారి సత్యామయ్య చేతిలోకే వెళ్లాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. నూతనంగా ఎన్నికైన చైర్మన్ నామమాత్రంగా ఉన్నారనీ,ఆలయంలో అతను చెప్పినా ఏమీ నడుస్తలేదనీ గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకే ఇలాంటి పెత్తనాలు పెరిగిపోతున్నాయి అని స్థానికులు మండిపడుతున్నారు. ఆలయంలో పూజారి పెత్తనం నడుస్తుందని, వచ్చిన భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు లేకున్నా సరే గాని అవమానం చేయడం సరికాదని అని ఆరోపిస్తున్నారు.

కమిటీ చేతులెత్తేయడం

భక్తులు ఫిర్యాదు చేసినా ఆలయ కమిటీ "అధికారిక ఫిర్యాదు రాలేదు, వస్తే విచారిస్తాం" అంటూ తప్పించుకుంటోంది. దీంతో ఆలయంలో ప్రశ్నించేవారు ఎవరూ లేరనే అభిప్రాయం బలపడుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే వేలాది భక్తులకు ఇబ్బందులు తప్పించాలని, ఆలయంలో వెంటనే పాలనా సంస్కరణలు తేవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు దేవాదాయశాఖ అధికారులు స్పందించి పూజారి ఆగడాలను అరికట్టి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు...

కోయిలకొండ రైతు వేదికలో సందడి

విత్తన మేళాతో రైతులకు ఊరట

- కందులు, పెసలు, ఆముదం తో పాటు నానో డీఏపీ, నానో యూరియా అందుబాటులో...
- అధికారులతో సాగుపై అవగాహన

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,జూలై 27 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణ సోమవారం పంట పండుగను తలపించింది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సాగు అవసరాల కోసం కందులు, ఆముదం, పెసలు తో పాటు వివిధ రకాల కూరగాయల విత్తనాలను ప్రత్యేక స్టాళ్లలో అందుబాటులో ఉంచారు.

నానో ఎరువులకు ప్రాధాన్యం

ఎరువుల ఖర్చు తగ్గించి అధిక దిగుబడులు సాధించేందుకు నానో డీఏపీ, నానో యూరియా బిళ్లలు, ద్రవాలును కూడా రైతులకు విక్రయించేందుకు ఏర్పాట్లు చేశారు. సాంప్రదాయ ఎరువులపై ఆధారపడటం తగ్గించి, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని అధికారులు రైతులకు సూచించారు.

అధికారుల అవగాహన

మేళాలో వ్యవసాయ అధికారులు రైతులతో మమేకమై విత్తన రకాల ఎంపిక, పంటల యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణలి పై సమగ్రంగా అవగాహన కల్పించారు. వర్షాకాలం సాగుకు సిద్ధమవుతున్న రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడింది. ఈ కార్యక్రమంలో కోయిలకొండ సర్పంచ్ సుజాత ఆనంద్, ఉపసర్పంచ్, మండల వ్యవసాయ అధికారి డి. యామారెడ్డి, ఏఈఓలు, స్థానిక ప్రజాప్రతినిధులు, విత్తన డీలర్లు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు వచ్చి విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసి, అధికారుల సలహాలు తీసుకున్నారు.

ఎల్‌నినో ఎఫెక్ట్..

వర్షాల కోసం రైతుల నిరీక్షణ

- తెలంగాణలో తీవ్ర వర్షాభావం ఎండిపోతున్న పంటలు..
- పెరుగుతున్న అన్నదాతల ఆందోళన

తుంగతుర్తి, జులై 27 (విజన్ ఆంధ్ర):
ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రంలో వానాకాలం నిరాశాజనకంగా మారింది. సాధారణంగా జూన్ నెల ప్రారంభం నుంచే విస్తారంగా కురవాల్సిన వర్షాలు ఈసారి ముఖం చాటేయడంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో సుమారు 27 శాతానికి పైగా వర్షపాతం లోటు నమోదైనట్లు ప్రాథమిక అంచనాలు వెల్లడిస్తున్నాయి. దీంతో లక్షలాది మంది రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. భారీ ఆశలతో అప్పులు చేసి సాగు ప్రారంభించిన అన్నదాతలకు ప్రకృతి సహకరించకపోవడంతో పంటలు కళ్ల ముందే ఎండిపోతుండగా, రైతు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఆకాశం వైపు ఆశగా రైతుల చూపులు

ప్రతి ఏడాది వర్షాల రాకతో కళకళలాడే పొలాలు ఈసారి వెలవెలబోతున్నాయి. జూన్, జూలై నెలల్లో ఆశించిన మేర వర్షాలు కురవకపోవడంతో పత్తి, కంది, పెసర, మినుము, మొక్కజొన్న, జొన్న వంటి ఆరుతడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చాలా ప్రాంతాల్లో విత్తనాలు మొలకెత్తకపోగా, మొలకెత్తిన పంటలు కూడా ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. రైతులు ప్రతిరోజూ ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్నా మేఘాలు కనిపించడం తప్ప వర్షం కురవకపోవడంతో నిరాశ చెందుతున్నారు.

పెట్టుబడి మొత్తం ప్రమాదంలో

ఒక ఎకరం సాగు చేయడానికి వేలాది రూపాయలు ఖర్చు చేసి, అప్పులు తెచ్చి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసిన రైతులు ఇప్పుడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే వేసిన పెట్టుబడి తిరిగి వస్తుందో లేదో అన్న ఆందోళన ఒకవైపు, కుటుంబ పోషణ ఎలా అనే ఆలోచన మరోవైపు రైతులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోంది. సహకార సంఘాలు, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద తీసుకున్న అప్పులు ఎలా తీర్చాలనే ఆందోళన రైతు కుటుంబాలను వెంటాడుతోంది.

బోరుబావుల పరిస్థితి కూడా దారుణమే

వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలమట్టాలు క్రమంగా పడిపోతున్నాయి. బోరుబావులపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, నీటి కొరత మరింత ఇబ్బందిగా మారాయి. చాలాచోట్ల బోర్లు నీరు ఇవ్వకపోవడంతో ఉన్న కొద్దిపాటి పంట కూడా ఎండిపోతున్న పరిస్థితి నెలకొంది. నీటి కొరత కారణంగా పశువులకు తాగునీరు, మేత అందించడం కూడా రైతులకు భారంగా మారింది.

గ్రామాల్లో వరుణుడి కోసం ప్రత్యేక పూజలు

వర్షాలు కురవాలని కోరుతూ తెలంగాణలోని అనేక గ్రామాల్లో రైతులు, మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామదేవతలకు జలాభిషేకాలు, బోనాలు, వరుణ యాగాలు, ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ మంచి వర్షాలు కురవాలని వేడుకుంటున్నారు. చిన్నారులు కూడా గ్రామాల్లో సంప్రదాయ పద్ధతుల్లో వర్షాల కోసం ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ప్రకృతే తమకు ఆధారమని భావిస్తున్న రైతులు ఇప్పుడు దేవుడిపైనే ఆశలు పెట్టుకున్నారు.

తగ్గుతున్న సాగు విస్తీర్ణం

రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో వరి నాట్లు కూడా గణనీయంగా తగ్గుతున్నాయి. సాగు ఆలస్యం కావడంతో కొందరు రైతులు విత్తనాలు వేయడానికే వెనుకాడుతున్నారు. మరికొందరు ఇప్పటికే వేసిన పంటలను తొలగించి ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లాలని ఆలోచిస్తున్నారు.

వ్యవసాయ శాఖ సూచనలు

రానున్న రోజుల్లో కూడా సాధారణ స్థాయిలో వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ రైతులకు పలు సూచనలు చేస్తోంది. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగుకు బదులుగా పత్తి, కంది, పెసర, మినుము వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని, పొలాల్లో తేమను కాపాడే చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే రైతులు స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని పరిస్థితులకు అనుగుణంగా సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని కోరుతున్నారు.



వర్షాలే రైతుకు భరోసా

తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. సమయానికి వర్షాలు కురవకపోతే రైతులే కాకుండా వ్యవసాయ కూలీలు, పశుపోషకులు, గ్రామీణ ఉపాధిపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో అయినా మంచి వర్షాలు కురిసి పంటలు కోలుకోవాలని, రైతుల కష్టాలు తీరాలని రాష్ట్ర ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలోని ప్రతి రైతు కళ్లూ ఆకాశంపైనే నిలిచాయి. వర్షమే ఇప్పుడు అన్నదాతకు ఆశాకిరణంగా మారింది.

- ఇరుగు సైదులు
తుంగతుర్తి రిపోర్టర్

గుండాల దవాఖానకు 22 ఏళ్లుగా రాత్రి తాళం..!

- 24 గంటల వైద్య సేవలు ఎక్కడ..? ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?
- ఆసుపత్రి ఎదుట సీపీఎం ఆందోళన హామీలు అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక

గుండాల, జూలై 27 (విజన్ ఆంధ్ర): గుండాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 22 ఏళ్లుగా 24 గంటల వైద్య సేవలు నిలిచిపోవడం మండల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని సీపీఎం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకప్పుడు రాత్రింబవళ్లు ప్రజలకు వైద్య సేవలు అందించిన ప్రభుత్వ దవాఖాన నేడు వైద్యులు, సిబ్బంది కొరతతో నామమాత్రంగా మారిందని ఆరోపించింది. అత్యవసర సమయంలో చికిత్స అందక పేద ప్రజలు దూర ప్రాంతాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేసింది. సీపీఎం జిల్లా కమిటీ పిలుపు మేరకు సోమవారం గుండాల ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిర్వహించిన నిరసనలో జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునీకరణ, పల్లె దవాఖానాల్లో వైద్యులు, మందులు, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఇచ్చిన హామీలు 30 నెలలు గడిచినా అమలు కాలేదని మండిపడ్డారు. గుండాల మండలంలోని మాసానిపల్లి, అంబాల, సీతారాంపురం, రామారం పల్లె దవాఖాన భవనాలను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఖాళీగా ఉన్న ఫార్మాసిస్టు, స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం, అటెండర్, నైట్‌వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేసి, ఆసుపత్రిలో అవసరమైన మందులు, వైద్య పరికరాలు, ప్రయోగశాల సేవలు, తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. "ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత. ప్రభుత్వ నిర్లక్ష్యంతో పేదల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. ఇకనైనా స్పందించి గుండాల దవాఖానలో వెంటనే 24 గంటల వైద్య సేవలు పునరుద్ధరించాలి. లేకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం" అని మద్దెపురం రాజు హెచ్చరించారు. నిరసన అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. బాస్కరరావుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతుల అంజయ్య, బత్తిని బిక్షం, మాదరబోయిన శ్రీను, ఎనగందుల పెద్దస్వామి, సాలమ్మ, రాజు, జెన్నయ్య, సత్తయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితుల తీరని ఆవేదన..!

- నాలుగు పదుల నిరీక్షణ.. మారని నిర్వాసితుల తలరాతలు
- జీఓ 98, 68 అమలు ఏదీ?.. 2,000 మందికి పైగా కుటుంబాల రోదన
- ఓట్ల కోసమే హామీలా..? నాయకులు, అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం
- పెద్దమరూర్ గ్రామంలో ఆవేదన వెళ్ళగక్కిన ఉమ్మడి జిల్లా బాధితులు

పెద్దమరూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీశైలం ముంపు నిర్వాసితుల ఆవేదన సదస్సులో మాట్లాడుతున్న నాయకులు, పాల్గొన్న ఉమ్మడి జిల్లా బాధితులు.

చిన్నంబావి, జులై 27: (విజన్ ఆంధ్ర) : తరతరాలుగా సాగు చేసుకున్న సొంత ఊరు, అనుబంధాలు మునిగిపోయాయి.. ప్రాజెక్టు కడితే జీవితాలు వెలుగుతాయన్న ఆశతో నాడు సర్వస్వం త్యాగం చేసిన శ్రీశైలం ముంపు బాధితుల జీవితాలు నేడు అంధకారంలోనే కొట్టుమిట్టాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపు నిర్వాసితుల ఇక్కట్లు నేటికి నాలుగు పదులు దాటినా పరిష్కారానికి నోచుకోకపోవడం శోచనీయం. జీఓ 98, జీఓ 68ల ప్రకారం ఉద్యోగాలు ఇస్తామంటూ, పరిహారం చెల్లిస్తామంటూ పాలకులు ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో సోమవారం శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపు నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి ఆవేదన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి అలంపూర్, చిన్నంబావి సహా కృష్ణానది పరివాహక ప్రాంతాల్లోని పలు మండలాల నుంచి ముంపు బాధితులు పెద్ద ఎత్తున హాజరై తమ ఆక్రోశాన్ని వెళ్ళగక్కారు.

40 ఏళ్ల నిరీక్షణ.. 400 మంది మృతి..!

కృష్ణానది పరివాహక ప్రాంతంలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 67 గ్రామాలు శ్రీశైలం ప్రాజెక్టు కింద ముంపునకు గుర య్యాయి. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు హయాంలో 1986లో తీసుకొచ్చిన జీఓ నంబర్ 98 ద్వారా, ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన జీఓ 68 ద్వారా పునరావాసం, ఉపాధి కల్పిస్తామన్న హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని బాధితులు వాపోయారు. న్యాయం జరుగుతుందేమోనన్న ఆశతో ఆనాటి నుంచి నేటి వరకు సుమారు 40 ఏళ్లుగా ఎదురుచూస్తూ ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 400 మందికి పైగా బాధితులు కన్నుమూశారని, వారి ఆశ నెరవేరకుండానే అనంత వాయువుల్లో కలిసిపోవడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఉమ్మడి జిల్లాలో 2,000 మందికి పైగా నిర్వాసితులు న్యాయం కోసం దిక్కుతోచని స్థితిలో ఎదురుచూస్తున్నారు.

నాయకుల అబద్ధపు హామీలు.. ఓట్ల రాజకీయాలేనా..?

ఎన్నికలు రాగానే నాయకులు వచ్చి ఓట్ల కోసం చేతులెత్తి మొక్కుతారని, గెలిచాక తమ గోడును పట్టించుకునే దిక్కే ఉండదని నిర్వాసితులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు వంటి నాయకులంతా హామీలు ఇవ్వడం తప్ప చేసిందేమీ లేదన్నారు. సంవత్సరం క్రితం పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామానికి వచ్చిన సందర్భంలో స్వయంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. పాలమూరు బిడ్డగా నిర్వాసితుల బాధలు తెలుసని, ఉద్యోగాలు కుదరకపోయినా పరిహారమైనా ఇప్పించి ఆదుకుంటామని సభాముఖంగా హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీ ఇచ్చి ఏడాదైనా ప్రభుత్వం నుంచి ఎటువంటి కదలిక లేకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. అటు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సాంకేతిక కారణాలు చూపుతూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.

గతంలో జటప్రోల్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావులకు వినతిపత్రం అందజేస్తున్న శ్రీశైలం నిర్వాసితులు.

ఐక్యంగా పోరాడదాం.. భవిష్యత్ కార్యాచరణకు సన్నాహాలు..!

ఇక ఎంతమాత్రం మౌనంగా ఉండేది లేదని, నాయకులు, అధికారుల చుట్టూ తిరిగే రోజులు పోయాయని బాధితులు స్పష్టం చేశారు. పెద్దమారూర్ వేదికగా జరిగిన ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఒక్క ముంపు బాధితుడిని, ప్రతి గ్రామాన్ని ఏకం చేసి భవిష్యత్తు ఐక్య పోరాట కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించి తమ 40 ఏళ్ల ఆవేదనకు ముగింపు పలికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.